15-11Pg1fO 1 ONG_15-11Pg1fO.qxd 14/Nov/25 11:44 PM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital

Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 12 వెల: 6.50




**SHOWROOM: ANDHRA PRADESH:** RENAULT **ONGOLE** Ph: 9582547709.

15-11pg2exHMNWJQER 2_15-11pg2exHMNWJQER.qxd 15/Nov/25 12:41 AM Page 1





శుక్రవారం విశాఖలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రిలయెన్స్ ప్రతినిధి

# ఎపిలో భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

## సిఎం చంద్రబాబుతో భేటీలో కీలక నిర్ణయం

విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. విశాఖ నగరంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రిలయెన్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావు ముఖ్యమంత్రితో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా 1 గిగావాట్ సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన జీపియులు, టీపియులు, ఎఐ ప్రాసెసర్‌లతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఈ సెంటర్ పనిచేస్తుంది. ఈ రెండు కేంద్రాలతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ నెట్‌వర్క్‌లో ఒకటిగా రిలయెన్స్ అవతరించనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేకంగా 6 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. దీంతో పాటు కర్నూలులో 170 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యాలతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంపై నమ్మకంతో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన రిలయెన్స్ అధినేత ముఖేశ్ అంబానీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

>> ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపిని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకానమీ ఇలా అనేక రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేదే భారత్ నినాదం అని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నా అని ఏపీ గవర్నర్ అన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఈ ప్రారంభోత్సవ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైందే. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుంది. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుంది. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నాం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నాం. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి భారతీయ భావన వసుధైక కుటుంబం అనే విషయాన్ని నిరూపించాం. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని మేం కోరుకుంటున్నాం. బీహార్ ఎన్నికల ఫలితాలు కూడా వచ్చాయి. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నా అని కేంద్ర మంత్రి పీయూష్ అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి వారు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని అన్నారు. గత కొన్ని నెలలుగా ఎపిలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని వివరించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని, ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఎపికి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇక మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను, కంపెనీలను చేరువ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని చెప్పారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ నమ్మకమైన భాగస్వామిగా ఉంటుందన్నారు. అగ్రికల్చర్ నుంచి ఏరో స్పేస్ వరకూ వివిధ రంగాల్లో పెట్టుబడులు, యూనిట్లు ఎపికి వస్తున్నాయని పెమ్మసాని చెప్పారు.

# పరిశ్రమలకు వేగంగా అనుమతులు

>> నగరం. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేవలం 17 నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. 20 లక్ష ఉద్యోగాలు కూడా దక్కుతాయి. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీపనిచేస్తుంది. వచ్చే పదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం మాకుంది. ప్రధాని మోదీపై ప్రజలు పూర్తిస్థాయిలో నమ్మకం ఉంచారు. బీహార్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. అందుకే ఎన్డీఏకు మళ్లీ అవకాశం ఇచ్చారు అని ముఖ్యమంత్రి

# రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం

>>వేస్తుందో, ప్రభుత్వాలు కూడా అంతే వేగంతో స్పందించాలని వారు కోరుకుంటున్నారు. భూమి కేటాయింపులు దగ్గరనుంచి అనుమతులు, ఆమోదాలు, ప్రోత్సహకాలు ఇవన్నీ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యేలోగా మంజూరు చేయాలి. మూడో కారణం.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వ్యాపారాన్ని విజయవంతం చేయడంతో పాటు అవసరమైన సంస్కరణలు, విధాన మార్పులను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిదుతామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

# విశాఖలో 21న శాసనసభ కమిటీ సమావేశం

**విజయవాడ, నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సమగ్ర భూసర్వే తదితరంశాలపై వచ్చిన పిటిషన్లపై శాసనసభ కమిటీ సమావేశం ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు విశాఖ పట్నం లో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కమిటీకి సమర్పించిన సమగ్ర భూసర్వే పిటిషన్‌పై చర్చ జరుగనుందని ఆయన తెలిపారు.సమగ్ర భూసర్వే గతంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు గత నెలల్లో జరిగిన శాసనసభా సమావేశంలోను ఆరోపించారు.ఆయా అంశాలపై ఫిర్యాదులను శాసనసభా కమిటీకి పిటిషన్ రూపంలో అందించాలని ఏపీ శాసనసభా స్పీకరు అయ్యన్న పాత్రుడు ఆదేశించారు.ఈ దశలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ పిటిషన్ దాఖలు చేసారు.దీంతో పాటు భూసర్వే అంశాలపై శాసనసభా కమిటీ చర్చ జరుపుతుంది.పలు ఇతరంశాలపైన విచారణ నిర్వహిస్తుంది.

**17న హౌస్ కమిటీ సమావేశం:** ఆప్కాబ్,డీసీసీబీ,పీఏసీఎస్ లో 2019-2024 మధ్య చోటు చేసుకున్నట్టుగా ఆరోపించబడుతున్న అవినీతి,అక్రమాలపై దర్యాప్తు చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక హౌస్ కమిటీ సమావేశం ఈ నెల 17 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటలకు వెలగపూడి అసెంబ్లీ భవనాల కమిటీ హాల్-1 లో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు.

# కీలక అధికారి అనుమానాస్పద మృతి

>> లకు వివరించారు. పెద్దఎత్తున పోలీ సులు మొహరించి జాగిలాలు, క్లూస్ టీమ్‌లతో సంఘటనా స్థలాన్ని జల్లెడపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిం చిన పరకామణి చోరీ కేసులో మృతుడు సతీష్ కీలక అధికారి కావ డంతో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించారు. సతీష్ మృతదేహం కింద పడిన చోట నుంచి 200అడుగుల దూరంలో పడిపోవడం, ప్రయాణీకులు ఎవ రూ చైను లాగి రైలు ఆపకపోవడం పట్ల కుటుంబ సభ్యులు అను మానాలు వ్యక్తం చేశారు. ప్రధాన కేసులో కీలక అధికారిగా ఉం డటంతో సతీష్‌కుమార్ మృతి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది.మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తుచేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

**ప్రయాణం..మరణం మధ్యలో ఏమి జరిగిందోనని విచారిస్తున్నాం: శ్రీనివాసులు ఆచారి, రైల్వే డీఎస్పీ, గుంతకల్లు:** తిరుపతిలో నేడు జరగనున్న సీఐడీ విచారణకు హాజరవడానికి గుంతకల్లులో టికెట్ తీసుకొని రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసిన సతీష్‌కుమార్ మధ్యలో మరణించడం వెనుక ఏమి జరిగిందోననే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. పలువిషయాలు విచారణలోనే ఉన్నాయి. పూర్తి విచారణ తర్వాత అన్ని విష యాలు నిర్ధారించుకొని వెల్లడిస్తాం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తాం. దర్యాప్తు కొనసాగుతున్నందున కూలంకుషంగా విచారించిన తర్వాతనే పూర్తి వివరాలు వెల్ల డిస్తాం.

**ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యగానే భావిస్తున్నాం: హరి, ఎస్సై సోదరుడు, ప్యాపిలి:**

ఇలాంటి దారు ణమైన పరిస్థితి మా సోదరునికి ఎదురవు తుందని ఊహించలేదు. ఇలాంటి పరిస్థితి నిజాయితీగా పనిచేసే ఏ అధికారికి కూడా రాకూ డదు. మా ఏ అధికారి సమాచారం ఇవ్వలేదు. మీడియా ద్వారానే తెలుసుకుని ఇక్కడికి వచ్చాం. ఇది ఉద్దేవపూర్వకంగా చేసిన హత్యగానే మేము భావిస్తున్నాం. ఎవరికి ఎలాంటి హాని చేయని, చాలా వరకు సర్దుబాటు మనస్తత్వం ఉన్న వ్యక్తి మా సోదరుడు. పరకామణి చోరీ కేసుకు సంబంధించి అప్పట్లో అధికారులు ఒత్తిడి తెచ్చి లోక్‌అదాలత్‌లో రాజీచేయించి మా సోదరున్ని బలి తీసుకున్నారు. ఆ తర్వాత ఏ అధికారి కూడా మా సోదరుని పరిస్థితిని పట్టించుకోలేదు. పూర్తి విచారణ చేపట్టి మా సోదరునికి న్యాయం చేయాలి. మా సోదరుడు ఆత్మహత్య చేసు కునేం త పిరికివాడు కాదు. పోలీసులకే రక్షణ కరవైతే ఎలా..?



శుక్రవారం న్యూఢిల్లీలోని నెహ్రూ సమాధి వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా

# మరో తుఫాన్!

>> మొంథా తుఫాను కోస్తా జిల్లాల్లో 350 మి.మీ. వర్షాలు కురిశాయి. 90-100 కి.మీ. వేగంతో గాలులు వీయడంతో భారీ నష్టం జరిగింది. ఐఎమ్‌డీ హైదరాబాద్, చెన్నై కేంద్రాల నుంచి జారీ చేసిన తాజా అలర్ట్ ప్రకారం, బంగాళాఖాతం మధ్య భాగంలో 19 లేదా 20వ తేదీన అల్పపీడనం ఏర్పడనుంది. ఇది త్వరలో డిప్రెషన్‌గా మారి, తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. 25వ తేదీన కోస్తా ఆంధ్రప్రదేశ్ తీరం దాటే అవకాశం ఉందని నిపుణులు అం చనా వేస్తున్నారు. మొదట్లో 4050 కి.మీ. వేగంతో గాలులు, తర్వాత 80100 కి.మీ. వేగానికి పెరిగే అవకాశంని ఉందని చెబుతు న్నారు.కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు కోస్తా ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# పోలీసుల అదుపులో లిక్కరు స్కామ్ నిందితుడు చొక్రా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులు ముంబాయిలో లిక్కరు స్కామ్‌లో కీలక నిందితులల్లో ఒకరిగా ఉన్న అనిల్ చొక్రాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కరు స్కామ్‌లో ఎంపీ మిథున్‌రెడ్డితో సహా పలువురు వైసిపి నేతలు నిందితులుగా ఉన్నారు.వీరిలో కొందరు రిమాండ్‌లో ఉండగా, మరి కొందరు బెయిల్‌పై బయట ఉన్నారు.ఈ కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న అనిల్ చొక్రా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో చొక్రా ముం బాయిలో ఉన్నట్లు గుర్తించి ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన విజయవాడకు తీసుకుని వచ్చి. విచారణ అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉందంటున్నారు.

# సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?

**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా సమర్పించుకున్న కోట్ల రూపాయలు విలువైన విదేశీకరెన్సీని తిరుమల పరకామణి నుండి చోరీ చేసిన కేసు విచారణ వేగంగా జరుగుతున్న సమయంలో ఫిర్యాదిదారుడు ,మాజీ ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ మృతి వెనుక అన్నీ అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. కీలక వ్యక్తిగా వున్న పోలీస్ అధికారి అనుమానాస్పదంగా అనంతపురంజిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వేట్రాక్ పక్కన విగతజీవిగా మారడం టిటిడిలో కలకలం రేపుతోంది. సతీశ్‌కుమార్ మృతి పెద్దలపాపపు ఆటలో ఓ ఘట్టంగా అభివర్ణిస్తున్నారు. ఏఆర్ పోలీసువిభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం గుత్తి ప్రభుత్వ రైల్వేపోలీస్‌శాఖలో (జిఆర్‌పి)సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. పరకామణి చోరీ కేసును హైకోర్టు ఆదేశాల మేరకు సిఐడి బృందం తిరుపతిలో విచారణ సాగిస్తోంది. తొలివిడతగా ఈనెల 6వతేదీ సతీశ్‌కుమార్ విచారణకు హాజరై చోరీ కేసుకు సంబంధించి, తదనంతరం లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చుకున్న పరిణామాలు వరకు విషయాలు వెల్లడించారు. దర్యాప్తు కీలకదశలో భాగంగా శుక్రవారం విచారణకు గుత్తినుండి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా ఆయన అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై ఇప్పటికే ఆయన కుటుంబసభ్యులు, బంధువులు కూడా హత్యచేశారనే ఆరోపణలు అనంతపురం జిల్లా పోలీసుఅధికారులకు వెల్లడించారు. దీనివెనుక కుట్ర ఉందనేది తెలిపారు. ఈ నేపథ్యంలో సతీశ్‌కుమార్ మృతితో పరకామణి చోరీ కేసు ఏ మలుపుతిరుగుతుందోననేది టిటిడిలో మరింత ఉత్కంఠరేపుతోంది.

**కీలక ఫిర్యాదిదారుడు మృతి వెనుక కుట్రేనా!?:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో రవికుమార్ అమెరికన్ డాలర్లను 920చోరీ చేశాడు. ఆ సమయంలో పరకామణి భవనంలో విదుల్లో ఉన్న విజిలెన్స్ విభాగం ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరా పుటేజీ ఆధారంగా అక్కడికక్కడే పట్టుకుని తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులతో వదలిపెట్టారు. ఈ కేసు ఆ తరువాత న్యాయస్థానం వరకు చేరింది. రెండునెలలకు అనూహ్యంగా లోక్‌అదాలత్‌లో ఈ కేసును సతీశ్‌కుమార్ రాజీచేసుకున్నాడు. అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరురాజకీయనాయకులు, టిటిడి ఉన్నతాధికారుల నుండి ,అప్పటి సివిఎస్ఒ నుండి వచ్చిన ఒత్తిడితోనే ఆయన రాజీచేసుకున్నారనేది ప్రధాన ఆరోపణలు. రవికుమార్ కూడగట్టిన ఆస్తులను 14కోట్లవిలువైనవి శ్రీవారికి కానుకగా సమర్పించడం వరకు జరిగిపోయింది. బహిరంగ మార్కెట్లో 80కోట్లు రూపాయలు విలువచేసేవని సిఐడి సమాచారం. రాజీ జరగడంతో భక్తుల కానుకలు, దేవుని సొమ్మును వాటాలుగా పంచుకున్నారనే ప్రధాన ఆరోపణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణకు రావడంతో సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ నృత్వంలోని బృందం తిరుపతిలోనే ఉంటూ దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణ ప్రస్తుతం కీలక దశకు చేరుకుంటున్న సమయంలో రెండవ విడత విచారణకు కేసులో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సతీశ్‌కుమార్ రైల్లో వస్తుండగా రైల్వేట్రాక్ పక్కన మృతదేహంగా మారడం వెనుక కుట్ర కోణం ఉండవచ్చనేది టిటిడి వర్గాల్లోనూ పోలీస్‌శాఖలోనూ, ప్రజాసంఘాలు అను మానిస్తున్నారు. ఈఘటనతో పరకామణి కేసులో ఇక టిటిడి మాజీ సివి ఎస్ఒ, విజిఒ, ఇద్దరు సిఐలు, ఎస్ఐ కీలకంగా మిగిలారు. మరీ పరకామణి చోరీ కేసులో పెద్ద ట్విస్ట్ నెలకొనడంతో ఇప్పుడు నిందితుడు రవికు మార్‌తోబాటు విచారణ ఎదుర్కొంటున్న సిఐలకు భద్రత కల్పించాల్సి న అవ సరం ఉందనేది టిటిడిలో వ్యక్తమవుతోంది. మరీ ఆయన మృతి వెనుక కుట్ర దాగివుందనేది అన్ని వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## వారం - వర్జ్యం

15-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ఏకాదశి రా.2.39
ఉత్తరఫల్గుణి రా.11.36, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.8.59-10.41
దు.ఉ.6.12-7.45
శుభసమయం : ఉ.11.00-11.45
రాహుకాలం = ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మొహమాటమునకు పోయి అనుకూలించని పనులు చేయవలసి రావడం అయిష్టతను కలిగిస్తుంది.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మిథునం:** కోర్టు సమస్యలు పరిష్కార మవుతాయి. భూ వివాదాలు పరిష్కరించు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి.

**కర్కాటకం:** కీలక నిర్ణయాలలో సొంత నిర్ణయాలు అన్ని విధాలా శ్రేయస్కరం. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు వివాదాలకు దారితీస్తాయి. జాగ్రత్త వహించండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.వివాహయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపార విస్తరణకు నూతన ఒప్పందాలు సమకూర్చుకుంటారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.వాటిని సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. అందరిని మాటలతో ఆకట్టు కొని ముందుకు సాగుతారు.

**మకరం:** పాత బాకీలు వసూలవుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్య కరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**మీనం :** సంగీత కళాకారులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బీహార్‌లో ఎన్డీయె ప్రభంజనం

>> విజయావకాశాలను మరింత మెరుగుపరిచింది. చిరాగ్ పాశ్వాన్ పాటించిన సక్సెస్ మంత్ర సత్ఫలితాలినిచ్చింది. 29 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఎల్‌జెపిఆర్‌వి 19 సీట్లు కైవసం చేసుకుంది. 2020లో ఒంటరిగా 137 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఒకే ఒక స్థానంలో గెలుపొందగా, నేడు 19 సీట్లు విజయం సాధించడం విశేషం. అలాగే జెడియు అభ్యర్థులు విజయం సాధించడంలో ఎల్‌జెపి క్రియాశీల పాత్ర పోషించింది. ఇదంతా మోడీ-చిరాగ్ సక్సెస్ మంత్ర అని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. మొత్తంగా ఎన్‌డిఏ కూటమి 202 స్థానాల్లో విజయం సాధించింది. బిజెపి 90, జెడియు 84, ఎల్‌జెపిఆర్‌వి 19, హెచ్ఏఎం(ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. ఇక ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ 34 స్థానాలతోనే సరిపెట్టుకుంది. ఆర్‌జెడి 25 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 6 స్థానాలతో సరిపెట్టుకుంది. సిపిఐ(ఎంఎల్) (ఎల్) 2, సిపిఐ(ఎం) 1 సీటు గెలుపొందింది. ఎంఐఎం 5 స్థానాల్లో, బిఎస్‌పి 1, ఐఐపి 1 సీటు విజయం సాధించాయి. పార్టీల వారీగా ఓట్ల శాతం పరిశీలిస్తే, బిజెపి, జెడియు కంటే ఆర్‌జెడికి అత్యధికంగా 22.89 శాతం ఓట్లు పడ్డాయి. ఆ తర్వాత బిజెపికి 20.16శాతం, జెడియు 19.23శాతం, కాంగ్రెస్ 8.76శాతం, ఎల్‌జెపిఆర్‌వి 5.02శాతం ఓట్లు లభించాయి. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సొంతంగా జన్ సురాజ్ పార్టీని పెట్టి 239 స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టివిస్తృతంగా ప్రచారం చేసినా ఎలాంటి ప్రభావం చూపించలేకపోయాడు. ఒక్కచోట కూడా ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్ సాధించలేకపోయారు. మొత్తంగా 2శాతం ఓట్లను మాత్రమే ఆ పార్టీ పొందగల్గింది.

# త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'

>> టవల్స్ (2)నాప్కిన్లు(6),సబ్బులు(2)సబ్బుపెట్టె,ఫౌడర్,ఆయిల్,షాంపూ బొమ్మఉంటాయి. బలింగ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే మయం లో కిట్ ఇస్తారు.టిడిపి ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కొన్నాళ్ళు అమలు చేసింది,అయితే కోవిడ్ అనంతరం ఈ పథకాన్ని ఆపేసింది. కూటమి ప్రభుత్వంఅధికారం లోకి వచ్చాక 'ఎన్టీఆర్ బేబీకిట్' పేరుతో పథకాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించింది.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

## రూ.20 కోట్లతో 19 ఆలయాల అభివృద్ధి: డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఠాపురం నియోజకవర్గం పరిధిలో శక్తిపీఠం శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీకుక్కుటేశ్వర స్వామి ఆలయాలు, శ్రీపాద శ్రీ వల్లభ పీఠం కొలువై ఉన్నాయి. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికను వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రఖ్యాత ఆలయాలతోపాటు నియోజకవర్గంలో జీర్ణావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామనీ, వాటికి పునరుజ్జీవం కల్పించే పనులకు అవసరమైన నిధులు దేవాదాయ శాఖ సమకూరుస్తుందని తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు. కార్తీక మాసంలో ఆలయాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చివరి కార్తీక సోమవారం సందర్భంగాను, కార్తీక మాసం ముగిసే రోజునా ఆలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చనీ, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. దేవాదాయ శాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రధాన ఆలయాలు అయిన శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీ వల్లభస్వామి ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, మ్యాచింగ్ గ్రాంట్ తో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు.మహిళా భక్తులకు దర్శనాలు, పూజల దగ్గర ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అందులో భాగంగా దేవాలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజంలో భాగంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చర్చించి పిఠాపురం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి నిధులు కోరాము. ప్రధాన ఆలయాలతో పాటు మొత్తం 19 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ శక్తి పీఠం శ్రీ పురూహుతికా అమ్మవారి ఆలయం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేస్తున్నాం.

**మండపాల నిర్మాణం... కోనేరు మరమ్మతులు**

శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు రూ.6 కోట్లు వెచ్చించి పిండ ప్రదాన మండపం, అన్నదాన మండప నిర్మాణంతోపాటు కోనేరు మరమ్మతులు చేపట్టేందుకు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇప్పటికే నిధులు మంజూరు చేసేందుకు దేవాదాయ శాఖ ఆమోదం లభించింది. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ తో మంజూరు అయ్యింది. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి అయిన శ్రీ పురూహుతికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయిస్తున్నాం. పిఠాపురం శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం అభివృద్ధికి రూ.60 లక్షలు, శ్రీ జై గణేష్ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.65 లక్షలు, చిత్రాడలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70 లక్షలు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అంగీకరించింది. వీటితోపాటు జీర్ణావస్థకు చేరిన పలు ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చింది. పిఠాపురం మండలం నవ ఖండ్రవాడలోని శ్రీ నక్కుల్లమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ రామాలయం, గొల్లప్రోలు శ్రీ సిరితల్లి ఆలయం, తాటిపర్తిలోని శ్రీ మార్కండేయసహిత భద్రావతి భావనరుషి స్వామి వారి ఆలయాలను పవన్ కళ్యాణ్ చొరవతో ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు దేవాదాయ శాఖ అంగీకారం తెలిపింది. సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలిచే ఆలయాల పరరక్షణ అందరి బాధ్యత. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం" అన్నారు.

# ప్రపంచదేశాల్లో తీవ్రతరం అవుతున్న ఉగ్రవాదం

## గ్లోబల్ గార్డియన్ టెర్రర్ సూచీ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం పెను సవాల్‌గా మారిందని, ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాలు దీని తీవ్రతతో సతమతమవుతున్నాయని గ్లోబల్ గార్డియన్ టెర్రర్ ఇండెక్స్ 2026 నివేదిక స్పష్టం చేసింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఉగ్రవాదంతో అత్యంత తీవ్రంగా ప్రభావితమైన దేశాల జాబితాలో భారత్‌ను కూడా చేర్చింది. ఈ నివేదికవివరాల్లోకి వెళితే ఆఫ్రికాలోని సుడాన్, మాలి, సోమాలియా, కాంగో వంటి దేశాలతో పాటు ఆసియాలో సిరియా, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ వంటి దేశాలు ఉగ్రవాద కోరల్లో చిక్కుకున్నాయి.అత్యంత తీవ్ర కేటగిరీలో నైజీరియా, మయన్మార్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్ ఉండటం గమనార్హం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

మీ నమ్మకమే మా తరగని సంపద
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 12 వెల: 6.50

అభివృద్ధి, సంక్షేమానికి సిఎం చంద్రబాబు రోల్ మోడల్

రాష్ట్ర ప్రగతిపై చంద్రబాబు పూర్తి ఫోకస్

సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ఎపిలో పుట్టిన ప్రతిబిడ్డ అదృష్టవంతుడే: కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్



శుక్రవారం విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పియూష్ గోయెల్, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు

## ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని, పెట్టుబడులు రావాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 30 సిఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు చేరుకున్న ఉప రాష్ట్రపతికి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అలాగే ఆంధ్రా యూనివర్శిటీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప రాష్ట్రపతిని అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈవిందులో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్ మంత్రులు నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణంలోని ప్లీనరీ హాల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ సభలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 'ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసం పన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపం చంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఎపిలో సుపరి పాలన, అత్యుత్తమ విధానాలనే సిఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరి స్తోంది. అభివృద్ధికి సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయు డు రోల్ మోడల్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా >>2

# బీహార్‌లో ఎన్డీయే ప్రభంజనం

## 202 స్థానాల్లో ఘనవిజయం

## 35 సీట్లుదాటని మహాగఠ్ బంధన్

## డిపాజిట్లు దక్కని పికె పార్టీ

**పాట్నా, నవంబరు 14:** బీహార్‌లో ఎగ్జిట్ పోల్స్‌కు మించిన అధికార ఎన్‌డిఏ ఘన విజయం సాధించింది. క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే డబుల్ సెంచరీ దాటేసింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 90 సీట్లు గెలుపొంది బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. బీహార్ రాష్ట్ర చరిత్రలో బిజెపికి ఓట్లు, సీట్ల పరంగా ఇదే రికార్డు విజయం. అధికార జెడియు 84 స్థానాల్లో గెలుపొందింది. 2020 ఎన్నికలతో పోలిస్తే జెడియు రెట్టింపు సీట్లు సాధించింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన టీమ్ గట్టి సపోర్ట్ ఇవ్వడం జెడియు >>2


శుక్రవారం న్యూఢిల్లీలోని బిజెపి కార్యాలయం వద్ద ప్రధాని మోడీ విజయోత్సాహం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం 10లో

## పరిశ్రమలకు వేగంగా అనుమతులు

అవసరమైన మేరకు భూములిస్తాం

72 దేశాల నుంచి ప్రతినిధులు, 522 మంది విదేశీ ప్రతినిధులు వచ్చారు

సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబరు 14:** రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు.30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారం భోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధరంగాల ప్రతినిధులు ఈ సద స్సుకు హాజరయ్యారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన >>2

## త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'



ప్రభుత్వం నిర్ణయం

జోన్ల వారీగా సరఫరాకు టెండర్లు ఖరారు

**విజయవాడ,నవంబరు 14,పభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే తల్లులకు 'ఎన్టీఆర్ బేబీ కిట్లు'ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు-మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎం ఎస్ఐడీసీ) ద్వారా రెండేళ్ళ పాటు 'రేట్ కాంట్రాక్ట్' పద్ధతిలో కిట్లు సరఫరా చేసేలా ఈ ఏడాది జూన్ 25న టెండర్లు పిలిచారు. కిటలో అదనంగా ఫోల్డబుల్ బెడ్,బ్యాగు చేర్చాలని సిఎం చంద్రబాబు ఆదే శించడంతో ఆ టెండరు రద్దుచేసి సెప్టెంబరు 30న రెండోసారి టెండరు పిలిచారు. 3 జోన్లలో వేర్వేరు సంస్థలకు కిట్ల సరఫరా భాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. టెండరులో 4 బిడ్లు వస్తే జోన్ల వారీగా 13 వస్తువుల కిట్ల సరఫరాకు మూడు బిడ్లు ఖరారు చేశారు. తెలంగాణలో ఒక్కో కిట్‌కు రూ.2,054.60,తమిళనాడులో రూ.2,428.98 చొప్పున ఇస్తుంటే..ఏపీలో ఎల్1గా ఎంపికపైన కేంద్రీయ భాండార్ రూ.1,989.27కు సరఫరా చేసేందుకు అంగీకరించింది. దీంతో ఎల్2గా అనితా టెక్సాట్ ప్రైవేట్ లిమిటెడ్,ఎల్3గా శంకర్ ఎంటర్‌ప్రైజెస్ అదే ధరకు అందించేలా టెండరు ఖరారు చేశారు. రాష్ట్రంలో ఏటా సుమారు 3.50లక్షల మందికి కిట్లు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కిట్‌లోబ్యాగు,దోమతెరతో కూడిన పరుపు,ఫోల్డబుల్ బెడ్,వాటర్ ప్రూఫ్ షీట్, దుస్తులు (2), >>2

## తిరుమల పరకామణి కేసు

# కీలక అధికారి అనుమానాస్పద మృతి


ఎవిఎస్‌ఒ సతీష్‌కుమార్(ఫైల్)

తాడిపత్రి సమీపంలో రైలుపట్టాల పక్కన మృతదేహం

కుట్రేనంటున్న కుటుంబసభ్యులు, స్నేహితులు

విచారణ జరుపుతున్న పోలీసులు


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఐజీ షిమోషీ, ఎస్పీ జగదీష్

**తాడిపత్రి, నవంబరు 14, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పరకామణి కేసులో కీలక అధికారిగా వ్యవహ రిస్తున్న అప్పటి టీటీడీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి ప్రస్తుత ఆర్ఐ సతీష్ కుమార్ మృతి ప్రమాదకరమా, పథకమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం తాడిపత్రి సమీపం లోని జూటూరు-కోమలి మధ్య రైలుమార్గంలో పట్టాల పక్కన విగతజీవిగా పడి ఉన్న విషయాన్ని గమనించిన రైల్వే ట్రాక్‌మెన్‌లు సంబంధిత అధికారులకు సమాచారమిచ్చారు. 10.30 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలంలో రక్తపు గాయాలతో చనిపోయిన సతీష్ మృతదేహం వద్ద లభ్యమైన ఐడీకార్డు ద్వారా మృతుడు ఎవరనే విషయాన్ని గుర్తించారు. గతంలో తిరుమల ఏవీఎస్‌వోగా విధులు నిర్వహించి, ప్రస్తుతం గుంతకల్లులో ఆర్ఐ(రిజర్వ్‌ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న ప్యాపిలికి చెంతిన సతీష్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో చోటు చేసుకున్న పరకామణి చోరీ కేసులో ఫిర్యాదు దారునిగా ఉన్న సతీష్ కుమార్, లోక్‌అదాలత్‌లో రాజీ అయిన కేసును ప్రస్తుత కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి తిరుపతి పద్మావతి అతిథి గృహంలో సీఐడీ ముందు హాజరవడానికి గుంతకల్లు నుంచి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతికి వెళుతున్నారని తెలిసింది. సతీష్ మృతి సమాచారమందుకున్న డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సతీష్‌కుమార్ ఎక్కడ కింద పడ్డాడు, ఆయన మృతదేహం ఎంత దూరం వచ్చిపడింది అనేవిషయాలను అక్కడి సిబ్బంది పోలీసు అధికారు >>2

**సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?**
పరకామణి చోరీకేసు దర్యాప్తు చివరలో ఫిర్యాదిదారుడు కనుమరుగు, సిఐడి అధికారులకే షాక్! 2లో

## భాగస్వామ్య సదస్సుకు రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం



వికసిత్ భారత్ లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త:** సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఏపీ ఆతిథ్యం ఇస్తుండటం ఎంతో గర్వకారణంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీని ఎందుకు ఎంచుకోవాలని చాలామంది నన్ను అడుగుతారు. అందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది అనుభవం కలిగిన దార్శనికత కలిగిన నాయకత్వం. ఆయన మరెవరో కాదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. వారసత్వాన్ని నిర్మించే అవకాశం రాజకీయ నాయకులకు జీవితంలో ఒక్కసారి మాత్రమే అవకాశం వస్తుంది. కానీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుకి రెండో వారసత్వాన్ని నిర్మించే అవకాశం ఇచ్చారు.అదే అమరావతి, విశాఖపట్నం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు, మా ప్రాజెక్ట్‌పెట్టుబడులకు ఏపీనే ఎందుకు ఎంచుకోవాలనేందుకు రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ప్రస్తుతం వేగవంతమైన ప్రపంచంలో మనం ఉన్నాం. మార్కెట్లు, నియంత్రణలు, సాంకేతికత నిరంతరం మారుతున్న ఈ వేగవంతమైన ప్రపంచంలో స్పీడ్ అనేది చాలా ముఖ్యం. నేను వేలాది మంది పెట్టుబడు దారులను, కార్పోరేట్లనుకలిశాను. ఒక్క అంశంపై వారందరిలోనూ ఏకాభిప్రా యం ఉంది. అదే స్పీడ్. కంపెనీ ఎంత వేగంగా అడుగులు >>2

**భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్** 2లో



## మరో తుఫాన్!

19 లేదా 20న అల్పపీడనం

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతి నిధి:**ఆంధ్రప్రదేశ్ మొంథా తుఫాను విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోకముందే మరో సైక్లోన్ వచ్చే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ (ఐఎమ్‌డీ) నిపుణులు ఈ నెల 19 లేదా 20వ తేదీన బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది త్వరగా తుఫానుగా బలపడి, 25వ తేదీన తీరాన్ని దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. దీని ప్రభావంతో కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలపై భారీ నుంచి అతి భారీ వర్షాలుపడే అవకాశం ఉంది. అంతేకాకుండా, మరో నాలుగు రోజుల్లో అంటే నవంబర్ 13 14తేదీల్లో శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడి, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడతాయని ఐఎమ్‌డీ తెలిపింది. అక్టోబర్ చివరిలో తీరాన్ని దాటిన >>2

## ప్రధాని మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి రుజువు



డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోదీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్‌కుమార్‌పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

వార్త

నాణ్యతను నిలబెట్టుకోవడం, చెప్పిన సమయానికి ఇవ్వడం, కస్టమరు పట్ల సేవాభావంతో ఉండటం ఈ మూడు గుణాలు ఏ వ్యాపార విజయానికైనా తొలిమెట్టు.

-రోజర్

# ఎన్డీయేకు అదే 'పది వేలు'!

బీహారు అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ అధికార కూటమి గెలిచింది. ఎగ్జిట్ పోల్స్ సర్వేలన్నీ ఓటరుతో మాట్లాడినప్పుడు వారి అభిప్రాయాలన్నీ ఎన్‌డిఏవైపే ఉన్నాయి. ఎన్ని సెఫాలజీ సంస్థలు ఎంత మందిని కలిసి ప్రశ్నించినా ఒకే మాట. అదే ఇప్పుడు ఫలితాలను ప్రతిబింబిప చేస్తోంది. మహాఘట్‌బంధన్‌కు మరోసారి నిరాశే మిగిలింది. నితీష్ పాలన చివరి కాలంలో బీహార్ ఏమంత బాగాలేదనే అభిప్రాయాలు వినవచ్చాయి. కానీ ప్రధాని నరేంద్రమోడీ నితీష్‌ను ఆయన పార్టీ అభ్యర్థులను బాగా సమర్థించారు. గత పాలకుల తప్పులను మరోసారి బీహార్ ప్రజలకు గుర్తు చేశారు. తమవల్ల బీహార్‌కు ఏ విధంగా లాభం జరిగిందీ జరుగబోతోందీ చెప్పడంలో కృతకృత్యులైనారు. బీహార్ నుంచి ఇంకా వలసలు తగ్గలేదు. నిరుద్యోగ సమస్య తీరలేదు. కనీసం ప్రజల స్థితిగతులు మారాయంటే అదీ లేదు. కానీ మోడీ మాటను వాళ్లు విశ్వసించినట్లుంది. ఓట్ల లెక్కింపులో ఆది నుంచీ ఎన్‌డిఎ తరపున బలమైన అభ్యర్థులున్న చోట స్థిరమైన ఆధిక్యత కనబడింది. కమల ప్రియులు ఆధిక్యంలో దూసుకుపోయారు. ఈ దేశంలోనే అత్యంత ప్రధానమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరొందిన ప్రశాంత్‌కిషోర్ బీహార్ ప్రజలను ఏవిధంగానూ లొంగదీసుకోలేకపోయారు. అనేక రాష్ట్రాలలో వివిధపార్టీల గెలుపు యంత్రాంగాన్ని విజయపథంలోకి నడిపించి తాను నేతృత్వం వహించిన రాష్ట్రాలలో ఆయా పార్టీల గెలుపునకు కారకుడయ్యాడని అభినందనలు సత్కారాలు పొందిన ప్రశాంత్‌కిషోర్ బీహార్ ఎన్నికలలో ఎటువంటి ఎత్తుగడలు వేయలేకపోయారు. జనహృదయాలను గెలుచుకోవాలని తొలుత జనంలోకి వెళ్లారు. కేవలం ఆయన అంతకుముందు జనతాదళ్ అధ్యక్షుడితో కలిసి నడిచినా ఆ తర్వాత ఆయనను వీడి 'జన సురాజ్' పేరిట ప్రత్యేక రాజకీయ పార్టీని స్థాపించారు. అయితే ఎన్నికల ప్రకటన నాటికే జనం తనతో కలిసి రాదనే ఉద్దేశంతో తన మార్కు టక్కుటమార గోకర్ణ విద్యలేమీ ప్రయోగించకుండా తాము, కేవలం ప్రభుత్వం ఏర్పాటుతో నిర్ణయాత్మక శక్తిగా ఉంటామనే సంకేతాల ద్వారా తమ సత్తాను తెలియచేసి ఊరుకున్నారు. ఆయన పార్టీకి ఒక్కసీటు కూడాలేదు. పోటీ చేసిన దాదాపు అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులు డిపాజిట్‌లు కోల్పోయారు. ఎవరేమి చెప్పినా ఏ పార్టీ ఎలాంటి ఎన్నికల వాగ్దానాలు చేసినా వాటి కన్నా ప్రభుత్వపరంగా ఎన్నికల ముందు ప్రతి ఒక మహిళ అకౌంట్‌లో జమయిన పదివేల రూపాయలే ఎన్‌డిఏను గట్టెక్కించాయనే చెప్పాలి. అసెంబ్లీలోని 243 సీట్లలో ఎన్డీయే 191 సీట్లలో గెలుపొందింది. మహిళలంతా తమవైపే ఉన్నందున ఎన్డీయే ఇప్పుడు మేజిక్ ఫిగర్‌ను దాటి ఎక్కడికో వెళ్లిపోయింది. మూడింట రెండు వంతుల సీట్ల లో గెలిచింది. ఓటు శాతం పెంచుకోగలిగింది. ఇక్కడ చెప్పుకోదగిన అంశమేమిటంటే బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్డీయేను, ఎన్నికల కమిషన్‌కు ఓటర్ల జాబితా సవరణ విషయంలో 'ఓటు చోరీ' పేరిట నానాయాగీ చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకు మించి ఏ విధమైన ఎన్నికల వ్యూహాలను పాటించలేకపోయింది. మహాఘట్‌బంధన్ పొత్తుల్లో, ఎత్తుల్లో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి కాంగ్రెస్‌ను అతి తక్కువ స్థానా లకే పరిమితం చేశారు. కాంగ్రెస్ తన సొంత వ్యూహాల విషయంలో చతికిలపడిపోయింది. తేజస్వీ యాదవ్ ఆది నుంచీ కూటమితో ఏకాభిప్రాయానికి రాకుండానే తానే 'ముఖ్యమంత్రి' అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. అదే అతని పార్టీకి కానీ, అతడిని నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయి. వీరి కూటమి ఎన్నికలకు ముందే ప్రయోగాత్మకంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా లో నిర్దిష్ట సవరణల కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కారణంగా మహిళల ఓట్ల సంఖ్య తగ్గి పురుషుల సంఖ్య పెరిగింది. పోలింగ్‌లో పురుషుల కన్నా మహిళలే పోలింగ్ బూత్‌లకొచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లెక్కలను బట్టి చూస్తే ఎన్‌డిఎకు మహిళల ఆదరణ ఎక్కువగా ఉందని తేలిపోయింది. గతంలో మహారాష్ట్ర ఎన్నికల్లోనూ, తెలంగాణ ఎన్నికల్లోనూ ప్రముఖ పార్టీలు మహిళల కోసం ప్రకటించిన పథకాలే గెలిపించాయని విశ్లేషణలున్నాయి. కానీ ఈసారి బీహార్‌లో అందుకు భిన్నంగా ముందుగానే మహి ళలకు తాయిలాలు అందించినట్లయింది. ఈ విషయమై ఎన్నికల సంఘం కూడా అభ్యంతరపెట్టలేదు. జెడియు, బిజెపిల తోపాటు లోక్‌జనశక్తి (చిరాగ్ పాశ్వాన్) హిందూ స్థానీ అవామ్ మోర్చా (జితన్ రామ్ మాంఝికి, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఉపేంద్ర కుష్వాహా) ఎన్డీయే కూటమితో తగు భాగస్వామ్యం, గెలుపు కూడా సొంతం చేసుకు న్నాయి. వీరందరికీ భరోసాగా నరేంద్ర మోడీ చరిష్మా నిలిచిందని తాజా ఫలితాలు తెలుపుతున్నాయి. బీహార్ ఎన్నికల ఓటింగ్ విశ్లేషణ చూస్తే ఇక్కడ కుల మతాలు ఏమాత్రం ప్రాధాన్యత వహించలేదు. యాదవులు, ముస్లింలు, తమవెంటే ఉంటారని భావించిన మహాఘట్ బంధన్ అంచనాలు తలకిందులయ్యాయి. అప్పుడు మహారాష్ట్రలో 'లడ్లీ బెహన్' స్కీం, ఇప్పుడు బీహార్‌లో 'జీవికా దీదీ' ఈ రెండూ ఎన్‌డిఎకు విజయమంత్రాలే! ఇదే రకమైన హామీ మహాఘట్‌బంధన్ ఇచ్చినా బీహారీలు నమ్మలేదు. రేపెపుడో వచ్చే లబ్ది కాన్న కళ్లెదుట తమ ఖాతాల్లో కన్పిస్తున్న 'నజరానా'లనే మిన్నగా భావించారు. అందుకే కాబోలు ఈసారి ఎన్నడూలేనట్లుగా అత్యధిక ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను ఈ వ్యూహమే గెలిచుకోగలిగింది.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే కానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

ఎప్పుడు, ఎలా చనిపోయేదీ నీవు నిర్ణయించలేవు. ఇప్పుడు ఎలా జీవించాలన్నదే నీవు నిర్ణయించగలవు.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### కొండెక్కిన కూరగాయల ధరలు

తెలుగురాష్ట్రాల్లో కూరగాయల ధరలుప్రస్తుతం వినియోగదారులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. సాధారణంగా సీజన్ మారినప్పుడు కొంతమేరధరల్లో మార్పులు ఉంటాయికానీ, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్ వంటి నగరాల్లోనే కాకుండా గ్రామీణ మార్కెట్లలో కూడా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చాలా రకాల కూరగాయలు పావుకేజీకి రూ.25-35 కంటే తక్కువకు దొరకడంలేదు. ముఖ్యంగా టమాటా, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మిరపకాయ, వంకాయ క్యారట్, ఆకు కూరలు వంటి సాధారణ కూరగాయలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందనంత పెరిగాయి. ధరలు తగ్గించేలా ఆయా ప్రభుత్వాలు చొరవ చూపాలి.

- కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

### గ్లోబల్ డిజిటల్ విప్లవం

గూగుల్ విశాఖపట్నంలో 15 బిలియన్ల డాలర్ల అర్చన డేటా సెంటర్ పెట్టుబడి భారతదేశం డిజిటల్ ఆర్థిక ప్రగతిలో ఒక మహత్తర మలుపు. ఈనిర్ణయం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా నిలిపే అవకాశం కల్పిస్తుంది. భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా మౌలిక సదుపాయాల రంగంలో పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. గూగుల్, భర్తీ ఎయిర్‌టెల్, అదానికానెక్స్‌తో సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, కొత్త ఆవిష్కరణలను ప్రేరేపించడం, దేశీయ డిజిటల్ పర్యావరణాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను సాధిస్తుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉగ్రవాదుల హస్తం

రోడ్డు, రైలు, విమాన, నీటి మీద ప్రయాణాలలో ప్రతిక్షణం అప్రమత్తంగాలేకపోతే జరిగే పరిణామాలు చాలా బాధకరంగా ఉంటాయి. ఈకోణంలోచూస్తే ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుళ్లలో చుట్టుపక్కల ఉన్న వాహనాలు కూడా దగ్ధమై పోయాయంటే ఆ విస్ఫోటనం ఎంత తీవ్రమైనదోఅర్థమవుతున్నది. ఎనిమిదిమంది ప్రాణాలు హరించుకుపోయాయి. ఇదిఉగ్రవాదచర్యా లేక మరొకటా అన్నది ఇంకా పరిశోధనలో ఉన్నదట.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అసంఘటిత కార్మికులకు రక్షణ కవచం

ప్రస్తుతం డిజిటల్ యుగంలో గిగ్ వర్కర్లు అనగా స్వతంత్రంగా పనిచేసే కార్మికులు సమాజంలో ఒక ప్రధాన శక్తిగా మారుతున్నారు. ఫుడ్‌డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు, ఆన్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లు వంటి వేలాది మంది యువకులు ఈ వర్గానికి చెందుతారు. వీరు ఉద్యోగసంబంధ భద్రత, ఆరోగ్య బీమా, పింఛన్ వంటి సామాజిక రక్షణలకతీతంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'గిగ్ వర్కర్స్ బిల్లు'ను తీసుకురావడానికి ప్రయత్నించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పాలి. ఈ బిల్లుతో గిగ్‌వర్కర్లకు కనీస వేతనం, బీమా సదుపాయాలు, ప్రమాద భద్రత, పింఛన్ లాంటి హక్కులు అందించే దిశగా చర్యలు చేపట్టబోతున్నది. ఈచట్టం అమలులోకివస్తే, గిగ్ వర్కర్లు తమ సేవలకు సరైన గుర్తింపు పొందడమేకాక, వారి జీవన భద్రత కూడా బలపడుతుంది. ప్రస్తుతానికి ఈవర్గం కార్మికులు రోజుకు ఎన్నోగంటలు పనిచేసినా, ఆదాయం స్థిరంగా ఉండదు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### సరస్వతి నిలయాలా.. వ్యాపార కేంద్రలా?

అమలు కాని విద్య హక్కుచట్టం. ఒక్కొక సెక్షన్‌లో 50 మంది విద్యార్థులు, సరిపడలేని టీచర్లు. ప్రతియేటా 2సార్లు నిర్వహించని పేరెంట్ మీటింగ్స్, అసలు తెలంగాణలో విద్య కమిషన్ వున్నదా? ప్రైవేట్ స్కూల్ ఫీజునియంత్రణ చట్టం అమలు ఏది? తెలంగాణ విద్య కమిషన్ బిల్లు పాస్ కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుంది? ఇవ్వన్ని సగటు పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అడుగుతున్న ప్రశ్నలు. ట్యూషన్ ఫీజు, ఇతరత్రా ఫీజులను ముందే తప్పనిసరిగా మొత్తం ఒకేసారి యాభై వేల కట్టిన తర్వాతే తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు పరీక్షల ఫీజు 125 రూపాయలు కట్టాలని నియమాలు పెట్టడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు.

- పొద్దుటూరి జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు. రోడ్లపై గుంతలు ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోయాయి. వీధి దీపాలు వెలగడం లేదు. గ్రామ కార్యదర్శులు, అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి..

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇంకెన్నాళ్లీ రక్తపుటేరులు!

**ఇలాంటి సంఘటనలు జరగకుండా తిప్పికొట్టే స్థాయికి మన పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం పరచాలి. అందుకు అవసరమైన శిక్షణ, అత్యాధునిక సంపత్తిలాంటివి సమకూర్చాలి. ప్రజల్లో అభద్రతా భావానికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా పాలకులు ఉక్కుపాదమంటూ మాటల్లో కాక చేతల్లో చేపాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రతి రాజకీయ వాది సంకుచిత స్వార్థప్రయోజనాలు పక్కనబెట్టి దేశ భద్రతకు నడుంకట్టాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం ఓట్ల కోసం దోబుచులాడితే జాతి నైతికంగా మనోధైర్యం కోల్పోతుంది. ఎల్లకాలం భయాందోళనలతో కాలం వెల్లబుచ్చడం సమంజసం కాదు. అశాంతి రాజ్యమేలడం అరాచక పరిస్థితులు నెలకొనడం దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఉగ్రవాద దావానలంలో మరొకసారి ఢిల్లీ చిక్కుకుపోయింది. క్రౌర్యానికి కర్కశత్వానికి మారుపేరైన పాకిస్థాన్ ప్రేరేపిత కసాయి మూక దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత భద్రతా, నిఘా వలయంలో ఉన్న ఎర్రకోట సమీపంలో మారణహోమాన్ని సృష్టించింది. వారి పైశాచిక ప్రవర్తనకు జాతి యావత్తు నివ్వెరపోయింది. దేశంలో ఉగ్రవాద కుట్రలు భగ్నం అవుతున్నవేళ సోమవారం రాత్రి జరిగిన పేలుడు ప్రకంపనాలు సృష్టించింది. దేశంలోని ఉగ్రదాడులకు పాల్పడి కుట్రలు చేస్తున్న పలువురిని అరెస్టు చేయడం, వారి కుట్రలను భంగపరిచి కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకుంటున్న తరుణంలో ఈ దారుణ సంఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. హర్యానాలో భారీ మొత్తంలో ఆర్‌డిఎక్స్ పట్టుబడడం దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అది జరిగిన కొన్ని గంటల్లోనే ఢిల్లీలో భారీ పేలుడు చోటుచేసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. హస్తిన చరిత్రలోనే మొదటిసారిగా ఎర్రకోట సమీపంలో సంభవించిన భారీ పేలుడు పోలీసులకు సవాలుగా మారింది. ఈ విధ్వంసానికి కారణమైన కారులో ఉన్న ముగ్గురితోసహా మొత్తం పదమూడుమంది చనిపోగా మరో ఇరవై మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్రస్థాయి పేలుడు కారణంగా మృతదేహాలు ఛిద్రమై చెల్లాచెదురుగా పడిపోయాయి. బీతావహ వాతావరణం నెలకొనడంతో మంటలు ఆహాకారాలు, ఆర్తనాదాలతో ఆ ప్రాంతం ఒక్కసారిగా అల్లకల్లోలంగా మారింది. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ముక్కలు ముక్కలుగా మారి చెల్లాచెదరుగా పడిపోయాయి. ఈ కేసు దర్యాప్తులో వెలుగుచూస్తున్న విషయాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబరు ఆరవతేదీన భారత్‌లో నాలుగు నగరాల్లో ముప్పైరెండు చోట్ల బాంబులు పేల్చి భారీ విధ్వంసం సృష్టించాలనీ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంబంధం ఉన్న ఎనిమిది మందిని దర్యాప్తు అధికారులు విచారించడంతో నిర్ఘాంతపరిచే విషయాలు వెలుగుచూశాయి. ఏకంగా ఇరవైఏడుకు పైగా పాతకార్లు కొనుగోలుచేసినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. అత్యంత శక్తివంతమైనపేలుడు పదార్థాలను ఆ కార్లలో అమర్చి మారణహోమం సృష్టించాలని ఉగ్రవాదులు పన్నిన కుట్ర బయటపడింది. ఏదిఏమైనా పెద్ద ప్రమాదం తప్పిందనే చెప్పచ్చు. ఏ కోణం నుంచి చూసినా ఇందులో పాక్ హస్తం ఉందనే విషయం రూఢీ అవుతున్నది. ఇలా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌లో బాంబులు పేల్చడం అమాయకుల ప్రాణాలను బలితీసుకోవడం ఇది మొదటిసారి కాదు. భారత గడ్డపై తాము ప్రవహింప చేస్తున్న రక్తపుటేర్లను చూసి వారు విజయగర్వంతో ఊగిసలాడుతుండవచ్చు. కానీ వారు సృష్టిస్తున్న ఈ బీభత్సకాండకు సాధారణ ప్రజలు గగుర్పాటు చెందుతున్నారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారు? ఏమి ఆశించి ఈ నరమేధానికి సంకల్పిస్తున్నారు? ఇందులో అన్నెంపున్నెం ఎరుగని అమాయక ప్రజలను ఎందుకు బలి తీసుకుంటున్నారో సామాన్యులకు అర్థంకాని విషయం. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతూ కూడా అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారత్‌ను దొంగదెబ్బతీయాలనే దుష్టపన్నాగాలతో ఈ అమాయకులను బలి తీసుకుంటున్నారనే విషయం సామాన్యులకు అర్థంకాకపోవచ్చు. విప్లవాత్మక సంస్కరణలతో ఆర్థికంగా పుంజుకుంటున్న భారతదేశాన్ని చూసి ఓర్చుకోలేక సహించలేక ఈర్ష్యాద్వేషాలతో అన్నిటికంటే ముఖ్యంగా విదేశాల నుంచి కుప్పలు తెప్పలుగా పడుతున్న పెట్టుబడుల ప్రవాహాన్ని నివారించి నిరోధించడానికి కుత్సితత్వంతో పొరుగుననున్న పాక్ చేస్తున్న దుశ్చర్యలేనని సామాన్యులకు తెలియకపోయినాపాలకులకు,

## ఒక్క మాట

మేధావులకు పెద్దల అందరికి తెలిసిందే. ఏఅవకాశం దొరికినా భారత్‌లో బీభత్సం సృష్టించడానికి వెనుకాడరని కూడా తెలుసు. 2008లో ముంబయిలో ఏకంగా దొంగ యుద్ధానికే పాల్పడ్డారు. దాదాపు ఇరవై ఐదుమంది ఉగ్రవాదులు కరాచి నుంచి సముద్రమార్గంద్వారా దేశముఖద్వారం సాక్షిగా ముంబయి నగరానికి ప్రవేశించి దాదాపు యుద్ధమే ప్రకటించారు. రెండు రోజులకుపైగా బీభత్సం సృష్టించారు. నక్షత్రపు హోటళ్లను ముట్టడించారు. వందలాది మందిని బందీలుగా పట్టుకున్నారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో పలువురు విదేశీయులతోపాటు నూటయాభై మందికిపైగా నిహతులైనట్లు మరో మూడువందల యాభై మందికిపైగా క్షతగాత్రులైనట్లు అధికారవర్గాలే అప్పట్లో ప్రకటించాయి. అనధికార లెక్కలెన్నో ఇప్పటికి కూడాతెలియదు. అదేకాదు హైదరాబాద్‌లో గోకుల్‌చాట్, లుంబినీపార్క్, మక్కామసీద్ వద్ద జరిగిన పేలుళ్లలో గాయపడినవారు నేటికీ అంగవైకల్యులై కుటుంబానికి భారమై జీవనం సాగిస్తున్నారు. ఈ దాడులతో పొంచి ఉన్న ప్రమాదాన్ని వెయ్యికళ్లతో నిఘా వేయాల్సిన గూఢచారి సంస్థలు విఫలమవుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఆనాడు ముంబయి దాడి ప్రారంభమైన తర్వాత పోరాటం ఉగ్రవాదులతో స్థానిక పోలీసుల శక్తి సరిపోదని గ్రహించిన పాలకులు వారితోపాటు త్రివిధ దళాల సైన్యాన్ని రంగంలోకిదింపారు. ఆ పోరులో ఆణిముత్యాల్లాంటి అగ్రసేన ఉన్నతాధికారులతో పాటు పదకొండు మంది కిందిస్థాయి పోలీసు ఉద్యోగులను బలిపెట్టాల్సి వచ్చింది. ఈ దాడులు జరిగినప్పుడల్లా ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండాచూసేందుకు జాతీయభద్రతా చట్టాన్ని వినియోగించడంతోపాటు పటిష్టమైన చర్యలు చేపడతామని నిఘా వ్యవస్థను మరింతగా వ్యవస్థీకరిస్తామని పాలకులు పదేపదే చెబుతుంటారు. ఎన్ని చట్టాలుతెచ్చినా, మరెన్ని సంస్థలను ఏర్పాటు చేసినా, ఇంకెన్ని హెచ్చరికలు చేసినా వాటిని అమలు చేయాల్సింది క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసులనే విషయాన్ని విస్మరించకూడదు. ప్రాణాలను పణంగా పెట్టి, అరాచకశక్తులతో పోరాటం చేయడానికి పోలీ సులకు అంతతెగింపు, సామర్థ్యం ఉందా? అత్యాధునిక ఆయుధాలున్నాయా? ఆస్థాయిలో శిక్షణ ఉందా? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలే. పోలీసుల శక్తిసామర్థ్యాలను శంకించడం లేదు. వారిని అవమానించడం అంతకంటే కాదు. శక్తియుక్తులను ప్రదర్శించడానికి ఉత్సాహం ఉన్నా అందుకు రాజకీయనేతలు అంగీకరించి అనుమతి ఇస్తారా? అనేది అనుమానమే. ఓట్ల రాజకీయాల ముందు ఈ సమస్య అంతగా కన్పించకపోవచ్చు. బాధితుల హోరు, ఆక్రందనలు గోడు వినిపించకపోవచ్చు. ఖండనలు, పరామర్శలతో సరిపించుకుంటారు. కాలం గడిచేకొద్దీ మరిచిపోతుంటారు. అందుకే ఈ మారణహోమం కొనసాగుతూనే ఉన్నది. పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం చేసే సంకల్పబలం లేదేమోననిపిస్తున్నది. ఒకవేళ పాలకులు చెప్పినా కదలి సమరరంగంలో దూకగల ఆత్మస్థైర్యం తమ వెంటనేతలు ఉంటారనే నమ్మకం పోలీసుల్లో ఏనాడో సన్నగిల్లింది. ఇక ఈపేలుళ్లలో అమాయకులైన తమ ఆప్తులను కోల్పోయిన వారి విషాద గాథలు వింటుంటే హృదయం ద్రవించకతప్పదు. అత్యంత పటిష్టమైన భద్రత నడుమఉన్న దేశరాజధాని ఢిల్లీఎర్రకోట సమీపంలో పేలుడుకు పాల్పడ్డారంటే ఇక దేశంలో ఇతర నగరాలపరిస్థితి ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. ముందుగా పసిగట్టే సామర్థ్యం, వ్యూహం రాష్ట్రాల్లో ఉంటుందా అనేది అనుమానమే. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉగ్రవాదుల అనుచరులు తలదాచుకుంటున్నారనే ప్రచారం ఎన్నోరోజుల నుంచి వినిపిస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీ ఎర్రకోటవద్ద పేలుళ్లకు సంబంధించిన ఒక ఉగ్రవాది మూలాలు ఇక్కడే ఉన్నట్లు చెప్తున్నారు. వాస్తవంగా 1993 లో ముంబయి వరుస పేలుళ్లలతో మారుమ్రోగితే అదే యేడాది ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్ హత్యతో ఆ మూలాలు నగరంలో బయటపడ్డాయి. అప్పటి నుంచి చాపకింద నీరులా అదివిస్తరిస్తూనే ఉంది. అందుకోసం ఉగ్రవాద కదలికను ఎప్పటిప్పుడు కనిపెట్టి విధ్వంసక చర్యలను నివారించేందుకు ప్రత్యేకంగా పోలీసు వ్యవస్థను ఏర్పాటుచేశారు. నిధులను కేటాయించారు. అయినా ఆశించిన ఫలితాలుచేకూరడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తిప్పికొట్టే స్థాయికి మన పోలీసుయంత్రాంగాన్ని సమయాత్తపరచాలి. అందుకు అవసరమైన ఆయుధ శిక్షణ, అత్యాధునిక సంపత్తిలాంటివి సమకూర్చాలి. ప్రజల్లో అభద్రతాభావానికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా పాలకులు ఉక్కుపాదమంటూ మాటల్లో కాకచేతల్లో చూపాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రతి రాజకీయవాది సంకుచిత స్వార్థ ప్రయోజనాలుపక్కనబెట్టి దేశభద్రతకు నడుంకట్టాల్సినతరుణమిది. ఇందులో ఏమాత్రం ఓట్లకోసం దోబూచులాడితే జాతినైతికంగా మనోధైర్యం కోల్పోతుంది. ఎల్లకాలం భయాందోళనలతో కాలంవెల్లబుచ్చడం సమంజసంకాదు. అశాంతి రాజ్యమేలడం అరాచకపరిస్థితులు నెలకొనడం దేశానికి క్షేమంకాదు. ●

# రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!


ఇస్కా రాజేష్ బాబు

భారత ఆర్థిక వ్యవస్థ గురించి కీలక సమాచారంవెలుగులోకి వచ్చింది. 2038 నాటికి మన భారత్‌కొనుగోలు శక్తి సమానత్వం పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఇప్పటివరకు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న ఇండియా, త్వరలోనే ప్రపంచంలో టాప్ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలవబోతోంది. ఈ విషయం ఏదో ఊహ కాదు. ప్రముఖ అంతర్జాతీయ కాంపెనీ ఈవై తాజా నివేదిక ప్రకారం 2038 నాటికి భారతదేశం కొనుగోలు శక్తి సమతుల్యత ప్రకారం ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుంది. కొంతమందికి పీపీపీ అన్న పదం కొత్తగా అనిపించవచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక్కో దేశంలో ఒకే తరహా వస్తువులకు ఉన్న ధరల తేడా ఆధారంగా ఆ దేశం ఆర్థిక శక్తిని అంచనా వేస్తారు. దీనివల్ల వాస్తవానికి ప్రజలు ఎంత కొనగలుగుతున్నారన్న దాని మీదస్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ ఈవై నివేదిక ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మోనిటరీ ఫండ్ ) అంచనాల ఆధారంగా రూపొందించబడింది. 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ (పీపీపీప్రకారం) 20.7 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటుందని అంచనా. ఇది అమెరికా, జర్మనీ, జపాన్ లాంటి పెద్ద దేశాల కంటే ఎక్కువ కావడం విశేషం. భారత్ ఎదుగుదలకు యువ జనాభా కారణంగాచెప్పవచ్చు. 2025 నాటికి భారత జనాభా మాధ్య వయస్సు 28.8 సంవత్సరాలు మాత్రమే. ఇది పని చేయగల శక్తివంతమైన వయస్సు. ఉన్నత ఆదాయం, పొదుపు రేటు కూడా మరో కారణంగా చెప్పవచ్చు. భారత్‌లో పొదుపు చేయడానికి పెట్టుబడులకు మంచి ఆదరణ ఉంది. కరెంట్ అకౌంట్ స్థిరత్వం కూడా మరో కారణం. ప్రభుత్వరుణం జీడీపీతో పోల్చినప్పుడు 2024లో 81.3 శాతం ఉండగా 2030 నాటికి అది 75.8శాతానికి తగ్గే అవకాశం ఉంది. చైనా ఇప్పటికీ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అయితే వారిలో వృద్ధాప్య జనాభా పెరగడం, ప్రభుత్వ రుణం పెరగడం వంటి సవాళ్లు ఉన్నాయి. అమెరికా మంచి స్థితిలో ఉన్నా, వారి రుణం జీడీపీ కంటే 120 శాతం ఎక్కువగా ఉంది. జర్మనీ, జపాన్ వంటి దేశాలు వృద్ధజనాభా, గ్లోబల్ ట్రేడ్‌పై ఎక్కువ ఆధారపడటం వల్ల కొంత పరిమితుల మధ్య కొనసాగుతున్నాయి. ఈవై నివేదిక ప్రకారం, మనం టెక్నాలజీ, మానవ వనరులు, పెట్టుబడుల పరంగా ముందుకు సాగుతున్నాం. మార్పులవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతోంది. భారత్‌కు ఉన్న యువశక్తి, పెట్టుబడులఅవకాశాలు, స్థిరమైన అప్పు పరిమితి ఇవన్నీ గ్లోబల్ అస్థిరత ఉన్నా మనకు మంచి వృద్ధిని కలిగిస్తాయని నివేదిక అంచనా వేస్తోంది. 2028 నాటికి మార్కెట్ ఎక్స్ఛేంజ్ రేట్ ప్రకారం జర్మనీని దాటి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుంది. ఐఎంఎఫ్‌భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతానికి పెంచింది. బలమైన దేశీయ వృద్ధిని హైలైట్ చేసింది. అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించి, బ్రిక్స్ దేశాలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ ఇటీవల ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతంగా అంచనా వేసింది. ఇది బలమైన వృద్ధి నేపథ్యంలో అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించింది. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం ప్రపంచజనాభాలో సగంమంది ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిక్స్‌దేశాలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును చూస్తుందని అంచనా. అయితే బ్రిక్స్‌దేశాలలో ఇథియోపియా అత్యధికంగా 7.2శాతం వృద్ధి అంచనాను కలిగి ఉంది. బ్రిక్స్ దేశాలలో సగటు వృద్ధి 3.8 శాతం. జీ 7 దేశాలతో పోలిస్తే బ్రిక్స్‌దేశాలలో సగటు వృద్ధి 3.8 శాతంగా ఉంటుందని అంచనా, ఇది చాలా ఎక్కువ. సగటున బ్రిక్స్ వృద్ధి జీ 7రేటును మూడు రెట్లు మించి ఉంటుందని అంచనా. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం జీ 7 సగటు వృద్ధి1శాతం ఉంటుందని అంచనా. వృద్ధాప్యజనాభా, తగ్గిన కార్మిక సరఫరా, పెరిగిన ఆర్థిక ఒత్తిడి ఈ దేశాలు ఎదురుగాలులను ఎదుర్కొంటున్న ప్రధాన కారకాల్లో ఉన్నాయి. మరీ ముఖ్యంగా 2025 లో జర్మనీ ప్రపంచంలోనే అత్యంత నెమ్మదిగా జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసే దేశాలలో ఒకటిగా ఉంటుందని భావిస్తున్నారు. ఐ ఎం ఎఫ్ ప్రకారం ఆ దేశ జీడీపీ కేవలం 0.2శాతం మాత్రమే పెరుగుతుందని అంచనా. మరోవైపు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఏప్రిల్ జూన్ కాలంలో ఐదు త్రైమాసికాల గరిష్ట వృద్ధిరేటు 7.8 శాతం సాధించింది. ఏప్రిల్ 2025 వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్‌లో దేశ ఆర్థిక వృద్ధిని 2025కి 6.2 శాతం, 2026 కి 6.3 శాతంగా అంచనా వేసింది. ●

# ఈ సమాజం మత్తు వదిలేదెప్పుడు?

సీపతి వినయ్

చైతన్యమే మార్పుకు మార్గం, దేశం అభివృద్ధి చెందాలంటే యువత జాగ్రత్తగా, సృజనాత్మకంగా ముందుకు సాగాలి. కానీ నేటి కాలంలో ఆ యువశక్తిలో ఒక ముఖ్యమైన భాగం మత్తు పదార్థాల బారినపడుతోంది. ఇది శరీరాన్ని మాత్రమే కాదు, మనసును, కుటుంబాన్ని, భవిష్యత్తును సైతం నశింపజేస్తున్న నిశ్శబ్ద వ్యాధిగా మారింది. అందుకే మత్తు పదార్థాల నిర్మూలన ఇప్పుడు సామాజిక బాధ్యతగా, ప్రభుత్వ ప్రాధాన్యంగా నిలవాలి. మత్తు పదార్థాల ముప్పు పెరుగుతోంది. ప్రతీ రోజు వార్త పత్రికలో డ్రగ్ కేస్, గంజాయి స్వాధీనం, మద్యం మాఫియా వంటి శీర్షికలు కనబడటం సర్వసాధారణమవుతోంది. ఇది కేవలం చట్టవిరుద్ధ చట్రంలో జరిగే వ్యాపారం మాత్రమే కాదు, ఇది మన సమాజపు నాడిని నశింపజేస్తున్న మెత్తని విపత్తు. అసలు ప్రమాదం ఎక్కడంటే, ఈ వ్యసనం మొదట వినోదంగా, తర్వాత అలవాటుగా, చివరికి జీవన విధానంగా మారిపోతుంది. పాఠశాలల పిల్లల నుండి కళాశాల యువత వరకు, పట్టణ కార్మికుల నుండి గ్రామ కూలీల వరకు ఎవరూ దీనికి పూర్తిగా దూరంగా లేరు. మొదట పొగాకు, సిగరెట్, బీడీతో మొదలు పెట్టిన వారు క్రమంగా మద్యం, గంజాయి, డ్రగ్‌లు వంటి ఘోర మత్తు పదార్థాల వైపు వాలుతున్నారు. ఈ వ్యసనం కేవలం వ్యక్తి ఆరోగ్యానికే కాదు, కుటుంబాల ఆర్థిక స్థితికి విపత్తుగా మారింది. ఆరోగ్య నాశనం, ఆర్థిక పతనం మత్తు పదార్థాలు మన ఆరోగ్యవ్యవస్థలో ప్రమాదకరమైన మార్పులను కలిగిస్తాయి. కాలేయం దెబ్బతినటం, ఊపిరితిత్తుల పనితీరు తగ్గిపోవటం, రక్తపోటు, హృద్రోగాలు, మానసిక క్షోభలు ఇవన్నీ మత్తు వ్యసనంతో వచ్చే దుష్పరిణామాలు. శారీరకంగా బలహీనత మాత్రమే కాదు, బుద్ధి, నిర్ణయం, ఆలోచనలను మత్తు నాశనం చేస్తుంది. మత్తులో నేరాలు, హింస, రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయి. ఈ మత్తు సామాజిక భద్రతకే సవాలుగా నిలుస్తోంది. ఆర్థికంగా కూడా మత్తు పదార్థాల వినియోగం హానికారకం. దినసరి కూలీ సంపాదనలో పెద్ద భాగం మత్తుకే వెళ్తుంది. కుటుంబాలు అప్పుల్లో పడతాయి. పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అన్నీ బలిపీఠంపై వేయబడతాయి. దేశ సంపదను సృష్టించాల్సిన యువతే తాను సృష్టించిన విష బంధంలో చిక్కుకుంటుంది. భారతదేశంలో ఎన్‌డిపిఎస్ చట్టం (1985) మత్తు పదార్థాల ఉత్పత్తి,



సరఫరా, దాచివేత, వినియోగంపై కఠిన చర్యలను నిర్దేశిస్తుంది. కానీ వాస్తవంలో ఈ చట్టం ఒక్కటే సరిపోదు, చట్టం భయంతో కొద్దిమందిని నియంత్రించవచ్చు కానీ ప్రయోజనకర మార్పు తెచ్చేది ప్రజల చైతన్యమే. అందుకే ప్రతి విద్యాసంస్థలో మత్తు వ్యతిరేక క్లబ్‌లు ఏర్పరచాలి. విద్యార్థుల్లో సేవా భావం, ఆరోగ్య చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వం, పోలీసు శాఖలు మాత్రమే కాకుండా ఉద్దేశపూర్వకంగా పని చేసే స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ వ్యసన నిర్మూలన యుద్ధంలో భాగస్వాములవ్వాలి. మత్తు వ్యసనం ఎక్కువగా కుటుంబ నిర్లక్ష్యంతో ప్రారంభమవుతుంది. తల్లిదండ్రులు పిల్లలలో ఏర్పడే భావోద్వేగ మార్పులను గుర్తించడం చాలా ముఖ్యం. స్నేహంగా మాట్లాడటం, సహనంగా వినడం, సమస్యలపై బోధించడం ఇవే సరైన మార్గాలు. పిల్లల పట్ల నియంత్రణ కంటే చైతన్యం, ఒత్తిడి కంటే ప్రేమ ఉత్తమ పరిష్కారం. సమాజ స్థాయిలో, ముఖ్యంగా గ్రామాలలో, కాలనీల్లో మత్తు వ్యతిరేక కమిటీలు ఏర్పరచవచ్చు. వయోవృద్ధులు యువతతో తరచూ చర్చలు జరపాలి. మత్తు వ్యసనంతో బాధపడుతున్నవారిని విడిచిపెట్టకుండా సమాజం తిరిగి వారిని మంచి దారిలో నడిపించాలి. వారిని తక్కువచూపు చూడకుండా, కొత్త జీవితానికి ప్రేరణనివ్వాలి. టెలివిజన్, సినిమా, సోషల్ మీడియా ఇవన్నీ ప్రజల ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. ఈ వేదికల్లో మత్తును ఆసక్తిగా, ఫ్యాషన్‌గా చూపించడం తగ్గించాలి. బదులుగా మత్తు వ్యసనం భయంకర ఫలితాలను నిజ జీవిత ఉదాహరణలతో చూపాలి. విశ్వవిద్యాలయాలు, గ్రామీణ పాఠశాలలు, పోలీసు శిక్షణ సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే తర్వాత ఫలితాలు వస్తాయి. యువతకు క్రీడలు, యోగా, వాలంటీర్ సేవా కార్యక్రమాల మీద దృష్టిపెట్టే అవకాశం ఇవ్వాలి. ఈ మార్పే మత్తు రహిత జీవితానికి మూలం అవుతుంది. భవిష్యత్ దిశమత్తు పదార్థాలను నిర్మూలించడం కోసం చట్టం, అవగాహన, సమాజం సహకారం ఈ మూడు వర్గాల ఐక్యత అవసరం. చట్టం నియంత్రణ ఇస్తుంది, సమాజం సుస్థిర మార్పు తేగలదు, అవగాహన ఆత్మబలం ఇస్తుంది. ఈ మూడు కలిసినప్పుడే మత్తు వ్యసనం లేని ఆత్మగౌరవ భారతం నిర్మించవచ్చు. మన యువతను రక్షించడం అంటే దేశ భవిష్యత్తును కాపాడడం. ప్రతి పాఠశాల, కుటుంబం, మీడియా, ప్రభుత్వం అందరూ ఈ యుద్ధంలో భాగస్వాములు కావాలి. మత్తును విరమించి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ప్రతిజ్ఞ చేయడం సమాజ పట్ల మన కర్తవ్యం. నేటి అవసరం కొద్దిపాటి నినాదాలు కాదు, దీర్ఘకాల చైతన్యం. అందుకే మనం అందరం ఒకే మాట చెప్పాలి మత్తు లేని మనసు, మత్తు లేని సమాజం, మత్తు లేని భారతం. అదే మన నిజమైన స్వాతంత్ర్యం. ●

Main tab page 111_Main tab page 111.qxd 11/14/2025 11:15 PM Page 1



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఉచిత సైకిళ్లు పంపిణీ

**కొత్తపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త**



బాలల బంగారు భవిష్యత్తుకు మనందరం కలిసికట్టుగా కృషి చేద్దామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 20 మంది విద్యార్థులకు బ్యాంకు ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య అధ్యక్షత వహించారు. రీజినల్ ఆఫీస్ హెచ్.ఆర్.మేనేజర్ ఎ.ఎన్.వి.ఎస్.నళీనీకాంత్, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు కె.రవికుమార్, వేదం రాజేష్ బాబు, విశ్రాంత ఎస్బిఐ ఆఫీసర్ కె.జానకిరామయ్య, ఈతముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ చెంచు పున్నయ్య, ఎంఈఓ1 తులసి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చు అన్నారు. నేటి బాలలందరూ ఉన్నత



చదువులు చదివి అత్యున్నత స్థానాలకు ఎదగాలన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావ్ కార్యక్రమం స్ఫూర్తితో తమ బ్యాంకు బాలికలకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒంగోలు రీజియన్ పరిధిలో ఈతముక్కల పాఠశాల విద్యార్థులకు 20 సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బాలల దినోత్సవం రోజున ఎస్బిఐ ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఎస్బిఐ వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక బాధ్యతలో కూడా ముందు ఉండటం సంతోషమన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా బాలిక విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. సైకిళ్ళు అందుకున్న బాలికలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇకపై పాఠశాలకు తాము చాలా సులభంగా రాగలమని దీనితో తమ చదువులపై మరింత శ్రద్ధ పెట్టడానికి అవకాశం కలుగుతుందన్నారు.

## ఘనంగా ఫార్మసీ మొదటి ఏడాది విద్యార్థుల స్వాగత కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని క్విస్ ఫార్మసీ కళాశాలలో 2025 26 విద్యాసంవత్సరం ఫార్మసీ విద్యార్థుల స్వాగత (ఇనాగురల్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా క్విస్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు స్వాగతం చెప్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి మొదటి ఏడాది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మొదట సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. నిబద్ధతతో చదివితే కచ్చితంగా విజయం సాధిస్తారని సూచించారు. క్విస్ కళాశాలలో చదివిన వాళ్ల చాలామంది గొప్ప స్థానాల్లో ఉన్నారని, 100 శాతం ప్లేస్ మెంట్ తో బయటికి వెళ్తారని అన్నారు. క్విజ్ ఫార్మసీ కళాశాలను ఎంచుకున్నందుకు బి ఫార్మసీ విద్యార్థులకు మరియు డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జీవన సాఫల్య పురస్కారం2025"కి అరుణ ఎంపిక

**ఒంగోలు, ప్రభాతవార్త**



నరసం(నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణకు "గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ వారు జీవన సాఫల్య పురస్కారం 2025" ఇవ్వనున్నట్లు నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు తన అర్థాంగి గుత్తికొండ రామరత్నం పేరిట ఇచ్చే ఈ పురస్కారాలకు అరుణను కూడా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తంచ శారు. ఈ పురస్కారం నరసం సంస్థ ప్రతిష్టను మరింత పెంచుతుందని ఆమె పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ ఆదివారం సాయంత్రం మచిలీపట్నంలోని గుత్తికొండ రామరత్నం ఆడిటోరియంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జి.వి.పూర్ణచందు అధ్యక్షతన జరిగే సభలో అవనిగడ్డ శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతులు మీదుగా పురస్కార ప్రదానం చేస్తారని తెలిపారు. సాహితీ,సామాజిక సేవా రంగాలలో విశేష సేవలందిస్తున్న అరుణకు ఈ పురస్కారం లభించటం పట్ల ప్రకాశం జిల్లాలోని పలువురు సాహితీవేత్తలు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు, మహతి బాలాజీ, మిడసల మల్లికార్జునరావు, యు. వి.రత్నం, బీరం అరుణ,మున్నంగి రాజకుమారి, మారేపల్లి సూర్యకుమారి, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## నెక్స్‌జెన్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఒంగోలులోని నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ గత అయిదు రోజులుగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించింది. చివరి రోజు అయిన నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ పోలీస్ అధికారి డి. శ్రీనివాసరా రావు ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. వారిని అశ్వారూఢులైన విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. తదుపరి ఎన్.సి.సి. విద్యార్థులు, ఇతర విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించారు. క్రీడా జ్యోతిని వెలిగించి ఉత్సాహపూర్వకంగా శోభాయాత్ర నిర్వహించారు. తదుపరి ముఖ్య అతిథి క్రీడోత్సవాన్ని ప్రారంభించిన గుర్తుగా బుడగలు, పావురాలు ఎగురవేశారు. ముఖ్య అతిథి తన సందేశంలో ప్రస్తుత కాలంలో చాలా పాఠశాలల్లో క్రీడలు సరిగా నిర్వహించడం లేదని, ఈ విషయంలో నెక్స్ జెన్ స్కూల్ ఆదర్శంగా నిలుస్తున్నది అని, బాలలు మరియు యువత సోషల్ మీడియాకు అలవాటు పడి సరి అయిన వ్యాయామం లేక, సరి అయిన ఎదుగుదల లేక, సతమతమవుతున్నారని, అందువల్ల అందరూ చక్కగా ఆట పాటలలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. తరువాత విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించారు. అదే విధంగా రింగ్ డాన్స్, స్కేటింగ్, కరాటే, ఏరోబిక్స్, శారీ డాన్స్ వంటి వివిధ అంశాలు ప్రదర్శించారు. విద్యార్థులు గుర్రాల మీద ప్రదర్శించిన అశ్వవిన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గత అయిదు రోజుల నుండి వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు స్వర్ణ, రజత, కాంస్య పతకములు, జ్ఞాపికలు అందజేయడం జరిగింది. స్కూల్ డైరెక్టర్లు డా కె. మురళీధర్ రెడ్డి, , కె. అరవింద, ప్రిన్సిపాల్ డా. ఆర్. ఎల్. వి. రమేష్ ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈతముక్కలలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

**కొత్తపట్నం. నవంబర్ 14, ప్రభాతవార్త**



కొత్తపట్నం మండలం ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీబి అలర్ట్ ఇండియా అనేస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 60 సంవత్సరాల దాటిన వారికి మరియు ధూమపానం, మద్యపానం అలవాట్లు వున్న వారు, దీర్ఘకాలిక దగ్గు మరియు నెమ్ము వున్న వారికి మదనూరు గ్రామంలో లో ఆయుష్మాన్ ఆర్యోగ మందిర్ లో ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ డాక్టర్. నవ్యారెడ్డి ఎక్స్రే లను ప్రారంభించింది. ఈ సందర్భంగా డాక్టర్ .నవ్యారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్షయవ్యాధి మన దేశంలో పూర్తిగా నిర్మూలన చేయడానికి ఇప్పటికే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. దానిలో భాగంగా 60 సంవత్సరాల వయసులో పై బడిన వారికి వ్యాధి నిరోధక శక్తి తక్కువ వుంటుంది కనుక అటువంటి వారికి క్షయవ్యాధి గురై అవకాశం వుంటుంది. దానిని ఎక్స్రే ద్వారా క్షయవ్యాధి గుర్తించి వారికి చికిత్స చేయడం జరుగుతుంది. ధూమపానం ,మద్యపానం ఎక్కువ త్రాగే వారికి ఈ క్షయవ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అందువలన ఈ అవకాశం మన ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు మూడు రోజులు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మూడు రోజులు అవకాశాన్ని ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో మా వైద్య సిబ్బంది ఏ రోజు ఏ గ్రామానికి వస్తుంది అనే విషయాన్ని ఇప్పటికే అ గ్రామాలలో ప్రచారం చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎస్ నాగేశ్వరరావు, అజితకుమారి. టీబి అలర్ట్ ఇండియా పీల్డ్ కో ఆర్డినేటర్ అంకయ్య, ఎక్స్రే టెక్నిషియన్ అల్లీషా చంద్రమోళి ,కిరణ్ కుమార్ విజయశాంతి, ఏఎన్ఎం సరోజని, ఆశా వర్కర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీ, ఆర్ఎంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**కొండపి, ప్రభాతవార్త**

మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామానికి ఆర్టీసీ బస్సును సర్వీస్‌ను పునరుద్ధరించడంపై ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆర్టిసి రీజినల్ మేనేజర్ మేనేజర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఆర్అండ్‌బిరోడ్డు నుండి దాదాపు రెండున్నర కిలోమీటర్ల దూరంలో గ్రామం ఉండటంవల్ల గ్రామం నుండి ఎటువంటి బస్సు సౌకర్యం లేక ప్రజలు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రామ టిడిపి నాయకులు బిఎల్ నరసింహం తెలియజేశారు. సమస్యను ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి గతంలో తీసుకువెళ్లగా ఆయన ఆర్టీసీ వారితో సంప్రదించి బస్సును గోవునేనిపాలెం వరకు ప్రతిరోజు రెండు పర్యాయాలు వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. అప్పటినుండి విద్యార్థులకు గ్రామస్తులు ఆర్ అండ్ బి రోడ్డు వరకు చేరుకోవడానికి వీలుగా ఉందని ఆయన తెలిపారు. కరోనా ప్రభావంతో ఆ సర్వీసును రద్దు చేయడంతో సమస్య మళ్ళీ మొదలై విద్యార్థులు పాఠశాల వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్నట్టు ఆయన తెలిపారు. బస్సు సర్వీసును పునరుద్ధరింప జేసినందుకు ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎం కు గ్రామస్తులు విద్యార్థులు టిడిపి నాయకులు బిఎల్ నరసింహం కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి నుండి దూరం చేయండి

- విద్యార్థులు బయటి వ్యక్తులతో కలిసి గంజాయి తాగుతున్నట్లు ఫిర్యాదులు
- రేషన్ కార్డు దారులకు స్లిప్పులు ఇవ్వాలి
- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- ఏపీ రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు గంజి మాలాదేవి ఆకస్మిక తనిఖీలు







**పెద్దదోర్నాల, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఏపీ రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవి శుక్రవారం పెద్దదోర్నాల మండలంలోని పలు హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రజలకు విద్యార్థులకు అందిస్తున్న బియ్యం నాణ్యత, ఆహార శుభ్రత, స్టాక్ సరఫరా, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాఉ. డీలర్లు రేషన్ కార్డుదారులకు స్లిప్పులు అందించి రేషన్ బియ్యం ఇవ్వాలని, అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరో రేషన్ షాపును పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బయటి వ్యక్లుతో కలిసి గంజాయి తాగుతున్నట్లు ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తూ ఎంత మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టాక్, వంట గదులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న పాఠశాల గోడల గదులలో గంజాయి తాగుతుంటారనేది సమాచారం. ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవి, మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్,హెచ్‌యం ప్రసన్నతాంజలి ఆ గదుల వైపు పరిశీలించుటకు వెళ్ళగా ఆ గదులలో ఉన్న వారు పరిగెత్తడం గమనించారు. దీంతో ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవి అవాక్కయ్యారు. అదే క్రమంలో అక్కడ అపరిశుభ్రత వాతావరణం కూడా గుర్తించారు. వంట గదిని పరిశీలించగా కట్టెల పొయ్యితో అన్నం వండుతున్నట్లు గమనించారు. గ్యాస్ పొయిలతో ఎందుకు వంట చేయడం లేదని ఆమెప్రశ్నించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యవసరంగా సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోతుల సమస్య ఉండటం వలన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేకపోతున్నామని సమాధానమివ్వడంతో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విద్యార్థులు, బయట నుంచి వచ్చే వ్యక్తుల కదలికలను గమనించాలని, సీసీ కెమెరాలను కోతల బెడద నుండి కాపాడుటకు గట్టిరక్షణ ఏర్పాట్లు చేసి సీసీకెమెరాలు అమర్చాల్సిందే నని కరాకండిగా చెప్పారు. రీషస్ బెల్ కొట్టినప్పుడు విద్యార్థులు బయటికి వెళ్లకుండా లేదా బయటికి వెళ్లిన వారు తిరిగి లోపలికి వస్తున్నారా లేదా పీఈటీ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులలో పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు మన బిడ్డలేనని భావించి ఉపాధ్యాయులు కూడా బాధ్యత వహిం చాలని సూచించారు.బయట వ్యక్తులు వచ్చి పాఠశాల గదులలో గంజాయి సేవిస్తే తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ఉపాధ్యాయులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులలో క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగే విధంగా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చింతల, తుమ్మల బయలు, గిరిజన సంక్షేమ హాస్టళ్లను తనిఖీచేశారు. స్టాక్,వంట గదులను పరిశీలించారు. అక్కడ అంగన్‌వాడీ చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడం, ఫేస్ యాప్ పనిచేయకపోవడం వంటి ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. వాటిని పరిష్కరించాలని అంగన్ వాడీ సీడీపీవో లక్ష్మీబాయి, సూపర్‌వైజర్ అంజమ్మలకు సూచించారు. దోర్నాల్లోని అంగన్‌వాడీ కేంద్రం సందర్శించి కోటిగుడ్ల పరిణామం తక్కువగా ఉన్నట్లు గమనించి బరువు తూకం వేయించి గుడ్లను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తకు సూచనలు చేశారు. ఆ ప్రాంగణంలోనే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని వంటగదిని పరిశీలించగా కట్టెల పొయ్యితో వంట చేసి ఉండడం గమనించారు. గ్యాస్ పొయ్యితో వంట చేయకుండా కట్టెల పొయ్యతో ఎందుకు వండుతున్నారు. ఆ ఏజెన్సీని రద్దు చేసి కొత్త వారితో వండించమని హెడ్‌మాస్టర్ చింతగుంట్ల వెంకటయ్యను ఆదేశించింది. గ్యాస్‌పొయ్యతో తప్పకుండా వండిస్తానని హెడ్‌మాస్టర్ సమాధానం ఇవ్వడంతో గ్యాస్ పొయ్యతో వండించి ఆ ఫొటో ఎంఈఓ ద్వారా తమకు పంపాలని ఆదేశించారు. కట్టెల పొయ్యలను ఎట్టి పరిస్థితుల లో ఉపయోగించరాదని, గ్యాస్ సిలిండర్లు లేదా సురక్షిత వంట పరికరాలతోనే వంట చేయాలని సూచించారు. రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవితో పాటు పౌర సరఫరాల శాఖ డీఎస్ఓ పద్మశ్రీ, యంఇఓ బి.మస్తాన్ నాయక్, సీడీపీవో లక్ష్మీబాయి,డిప్యూటీ తహసీల్దార్ సాలమ్మ, ఎన్‌ఫోర్స్ మెంట్ డీటీ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ పాల్గొన్నారు.

## మేథో వికాసానికి పుస్తక పఠనమే ఉత్తమ మార్గం: కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



మేథో వికాసానికి పుస్తక పఠనమే ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. అందుకే విద్యార్థులు అందరూ సెల్‌ఫోన్ వదిలి పుస్తకంతో సహవాసం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పుష్కరించుకుని ఒంగోలులోని జిల్లా గ్రంధాలయంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలిసి ముందుగా సరస్వతిదేవి విగ్రహానికి, అనంతరం బాలల దినోత్సవాన్ని పురష్కరించుకుని జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి కూడా వారు పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడాన్ని చిన్ననాటి నుంచే ఒక అలవాటుగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ దిశగానే గ్రంధాలయాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విజ్ఞాన సమాజ ఆవిష్కరణ కోసం గ్రంధాలయాలను జ్ఞాన సముపార్జన కేంద్రాలుగా చేస్తున్నట్లు తెలిపారు. అవకాశం ఉన్న వారందరూ గ్రంధాలయాలకు వచ్చి పుస్తకాలు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జ్ఞానాన్ని తిరిగి సమాజానికి అందించడంలోనూ భాగస్వాములు కావాలని ఆయన చెప్పారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలే ప్రియమైన నేస్తాలు అని చెప్పారు. పుస్తక పఠన ఆవశ్యకతను, స్వాతంత్ర్య పోరాటంలో గ్రంధాలయోద్యమం పోషించిన పాత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి, కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**



నియోజకవర్గ కేంద్రమైన సంతనూతల పాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంతనూతలపాడు మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, చే రాష్ట్ర పార్టీ పరిశీలకులు చౌడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ పరిశీలకులు చౌడ శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకస్వాములు, బాపట్ల పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు విచ్చేశారు.. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం తదుపరి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్ బాబు, చే ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి వివిధ విభాగాలకు చెందిన మండల తెలుగు యువత అధ్యక్షులుగా ముప్పరాజు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా టి. చిన్న మాధవరావు, మండల రైతు విభాగానికి అధ్యక్షులుగా మొలకలపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎడవల్లి ఆంజనేయులు, మండల మహిళా విభాగానికి అధ్యక్షులుగా నార్నే మాధవి లత, ప్రధాన కార్యదర్శిగా అడ్డగ బొట్టు అనూష, మండల మైనారిటీ విభాగానికి అధ్యక్షులుగా షేక్ కాలేశ ప్రధాన కార్యదర్శిగా షేక్ మెదర్ సాహెబ్, మండల టి ఎన్ టి యు సి. అధ్యక్షులుగా పావులూరి నారాయణ చౌదరి ప్రధాన కార్యదర్శిగా పాటిబండ్ల సుబ్బారావు, మండల వైద్య విభాగానికి అధ్యక్షులుగా డాక్టర్ కరేటి నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా గుంటూరు సుబ్బారావు, మండల ట్రేడర్ విభాగానికి అధ్యక్షులుగా బియ్యపు రామదాసు ప్రధాన కార్యదర్శిగా అప్పల జగదీష్, మండల బీసీ విభాగానికి అధ్యక్షులుగా తన్నీరు నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా ఇర్ల బాలాజీ, మండల ఐ. టీడీపీ విభాగానికి అధ్యక్షులుగా అడ్డగబట్టు బాలకోటయ్య ప్రధాన కార్యదర్శిగా అల్లాడి మనోజ్ కుమార్, మండల ఎస్ టి విభాగం అధ్యక్షులుగా పూనాటి రవి, కార్యదర్శిగా కల్వకుంట్ల రాధమ్మ, మండల కల్చరల్ విభాగానికి అధ్యక్షులుగా అబ్బూరి వెంకట్రావు,ప్రధాన కార్యదర్శిగా బొడ్డపాటి తిరుపతయ్య, మండల అంగన్వాడి విభాగానికి అధ్యక్షులుగా వై నిర్మల జ్యోతి,ప్రధాన కార్యదర్శిగా ఎం రమణమ్మ, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ స్థాయి ఇన్చార్జిలుచే రాష్ట్ర పరిశీలకులు చౌడ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల గోపి కృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు ఎం.రామకృష్ణారెడ్డి టిడిపి నాయకులు కొంకా చిన్నారావు, నువ్వల మీరయ్య, టి. నరసింహారావు, బొడ్డ పాటి చంద్రశేఖర్, ఎన్. ఆంజనేయులు, ఆళ్ల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## అబలకు అండగా.. ఆసరా మెండుగా

### - ఆపద సమయంలో ఫోన్ చేస్తే సాయం

**ఒంగోలు, ప్రభాతవార్త**



మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయ కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. 24గంటలు ఆయా కేంద్రాలు వారికి అందుబాటులో ఉంటున్నాయి. గృహహింసకు గురైన, దాడులు జరిగిన సమయంలో బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదించి వారికి వైద్య సహాయంతో పాటు పునరావాసం కల్పిస్తారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను సమన్వయం చేసుకుని బాధితులకు చేయూతనిస్తారు.

పోలీసు హెల్ప్‌లైన్ః మహిళలు, విద్యార్థులను ఎవరైనా వేదించిన 100 నెంబరు ఫోన్ చేస్తే స్పందించి ఆదుకుంటారు. దూర ప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

సైబర్ నేరాలు 1930ః కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుంటారు. ఈ క్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబరును ఆశ్రయించవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపైన ఫిర్యాదు చేస్తే నగదు బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు నిలిపివేస్తారు.

జాతీయ న్యాయ సహాయ కేంద్రం 15100ః న్యాయస్థానాల్లో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్ చేసి న్యాయ సేవలు పొందవచ్చు. న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూతనిస్తారు.

మహిళా సహాయ కేంద్రం(181)ః కట్నం కోసం మహిళలను వేదించడం, శారీరక, మానసిక వేదింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయవచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకుని బాధితులను ఆదుకునే చర్యలు చేపడతారు.

## ఎయిడ్స్ నివారణతో పాటు అవగాహన కల్పించాలి:కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఎయిడ్స్ నివారణతో పాటు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, దీనిలో భాగంగా ఇంకా గ్రామీణ స్థాయి వరకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఒక వినూత్నమైన వాహనాన్ని కేటాయించిందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్ వాహనాన్ని శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో పాటు వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులు వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు కౌన్సిలింగ్ పొందేందుకు ప్రత్యేక వాహనాన్ని ప్రభుత్వం రూపొందించి జిల్లాకు అందించినట్లు చెప్పారు. ఈ వాహనంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఈ వాహనం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ వాహనంలో ఒక వ్యక్తి మాత్రమే ఉండి పరీక్షలు చేయడంతో పాటు కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల రోగి యొక్క వివరాలు బయటకు తెలిసే అవకాశం లేదని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి బాలాజీ, సెక్టరోల్ అధికారులు, ఎయిడ్స్ నివారణ, వెల్నెస్ సెంటర్ల సిబ్బంది పాల్గొన్నారు.

## 16వ తేదీ ఆదివారం నాడు రెడ్డి వన బోజన మహోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్త**



రెడ్డి కార్తిక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఈ నెలా 16వ తేదీన మల్లవరంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ నందు నిర్వహిస్తున్నట్లు రెడ్డి జనాభ్యుదయ సంఘం అధ్యక్షులు కెవి.రమణ రెడ్డి తెలిపారు. ఒంగోలులోని రెడ్డి హాస్టల్ నందు జరిగిన సమావేశంలో కార్యక్రమం వివరాలను ఆయన వెల్లడించారు. రెడ్డి జనాభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులతో పాటుఆర్థికంగా, రాజకీయంగా, వ్యాపారవేత్తగా స్థిరపడిన ప్రముఖుల హాజరు అవుతాయని తెలిపారు. సమావేశంలో పలగాని రామసుబ్బారెడ్డి, పోలవల్లి నరసింహ రెడ్డి, హాస్టల్ ఫౌండర్ పి.వెంకటరామిరెడ్డి, వెన్నపూస వెంకటేశ్వర రెడ్డి, నల్లమలపు బ్రహ్మారెడ్డి, ఎన్.ఎల్ నరసా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6_6.qxd 11/14/2025 11:25 PM Page 1



## వాడ వాడలా బాలల దినోత్సవ వేడుకలు



**సంతమాగులూరు నవంబర్ 14, ప్రభాతవార్త**
భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం జయంతిని పురస్కరించుకుని నవంబరు 14 న జరిపే బాలలదినోత్సవాన్ని శుక్రవారం రోజు వాడవాడలాఘనంగా జరిపారు. సంతమాగులూరు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా జ్యోతి ప్రజ్వన చేసి భారతదేశ మొదటి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఎంపీపీ ఏనుబర్ల. యలమందు గారు, సంతమాగులూరు సర్పంచ్ పుచ్చకాయల. నాగేశ్వరావు , కార్తికేయ విద్యాసంస్థల అధినేత పి. వై. శివారెడ్డి గారు, స్థానిక బీసీ హాస్టల్ వార్డెన్ వై. చెన్నకేశవులు గారు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ ప్రవేటుపాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనం గా జరిపారు. పలు కార్యనరకమాలలో మండల అధికారులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల



**అద్దంకి రూరల్ ,నవంబర్ 14, ప్రభాతవార్త**
అద్దంకి లో ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైసీపీ అధికార ప్రతినిది యాంకర్ శ్యామల మర్యాదపూర్వకంగా కలిశారు. అద్దంకిలో ప్రజాదరణ గురించి జగన్‌కు వివరించినట్లు సమాచారం.నూతన ఇన్‌చార్జి చింతలపూడి అశోక్ కుమార్ ఆద్వర్యంలో పార్టీబలోపేతం దిశగా కారక్రమాలు జరుగుతున్నట్లు శ్యామల జగన్‌కు తెలిపినట్లు సమాచారం, ఈ సందర్భంగా శ్యామలపై ఈమధ్య పెట్టిన పలు అక్రమ కేసుల గురించి జగన్ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

## వై యస్ జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గడ్డం బ్రదర్స్



**సంతమాగులూరు ,నవంబర్ 14 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మాజీ సర్పంచ్ దివంగత గడ్డం వెంకటరెడ్డి కుమారులు సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి లను వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంతి వై యస్ జగన్మోహనరెడ్డి గత సాదారణ ఎనింననకల ముందే మీకుటుంబానికి నేనున్నా అంటూ భరోసా ఇచ్చిన విసయం విధితమే ఈనేపద్యంలో తాడేపల్లి జగన్ క్యాంపు కార్యాలయంలో గడ్డం సుబ్బారెడ్డి సోదరుడు సరసింహారెడ్డి,గడ్డం సత్యనారాయణరెడ్డిలు మార్యాద పూర్వకంగా జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో అద్దంకి గడ్డపై వైసీపీ జెండా ఎగిరేందుకు తగిన ప్రాళికతో కృషిచేయాలని సూచించినట్లు సమాచారం.

## మధ్యప్రదేశ్‌లోని భోపాల్ ఇస్తే మాకు కొమ్మాలపాడు గ్రామ యువకులు



**అద్దంకి రూరల్ , నవంబర్ 14 ,ప్రభాతవార్త**
మధ్యప్రదేశ్ లోని భోపాల్ ఇస్తే మాకు మత నాయకులు ఆహ్వానం మేరకు సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామం నుండి మోతాదు భాష, బజ్జి గారి అబ్దుల్ ఖాదర్ ,కాలేశా గారి వలి, మోతాదు బాజీ బుయి అక్బర్ బజ్జి గారి మదీనా బజ్జి బుడుగా గో మ్మరవల్లి భా ష గన్నుగారి సైదా చికేకో టు మస్థాన్వాలి బంధు గారి చిన్న సైదా చిన్న సైదా తదితరులు వెళ్లారు.

## ప్రసాదరెడ్డికి పితృవియోగం



**బల్లికురవ, నవంబర్ 14, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లీ అంజనీ ప్రసాద్‌రెడ్డి తండ్రి రామిరెడ్డి శుక్రవారం మరణించాడు. వయో భారంతో గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. సమాచారం అందుకున్న బాపట్ల జిల్లా వైఎస్సార్ రైతు విభాగం అధ్యక్షుడు ఈద శ్రీనివాస్‌రెడ్డి, అద్దంకి మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఉప్పు మాగులూరులోని ఆయన గృహంలో రామిరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## 17 నుంచి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం



**కొనకనమిట్ల, నవంబర్ 14, ప్రభాతవార్త**
జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన సర్వే కార్యక్రమం ఈనెల 17నుంచి 31వ తేదీ వరకు జరుగుతుందని వైద్యాధికారి విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి సర్వేకు సంబంధించి ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతి వేళ్ళు కాళ్ళ వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావటం తదితర లక్షణాలు ఉన్నవారిని కుష్టు వ్యాధి గ్రస్తులుగా నమోదు చేయాల్సి ఉంటుందని, నిర్ధారణ కోసం ఉన్నత వైద్యశాలకు పంపాల్సి ఉంటుందని అన్నారు. ఇంటింటా తిరిగి సర్వే నిర్వహించాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో తగ్గకుండా దగ్గు, జలుబు, ఉన్నట్లయితే న్యూమోనియా లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించాలన్నారు. అలాంటి పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి నమోదు చేయలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ ప్రతాపరెడ్డి, సర్వే చేసే విధానం గురించి వివిధ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మస్తానమ్మ, హెచ్‌వీ శ్యామల, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## 48వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం



**వెలిగండ్ల, నవంబర్ 14, ప్రభాతవార్త**
48వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా నెహ్రు జన్మదినం, బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థినీ, విద్యార్థులచే గ్రంధాలయ సందర్శన, పుస్తక పఠనాబి రుచి కలిగేలా ప్రోత్సహిస్తానని ప్రతిజ్ఞ చేయించడమైంది. విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్ పంచడం జరిగింది. తదుపరి కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల, మండల ప్రాథమిక పాఠశాల, సాయి వికాస్ స్కూల్, శ్రీకృష్ణ అప్పర్ ప్రైమర్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులచే స్లోగన్‌లు చెప్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూరిబాగాంధీ ప్రిన్సిపాల్ సుశీల, వివిధ స్కూల్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, గ్రంధపాలకుడు ఆళ్ల భాస్కరరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**- పాఠశాలలో పండుగ వాతావరణం**



**బల్లికురవ, నవంబర్ 14, ప్రభాతవార్త**
తత్వవేత్త రాజనీతజ్ఞుడు, భారతదేశం మెచ్చిన ఉపాధ్యాయుడు, భారతదేశపు రెండవ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే బాలల దినోత్సవం పండుగ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంతటి గొప్ప మేధావి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే ఘనత దక్కటం నేటి తరం ఉపాధ్యాయులందరికి గర్వకారణం అని పలువురు విద్యావేత్తలు కొనియాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో సర్వేపల్లి చిత్రపటాలకు పూలమాల వేసి మిఠాయిలు పంచారు. బల్లికురవ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు మాట్లాడుతూ 1962-67 మధ్య రెండవ రాష్ట్రపతిగా, 1952-62 మధ్య మొదటి ఉప రాష్ట్రపతిగా, ఆయన భాతరదేశానికి సేవలు చేశారన్నారు. ఆయన సేవలకు నిదర్శనంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ట పురస్కారమైన భారతరత్న అవార్డును 1954లో ఇచ్చి భారత ప్రభుత్వం గౌరవించిందన్నారు. 1948 లో విశ్వవిద్యాలయాల కమిషన్ చైర్మన్‌గా, 1949-52 మధ్య కాలంలో యుఎస్ఎస్ఆర్‌లో భారత రాయభారిగా పని చేసి దేశ ప్రతిష్ఠను మరింత ఇనుమడింప చేశారన్నారు. నేటితరం బాలలకు సర్వేపల్లి ఆదర్శప్రాయం అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను పాఠశాల అసిస్టెంట్ అచ్యుత మోహన్, పీఈటీ లింగారావులు పర్యవేక్షించారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**- ఎస్సై మాదవరావు**



**హనుమంతునిపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్సై కే.మాధవరావు అన్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కనిగిరి - వేములపాడు రహదారిలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. ఆయన వెంట స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**హనుమంతునిపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురష్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని ముప్పళ్లపాడు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే.రామ్మోహన్, కే.అరుణ అధ్యక్షతన బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురష్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. అలాగే చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని,ఆటలు,పాటలు,చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను విద్యార్థులకు సూచించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పుగుండూరు పంచాయతీ కార్యదర్శి విధులకు గైర్హాజరు

**నాగులుప్పలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు సచివాలయం-1, 2లను ఎంపీడీవో తేళ్ల రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు ఏ విధమైన ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవ్వడాన్ని గుర్తించడం జరిగింది. విధులు పట్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిస్తూ క్రమశిక్షణ చర్యలకు ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుంది. సిబ్బందికి ఇచ్చిన ఆదేశాలు ఏమనగా.. కరెక్ట్ సమయానికి సిబ్బంది అందరూ బయోమెట్రిక్ అటెండెన్స్ సబ్మిట్ చేయాలి, స్వమిత్వ సర్వే వెక్టరైజేషన్, ఆన్‌లైన్ అప్డేట్ సెంట్ పెర్సెంట్ పూర్తి చేసి 9(2) నోటీసులు ప్రతి ప్రాపర్టీ ఓనర్‌కి అందజేసి ముట్టినట్టు రసీదు తీసుకుని ఒక ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి ఇంకను అభ్యంతరాలు ఉంటే స్వీకరించవలెను. కౌశలం(వర్క్ ఫ్రం హోం), వాట్సప్ డోర్ టూ డోర్, సిటిజన్ ఈకేవైసీ, మాండటరీ బయోమెట్రిక్ అప్డేషన్ ఇంకా పెండింగ్ సర్వేలన్నీ వేగవంతంగా పూర్తి చేయాలి. సర్వే చేసే విషయంలో సిబ్బంది ఎవరికి ఎలాంటి మినహాయింపు లేదు. డిజిటల్ అసిస్టెంట్ ఏపీ సేవా సర్వీసెస్ అమౌంట్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని ఎంపీడీవో తెలియజేశారు.

## రేపు పొదిలిలో గాండ్ల సంఘ కార్తీక వనభోజన మహోత్సవం





**కొనకనమిట్ల, నవంబర్ 14, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలోని గోశాల నందు ఈనెల 16న(ఆదివారం) అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం8గంటలకు గోమాత పూజాకార్యక్రమం, మమాశివ పంచామృతాభిషేకంతో కార్యక్రమం ప్రారంభం అవుతుందనిఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి,వసంతలక్ష్మీ, రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, పలువురు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారు.పూజా కార్యక్రమం అనంతరం సభా కార్యక్రమం జరుగుతుందని తదుపరి కార్తీక వనభోజనం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల సామాజిక వర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు కార్తీక వనభోజనాలు

**బల్లికురవ, నవంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని అంబడిపూడి గ్రామంలో వేంచేసి యున్న పార్వతీ మల్లేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కార్తీక వనభోజనాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అన్న వితరణ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆలయానికి తరలివచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పరీక్షల విభాగాధికారి



**మార్టూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**
మార్టూరు మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విభాగానికి చెందిన కే.శివకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న 2026 మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లోని వసతులను పరిశీలించి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యా యులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్, స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**మార్టూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**
స్థానిక రాయల్ పయనీర్స్, రాయల్ కిడ్స్, రాయల్ ప్రైమరీ, హైస్కూల్ నందు చిల్డ్రన్స్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కిడ్స్ విభాగంలో చిన్నారులు ప్రదర్శించిన విచిత్ర వేషధారణ భాగా ఆకర్షించింది. సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.రవీంద్ర బాబు, పి.స్వప్న, సంస్థ ఇన్‌చార్జి కే.మధుబాబు, హెడ్ మాస్టర్ డీవీ బాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సంస్థ అధినేత పి.రవీంద్రబాబు బహుమతులు అందజేశారు.

## పాఠశాలకు సింటెక్స్ వాట్ ట్యాంకు అందజేసిన రోటరీక్లబ్



**చీరాల, నవంబర్ 14, ప్రభాతవార్త**
చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం, ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నెహ్రు కూరగాయాల మార్కెట్ వద్ద డాక్టర్ ఆబురావు సారథ్యంలో 190 మందికి షుగర్ పరీక్ష చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తదుపరి వాడరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం సింటెక్స్ వాటర్ ట్యాంకు ను అందజేశారు. కార్యక్రమంలో జలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ, ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ బాబురావు, బి.హేమంత్ కమార్, శంకర్‌రెడ్డి, సురేషనఆబు, జీవై ప్రసాద్, డీవీ సురేష్, గుద్దంటి రమేష్, బాల వెంకటేశ్వరరావు, సుభాషిణి, వలివేటి మురళీకృష్ణ, ఎం.శ్రీనివాసరావు, అమరా వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, రామాంజనేయదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ కండక్టర్ మార్పిడి కారణంగా విద్యుత్‌కు అంతరాయం



**వేటపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త**
33/11 కేవీ గంజిపాలెం సబ్ స్టేషన్‌లోని 11కేవీ భావనాఋషిపేట ఫీడర్ నందు విద్యుత్ లైర్లలో కండక్టర్ మార్పిడి కారణంగా నవంబర్ 15వ తేదీ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున ఆ ఫీడర్ పరిధిలోని మూడు రోడ్ల సెంటర్, రామాపురం రోడ్డు, పాపాయిపాలెం రోడ్డు, లక్ష్మీ శ్రీనివాస్ కాలనీ, ప్రజలు సహకరించాల్సిందిగా విద్యుత్ శాఖ ఏఈఈ భాస్కర్ తెలియజేశారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

**- ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**



**సింగరాయకొండ, నవంబర్ 14, ప్రభాతవార్త**
నైతిక విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్రిబోయిన రాంబాబు అన్నారు.మండలంలోని పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోనీ గవదగట్లవారిపాలెం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా విద్యార్థుల చేతుల మీదుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తోలుత విద్యార్థులు పాటలు,నృత్యాలు, క్విజ్, డ్రాయింగ్ తదితరాల్లో పాల్గొని ప్రతిభ చూపారు. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు, వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందడం ముఖ్యమన్నారు. గురువులను గౌరవిస్తూ ఉన్నత లక్ష్యాలకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లాయర్ పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



**సింగరాయకొండ,నవంబర్ 14,ప్రభాతవార్త**
మండల కేంద్రం లోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గులాబీ పూలతో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నెహ్రూ చూపిన విద్యా విలువలు, మానవతా సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని, చిన్నారులు క్రమశిక్షణ, సేవాభావం వంటి గుణాలను అలవర్చుకోవాలని అన్నారు.ప్రధానోపాధ్యాయురాలు సైకం శ్రీవిద్య మాట్లాడుతూ నెహ్రూ మార్గం పిల్లలకు చైతన్యం నింపేదిగా ఉంటుంది అని అన్నారు. వారి త్యాగనిరతి ప్రతి విద్యార్థికి ఆదర్శం అని తెలిపారు.తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థుల నృత్యాలు,పాటలు,నాటికలు ప్రేక్షకులను రంజింపజేశాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలి




**పొన్నలూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**
విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి అలవాట్లు కలిగి ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలని మండల విద్యాశాఖాధికారి ఇ.రవి చంద్రబాబు అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం, బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ తెలిపినట్లు నేటి బాలలే రేపటి పౌరులు యొక్క నినాదాన్ని మనం నిజం చేయాలంటే మంచి క్రమశిక్షణతో చక్కగా చదువుకొని జీవితంలో మంచి పౌరులుగా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచిఅలవాట్లు కలిగి ఉండి ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరారు.ముందుగాఉపాధ్యాయులు,విద్యార్థులు,నెహ్రూచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.యేసురత్నం,పి.రమాదేవి కృష్ణకుమారి, కోటేశ్వరరావు, ఝాన్సీ లక్ష్మి,రాము,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయంపై హర్షం



**దొనకొండ నవంబర్ 14 ప్రభాతవార్త**
బీహార్‌లో జరిగిన ఎలక్షన్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించటంపై జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రోడ్డ వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ కూటమి గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నాయకత్వంలో అధికారంలో ఉందని ఒక సమర్థవంతమైన నాయకుడు దేశ ప్రధానిగా ఉండటంవల్ల దాని ఫలితాలు ఎలా ఉంటాయో ప్రజలందరికీ తెలిసిందని దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, దేశ భద్రత విషయంలో ఆపరేషన్ సింధూర లాంటి కార్యక్రమాలు చేయడంలో గాని, అభివృద్ధి విషయంలో స్వాతంత్రానంతరం ఇప్పటికీ రైలు చూడని ఎన్నో రాష్ట్రాలకు రైల్వే సౌకర్యం కల్పించిన ఘనత ఎన్డీఏ కూటమి దని, మరి అదే విధంగా భారత్ మాల లో భాగంగా హైవేలు నిర్మించడం, పేద మధ్యతరగతి ప్రజల కోసం జీఎస్టీని సవరించటం, వందే భారత్ లాంటి రైళ్లు తీసుకురావటం, మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియ అనే నినాదంతో దేశం అభివృద్ధి పదంలోకి తీసుకెళ్లటం మూలంగానే ఇవాళ మరోసారి బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**దొనకొండ నవంబర్ 14 ప్రభాతవార్త**
జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ శుభాకాంక్షలు. రేపటి తరాన్ని అన్నివిధాలా శక్తివంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడం కోసం... వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. బాలలకు చదువు చెప్పిస్తే అది వారి పరిపూర్ణ వికాసానికి దోహదం చేస్తుంది. అందుకే తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలందర్నీ బడికి పంపించేలా ప్రోత్సహిస్తున్నాము. మధ్యాహ్న భోజన పథకంలో సైతం పిల్లలకు ఇష్టమైన మెనూ ఉండేలా చూస్తున్నాం. అలాగే పిల్ల లపథకాలకు స్ఫూర్తి ప్రదాతల పేర్లు పెట్టాం. ప్రభుత్వ ఆశయాన్ని అర్థం చేసుకుని బాలలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ మరోసారి చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఎన్సీసీ క్యాడెట్స్




**వేటపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త**
చీరాల 23(ఏ) బెటాలియన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ ప్రతిపాటి ఆదేశాల మేరకు శుక్రవారం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సీసీ ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్సీసీ క్యాడెట్స్ స్వచ్ఛంద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాడెట్స్ పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన స్థానిక పందిళ్ళపల్లి వైద్యాధికారి ఆదిత్య క్యాడెట్స్‌కు పరిశుభ్రత- ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల, నవంబర్ 18, ప్రభాతవార్త**
చీరాల మండలం గవినివారిపాలెం గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ భాస్కరరావు, రీజనల్ హెడ్ డీజీఎం ఒంగోలు రవికుమార్, రీజనల్ హెడ్ రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాగాల శ్రీనివాస్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, గవిని వారిపాలెం టీడీపీ గ్రామ అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు



**వేటపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త**
నవంబర్ 12,13వ తేదీల్లో బాపట్ల జిల్లా క్రీడా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగులకు సివిల్ సర్వీసెస్ గేమ్స్ నిర్వమించారు. ఈ పోటీల్లో వేటపాలెం స్థానిక బాలికోన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అత్తులూరి వెంకట సుబ్బారావు, చదరంగంలో వ్యాయామ ఉపాధ్యాయులు జరుబుల శ్రావణి కబడ్డీ, వాలీబాల్ లలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు విజయవాడ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించారు. జాతీయ స్థాయి సెలక్షన్‌లలో పాల్గొంటారని నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలలో ప్రిన్సిపాల్ సరోజిని తెలిపారు. ముందుగా నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

7_7.qxd 11/14/2025 11:27 PM Page 1



# చిన్నకండ్లేరు చెరువుకు గండి

- తిరిగి చూడని అధికారులు జరగని మరమ్మత్తులు
- ముందస్తు జాగ్రత్తలు లేక లీకేజీలకు దారితీస్తున్న అంటూ రైతులు ఆందోళన
- అధికారులు ఇదే నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని రైతులు డిమాండ్




**పుల్లలచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పుల్లలచెరువు పరిధిలోని చిన్నకండ్లేరు చెరువులో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో లీకేజీ సంభవించి నీరు వృధాగా అవుతున్న విషయం స్థానిక రైతులను తీవ్రంగా కలవరపెడుతోంది. చెరువు నీరు పొలాలకు చేరకముందే లీక్, ఊటలు దిందిన్తూ వృధా అవుతుండడంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిన్న కండ్లేరు చెరువును పరిశీలించిన పుల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు(టీ5) సాధన సమితి సభ్యులు, రైతు సంఘం నాయకులు జీవీ గురునాథం, కే.జానకి రఘు, కోటిరెడ్డి మాట్లాడుతూ మన ప్రకాశం జిల్లాలోని కంభం చెరువు తర్వాత రెండవ అతి పెద్ద చెరువు చిన్న కండ్లేరు చెరువు అని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువు నిండుకుండలాగా ఉందని, కానీ చెరువుకి రెండు కెనాల్ ఉన్నాయి. లెఫ్ట్ కెనాల్ నుంచి నీరు వృధాగా వెళ్తుందని వారన్నారు. ఈ లెఫ్ట్ కెనాల్ నుంచి వాటర్ బయటకు వెళ్లకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో ఇదే విధంగా నీరు వృధాగా వెళ్తుంటే తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేశారని వారు అన్నారు. ఈసారి తూతూ మంత్రంగా కాకుండా శాశ్వత పరిష్కారంగా పనులు చేపట్టాలని అధికారులను కోరారు. చెరువు కట్టకు ఇరువైపులా ముల్లకంపచెట్లు, జంగిల్‌తో నిండి ఉందని వాటిని తొలగించిన పాపాన పోలేదన్నారు. గత వారం నుండి చెరువు కట్ట దిగువ భాగంలో ఉన్న లెఫ్ట్ కెనాల్ నుంచి భారీగా నీరు చెరువు కట్ట అంతర్భాగంలో గండి పడిందని, ఈ విషయం సంబంధిత నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. చెరువు ఆయకట్టు కింద ఇప్పటికే వరి, మిరప, మొక్కజొన్న, వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. చెరువులో ఉన్న నీరు ఇలా వృధాగా అయితే రబీ పంటల సాగు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదురవుతోంది. చెరువు పునరుద్ధరణకు ప్రతి సారి హామీలు ఇస్తారు కానీ ఆచరణలోకి రాకుండా పోతుందని తెలిపారు. చిన్న కండ్లేరు చెరువులో నీరు ఉన్నట్టుండితే దాదాపు ఉమ్మడివరం, గారపెంట, చెన్నపాలెం, అక్కపాలెం, శతకోడు, తెల్లగట్ల, వివిధ గ్రామాలకు భూగర్భ జలాలు పెరిగి నీటికి కొరత లేకుండా వ్యవసాయం సాగు చేసుకునే పరిస్థితి నెలకొంటుంది. కావున చెరువు కట్ట మరమ్మత్తు పనులు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. చేయకపోతే రైతులను సమీకరించుకుని ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

# కాసు ట్రస్టు సేవలు అభినందనీయం



**కొనకనమిట్ల, నవంబర్ 14, ప్రభాతవార్త**
కాసు చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ట్రస్టు చైర్మన్(ఎన్నారై) కాసు వెంకటేశ్వరరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని గొట్లగట్టు జడ్పీ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అన్నారు. పాఠశాలకు అవసరమైన కంప్యూటర్ బెల్ ను కాసు ఇటీవల అందించగా శుక్రవారం బెల్ ను పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని, అభివృద్ధికి కృషి చేస్తున్న దాతల దాతృత్వంతో విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ట్రస్టు కో ఆర్డినేటర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాసు ట్రస్టు ద్వారా గతంలో గొట్లగట్టు కేజీబీవీ, మర్రిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ముందు ముందు ట్రస్టు ద్వారా విద్య, వైద్యంపై కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కు 20 అర్జీలు




**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన ప్రజా దర్బార్‌కు సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 20 అర్జీలు దాఖలు అయ్యాయి. ప్రజలు తమ తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వివరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి వాటిని పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ అర్జీ దారులకు తెలియజేశారు. సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని టీడీపీ నాయకులు, గ్రామస్తులు ఈ ప్రజాదర్బార్‌లో పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని నెహ్రూను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
విద్యార్థులు ముఖ్యంగా మాజీ ప్రధాని వాజా నెహ్రూను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర్ కోరారు. సంతనూతలపాడు మండలం మంగమూరు హైస్కూల్లో శుక్రవారం నాడు జరిగిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈకార్యక్రమానికి హైస్కూల్ హెచ్ఎం టి.బిక్షాలురెడ్డి అధ్యక్షత వహించారు. నెహ్రూ తన పంచశీల సూత్రాలతో ప్రపంచ ప్రజల మనసులను గెలుచుకున్నారని, పంచవర్ష ప్రణాళికలతో దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహనీయులు భారత మాజీ ప్రధాని నెహ్రూ అని సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి తనప్రసంగంలో పేర్కొన్నారు. బాలలదినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 18 మంది బాధితులకు రూ.7,22,450 లను ఎమ్మెల్యే విజయ్ కుమార్ సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ




**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని 18 మంది బాధితులకు 7లక్షల 22 వేల 450 రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను శుక్రవారం నాడు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, టీడీపీ నాయకులు మద్దిరాల సుబ్బారావు, మార్పుడి అంజయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం వ్యాధిపై బాలికలకు అవగాహన



**రాచర్ల, నవంబరు 14, ప్రభాతవార్త**
ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా రాచర్ల కస్తూర్బా గాంధీబాలికల విద్యాలయంలో బాలికలకు మధుమేహం వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ కమ్యూనిటీ అధికారి ఎన్ రామాంజనేయులు మాట్లాడుతూ మధుమేహం రాకుండా బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.వ్యాధి రెండురకాలుగా ఉంటుందనిఏ రకం వ్యాధి అయిన నివారణకు మందులున్నాయన్నారు. వ్యాధి గురించి అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి డి మాలకొండమ్మ, ఎంపీహెచ్ఈఓ వై రంగనాయకులు, ఎంపీహెచ్ఎస్ ఎం ప్రసాద్, హెచ్‌వి వీరాకుమారి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని నెహ్రూకు ఘన నివాళులు



**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
సంతనూతలపాడు శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే.అనంతయ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులచే వారోత్సవాలపై ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించి స్వీట్స్ పంపిణీ చేశారు.విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంధపాలకులు కే.సత్యనారాయణ దీనిని పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు ఇమ్మానియేలు, దత్తాత్రేయ, మోష్య భాష, నవీన్ ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహారించారు. ఈ పోటీల్లో 6,7,8,9,10 తరగతులకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
భారతదేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు హైస్కూల్లో శుక్రవారం నాడు విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ఎంఈఓ డి.వెంకారెడ్డి, హైస్కూల్ హెచ్ఎం ఎం.ప్రమోద బహుమతులను పంపిణీ చేశారు. మొదట నెహ్రూ చిత్రపటానికివీరు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభ్యున్నతకు మాజీ ప్రధాని నెహ్రూ చేసిన సేవలను ఎంఈఓ వెంకారెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో సి ఎం సహాయనిధి చెక్కుల పంపిణి



**మార్కాపురంరూరల్, నవంబర్ 14,ప్రభాతవార్త**
మార్కాపురం మండలంలోని పలువురు అర్హులైన కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.6,52,794 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడి దరికి చేరేటట్లు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గోలమారు లక్ష్మీ సాయి కల్పన (భూపతిపల్లి)-రూ.28,000, పోలిశెట్టి అల్లూరయ్య (చింతగుంట)-రూ.81,584,గోన నారాయణరెడ్డి (దరిమడుగు) -రూ.40,78, కొప్పుల చెంచిరెడ్డి (మాలపాటిపల్లి)-రూ.88,400,గోమసానిగాలయ్య (మాల్యవంతునిపాడు) - రూ.25,166,జానపాటి గాలయ్య (తిప్పాయపాలెం) - రూ.1,52,186, పంబ శ్రీనివాసులు (వేములకోట) - రూ.47,724,బత్తుల కాశమ్మ (దరిమడుగు) - రూ.1,10,000, పానుగంటి వెంకట సత్యకుమారి (గజ్జలకొండ) - రూ.30,028, తాటి సావిత్రి (తిప్పాయపాలెం) - రూ.25,000, మారాత్తు ఓలమ్మ (పెద్ద యాచవరం) - రూ.23,920ల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ బీహార్‌లో డబుల్ సెంచరీ

- మార్కాపురంలో బీజేపీ కార్యకర్తల ఉత్సాహం



**మార్కాపురం, నవంబరు 14,ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా మార్కాపురం పట్నంలోని దోర్నాల బస్టాండ్ వద్ద బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ 200కి పైగా స్థానాలు సాధించి ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. సీనియర్ నాయకుడు బిజెపి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ నారాయణ, ఎర్రగొండపాలెం-మార్కాపురం- దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి తంగిరాల అశోక్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ,బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ డబుల్ సెంచరీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలనుంచి విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి. బీహార్ ఫలితాలు దీనికి నిదర్శనం. ఇదే ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్లో కూడా బీజేపీని బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రజలు ముందుకు రావాలని అన్నారు.విజయోత్సవాల్లో భాగంగా నేతలు టపాసులు పేల్చి, కార్యకర్తలకు స్వీట్లు పంచారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, సరోజిని, కడియం రామయ్య, ప్రవీణ్, సతీష్, మద్దెల లక్ష్మీదేవి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**త్రిపురాంతకం, నవంబర్ 14,ప్రభాతావార్త**
మండలంలోని స్థానిక గ్రంధాలయం నందు శుక్రవారం గ్రంథపాలకులు జి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి జి. రాజ్ కుమార్, మండల విద్యాధికారి కె తులసి మల్లికార్జున నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కస్తూరిభా ప్రిన్సిపాల్ మధుమతి,ప్రముఖ సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల నాసరయ్య, బాల విహార్ పాఠశాల ఉపాధ్యాయులు, బి. అనిల్, కెనడి పాఠశాల ఉపాధ్యాయిని పి సుధా రాణి తదితరులు పాల్గొని గ్రంధాలయ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మొదటి రోజులో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులనుండి అపూర్వ స్పందన లభించింది. విద్యార్థిని విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మార్కాపురంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు

- రాక్సీ డాగ్‌తో భద్రత కట్టుదిట్టం
- బస్టాండ్, రైల్వేస్టేషన్, దేవాలయాల వద్ద ప్రయాణికుల బ్యాగులు, పరిసర ప్రాంతాలపై విస్తృత తనిఖీలు
- అనుమానాస్పద వ్యక్తుల వివరాల పరిశీలన - అసాంఘిక కార్యకలాపాలపై కఠిన హెచ్చరికలు



**మార్కాపురం, నవంబరు 14,ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ డివిజన్‌లో రాక్సీ పోలీసు డాగ్ సాయంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, కంభం బస్టాండ్ సెంటర్, దోర్నాల బస్టాండ్ సెంటర్‌తో పాటు చెన్నకేశవ స్వామి ఆలయం, పి ఎస్ కాలనీ పరిసర ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేయడంతో పాటు అనుమానం వచ్చిన వారి బ్యాగులను ఓపెన్ చేయించి పరిశీలించారు.అదే విధంగా, అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణికుల ఆధార్ కార్డులపై ఉన్న చిరునామాలను ధృవీకరించి వివరాలు సేకరించారు. బస్టాండ్ బయట గుమికూడిన యువకులను అక్కడి నుంచి పంపివేశారు. బస్టాండ్‌లో ఉన్న పార్సిల్ సర్వీస్ సెంటర్‌ను కూడా తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా వచ్చే పార్సిళ్లను స్వీకరించవద్దని, అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. చెన్నకేశవ స్వామి ఆలయం పరిసర ప్రాంతాలు, మార్కెట్ సెంటర్‌లో కూడా రాక్సీ డాగ్‌తో శోధనలు నిర్వహించారు. దేవాలయాల దగ్గర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. ప్రజలతో మాట్లాడి భద్రతపై అవగాహన కల్పించారు. మార్కాపురం ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో మార్కాపురం సి ఐ సుబ్బారావు, రూరల్ ఎస్సై అంకమ్మరావు, డాగ్ హ్యాండ్లర్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విష్ణుమూర్తి, లక్ష్మీదేవిల కళ్యాణ మహోత్సవ వేడుకలు




**సంతనూతలపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మన్నంవారిపాలెం గ్రామంలో శుక్రవారం నాడు రావిచెట్టు, వేప చెట్టు ప్రాంగణంలో ఘనంగా విష్ణుమూర్తి, లక్ష్మీదేవిల కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గణపతి హోమం సుదర్శన్ హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ పూజల్లో ఎండ్లూరు గ్రామ మాజీ టీడీపీ అధ్యక్షులు జిల్లెలమూడి లక్ష్మీనారాయణ, అరుణ కుమారి దంపతులు, మాజీ ఎంపీటీసీ గుర్రం కృష్ణారావు, వీరమ్మ దంపతులు కూర్చున్నారు. వేద పండితులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో దివి వెంకట తిరుమల ప్రసాద్, పరాంకుశం నరసింహచార్యులు, పి.పవన్ చక్రవర్తి, రాధాకృష్ణలు విష్ణుమూర్తి, లక్ష్మీదేవిల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, పలువురు వీఆర్వోలు, గ్రామస్తులు, పలు కేంద్రాల నుంచి మహిళలు, తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను టీడీపీ నాయకులు జిల్లెలమూడి లక్ష్మీనారాయణ, గుర్రం కృష్ణారావు, మన్నంవారిపాలెం రావిచెట్టు, వేప చెట్టు కమిటీ బృందం పర్యవేక్షించారు. ఎండ్లూరు గ్రామ పంచాయతీ మన్నంవారిపాలెం గ్రామంలో విష్ణుమూర్తి, లక్ష్మీదేవిల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఒక పండుగ వాతావరణంలో జరిగాయి. రావిచెట్టు, వేప చెట్టులకు 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు.

# జార్జ్ ఫార్మసిలో వై 25 బ్యాచ్ విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమం



**మార్కాపురం, నవంబరు 14, ప్రభాతవార్త**
డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో వై 25 బ్యాచ్‌కు చెందిన కొత్త విద్యార్థుల కోసం ఇండక్షన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ప్రసన్న కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ, ఒంగోలు పరీక్ష నియంత్రకులు డాక్టర్. జి. సోమశేఖర హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. అదేవిధంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్. జి సోమశేఖర మాట్లాడుతూ, ఫార్మసీ రంగం భవిష్యత్‌లో అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోనుంది. వై 25 బ్యాచ్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. పరిశోధన, నైతికత, సేవాభావం మీ వృత్తి విజయానికి బలమైన పునాది కావాలి. అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకునే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోండని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో జరుగుతున్న భారీ మార్పులకు అనుగుణంగా కళాశాల లో బోధన, శిక్షణా విధానాలు ఆధునికతను సంతరించుకుంటున్నాయి. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా విశ్లేషణ, ఆవిష్కరణ, ప్రాక్టికల్ నైపుణ్యాల పెంపొందింపుకు కళాశాల కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మా 25వ బ్యాచ్‌ను స్వాగతిస్తున్నందుకు గర్విస్తున్నాం. ఇది మా సిల్వర్ జూబిలీ బ్యాచ్ కావడం ప్రత్యేకత. విద్య, పరిశోధన, వ్యక్తిత్వ వికాసం, ప్లేస్‌మెంట్స్ వంటి అన్ని రంగాల్లో విద్యార్థులను ముందుకు తీసుకెళ్లేందుకు మా బృందం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ వై సునీత, సిఓఈ డాక్టర్ కే అశోక్ బాబు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ సయ్యద్ ముజీబ్, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



**మార్కాపురం, నవంబర్ 14, ప్రభాతవార్త**
మార్కాపురం పురపాలక సంఘ పరిధిలోని నాగులవరం రోడ్డులో ఉన్న రాజ్యలక్ష్మి కాలనీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు. పరిశీలనలో భాగంగా వసతి గృహంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ముఖ్యంగా విద్యార్థులు వినియోగిస్తున్న త్రాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. నీటి నాణ్యతను పరీక్షించే విధానం, టెస్ట్ రిజల్ట్ ఎలా నమోదు చేయాలి వంటి విషయాలను విద్యార్థుల, ఉపాధ్యాయుల సమక్షంలో కమిషనర్ స్వయంగా ప్రదర్శించారు. ప్రతిరోజూ నీటి పరీక్షలు నిర్వహించి రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నాణ్యత, వసతి గృహ సౌకర్యాలపై ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే వార్డ్ శానిటేషన్, వార్డ్ ఎమినిటీ, వార్డ్ హెల్త్ సెక్రటరీలకుతెలియజేయాలని అన్నారు. ప్రతి అంతస్తులో డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలని, వంటశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వసతి గృహ పరిధిలో ఉన్న ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోతే వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవాలని, త్రాగునీటి విషయంల్లో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంలో స్కూల్లోని ఎస్‌పిఎల్, సిపిఎల్ ప్రతినిధులకు సానిటేషన్, నీటి నాణ్యత మరియు ఆహార నాణ్యతపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టి మిగతా విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతలను కమిషనర్ వివరించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ శ్రీమతి సుభాషిణి, వార్డ్ ఎమినిటీ సెక్రటరీ డి త్రిమూర్తి నాయక్ పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లను ఈరోజు విభాగాల వారీగా వార్డ్ శానిటేషన్, ఎమినిటీ, హెల్త్ సెక్రటరీలు పరిశీలించి త్రాగునీరు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై రోజువారీ రిపోర్టు సమర్పించాలని తమకు ఆదేశాలు జారీ చేశామని కమిషనర్ తెలిపారు.

# ప్రజల కోసం ప్రజా దర్బార్ నిర్వహించిన గూడూరి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం, నవంబరు 14, ప్రభాతవార్త**
గూడూరి ఎరిక్షన్ బాబు నియోజకవర్గ ప్రజల కోసం ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజక వర్గంలోని పలుమండలాలలో ప్రజాదర్బార్ కార్యాక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. నియోజకవర్గంలో ఇలా ప్రతిసారి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తునే ఉన్నారు. ఈసారి తనకు అందుబాటులో ఉన్న అధికారుల సమన్వయంతో నేరుగా వారితో కలిసి వినూత్నంగా పార్టీ కార్యాలయంలోనే ప్రజాదర్బారు ఏర్పాటు చేశారు. ప్రజాదర్బారుకు కదలివచ్చిన స్థానిక ప్రజలను, పార్టీ కుటుంబాలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికి నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలను ఎత్తుకొని అహర్నిషలు నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యాక్రమాల నిర్వహణకు పాటు పడుతున్నారు. ప్రజాసమస్యలపట్ల పరిష్కారం కోసం ప్రజాదర్బారులు నిర్వహిస్తున్నారు. అటు ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ఇటు పార్టీ కార్యాక్రమాలను నిర్వహిస్తూ ఇప్పుడు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రజాదర్బారులో మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసరావు, యర్రగొండపాలెం పంచాయితీ కార్యాదర్శి పోట్ల రామసుబ్బయ్యలు పాల్గొని శాఖపరమైన అర్జీలను ఎరిక్షన్ బాబు ద్వారా చాలా వరకు అక్కడికి అక్కడే పరిష్కారం చేశారు. పక్షవాతంతో నడవను చేతకాక ట్రైసైకిల్ కోసం ఎన్నో ఏళ్ళుగా కార్యాలయాల చుట్టు తిరుగుతున్న ముస్లీం మైనార్టీకి చెందిన వ్యక్తికి ట్రై సైకిల్ అందించారు. ఈ కార్యాక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లిఖార్జున, జిల్లా తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనివాస్, కాపు నాయకులు తోటా మహేశ్ నాయుడు, పుల్లలచెరువు పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు, పుల్లలచెరువు నాయకులు శెనగ నారయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**మార్కాపురం, నవంబరు 14, ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురంలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి, ఏ 1 గ్లోబల్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మామిళ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ షంషీర్ అలీ బేగ్ విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును మెరుగుపరచాలని సూచించారు. విద్య అనేది జీవితానికి పునాది అని, దానికి కృషి, క్రమశిక్షణ, పట్టుదల అవసరమని ఆయన విద్యార్థులకు సందేశం ఇచ్చారు. డివిజన్ ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చదువు ద్వారా విద్యార్థులు తమకే కాక సమాజానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావచ్చని చెప్పారు. పాఠశాలలో లభ్యమయ్యే వనరులను సద్వినియోగం చేసుకోవాలని, తమ ప్రతిభను వెలికితీయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలునిర్వహించగా, వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖోలో ప్రకాశం జిల్లా బాలికల హ్యాట్రిక్ విజయం

## - ఎంఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులే విజేతల బృందం

**కనిగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త**



విజయనగరంలోని విజ్జి స్టేడియంలో ఈ నెల 8 నుండి 10వరకు నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి అండర్-19 ఖోఖో పోటీల్లో ప్రకాశం జిల్లా బాలికలు అద్భుత ప్రతిభ కనవరిచారు. వరుసగా మూడో సారి విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి క్రీడల్లో తమ ఆధిపత్యాన్ని చాటారు. లీడ్ దశలో నెల్లూరు, గుంటూరు జట్లపై గెలుపొందిన ప్రకాశం జిల్లా జట్టు, క్వార్టర్ ఫైనల్లో కృష్ణాజిల్లాపై 12-02, సెమీ ఫైనల్లో చిత్తూరు జిల్లాపై 09-02, ఫైనల్లో విజయనగరం జట్టుపై 10-03 తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది.

**ఎంఎస్ఆర్ కళాశాల విద్యార్థులే విజేతలు :**

ఈ విజేతల జట్టులోని 12 మంది సభ్యులంతా కనిగిరిలోని ఎంఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులే కావడం గర్వకారణంగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మార్గదర్శకత్వంలో, కోచ్ భవనం కాశీ విశ్వనాథరెడ్డి పర్యవేక్షనలో జట్టు విజయపథంలో దూసుకెళ్లింది.

**ఎమ్మెల్యే అభినందనలు :**

విజేతల విజయోత్సవం సందర్భంగా గురువారం జరిగిన అభినందన సభలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అలాగే ప్రకాశం జిల్లా ఖోఖో సంఘం చీఫ్ ప్యాట్రన్‌గా పాల్గొని క్రీడాకారిణులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ బాలికల ప్రతిభ జిల్లా గర్వకారణమని, క్రీడా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దద్దాలకి అండగా ఉంటా - జగన్ భరోసా

**కనిగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కనిగిరి నియోజకవర్గంలోని పార్టీ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాలపై సమగ్రంగా చర్చించారు. దద్దాల నారాయణ యాదవ్ నేతృత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ, ప్రజా ఉద్యమ ర్యాలీ విజయవంతంపై జగన్ అభినందనలు తెలిపారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ఆ మోసాలను గ్రామ స్థాయిలో ఎండగట్టాలని జగన్ సూచించినట్లు దద్దాల తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నువ్వు చేస్తున్న కృషి ప్రశంసనీయం. నీకు నేను అన్ని విధాలుగా అండగా ఉంటాను అని భరోసా ఇచ్చినట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో పార్టీ పునరుద్ధరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తాం. ప్రజా ఉద్యమాల ద్వారా కూటమి వైఫల్యాలను బహిర్గతం చేస్తాం అని పేర్కొన్నారు.

# కనిగిరి గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు

**కనిగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త**



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవాన్ని కనిగిరి గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మార్వో ఎన్.జయలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. నెహ్రూ జయంతి సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మార్వో జయలక్ష్మీ మాట్లాడుతూ భారతతొలి ప్రధానమంత్రి నెహ్రూ దేశ అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. పిల్లలతో గడిపిన సమయాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూసిన నేత నెహ్రూ పుట్టిన రోజునే బాలల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఆమె గ్రంథాలయంలోని పుస్తక విభాగాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు షేక్ గయాజ్ భాష మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులు. బాలల హక్కులు, వారి స్వేచ్ఛ పట్ల నెహ్రూ చూపిన దృక్పథం శాశ్వత ప్రేరణ అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా రెహ్మాన్, రీటా ఫయాజ్, మస్తాన్‌బాబు, అఖిల్ షరీఫ్, వలి, బడేభాయ్, ఖాదర్ ఖాన్, ఉపాధాయయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచి పెట్టారు.

## వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం విస్తృత స్థాయిల సమావేశంలో పాల్గొన్న దద్దాల

**కనిగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఒంగోలు వెస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఎస్సీ విభాగం విస్తృత స్థాయిసమావేశంలో కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. సమావేశంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి శాసనసభ్యుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కే.ఆదెన్న, ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు మాదిగ, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ విభాగానికి సంబంధించిన అంశాలు, ఉద్యమాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి విషయాలు చర్చలోకి వచ్చాయి.

# అరబిక్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

## నిర్వహించిన హాజీ గౌస్, నాయబ్ రసూల్

**పామూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



పామూరులోని ఇరువురు రోడ్డులోని అరబిక్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పామూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్‌హాజీ గౌస్, కోడిగుంపల నాయబ్ రసూల్, అరబిక్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హాజీ గౌస్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా మెలగాలని గురువులు అభ్యసించిన విద్యాబుద్ధులతో అవలంభించుకుని దేశం గౌరవపడేలా మంచి నడవడికతో మిస్సైల్ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్‌ని ఆదర్శంగా తీసుకుని మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హాజీ గౌస్, కోడిగుంపల నాయబ్ రసూల్, సలాం, షేక్ ఖాజా మొహిద్దీన్, పఠాన్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న యారవ రమా శ్రీనివాసులు

**పామూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**



పామూరు మండలంలోని వెస్టికట్టకిందపల్లి గ్రామంలో శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యారవ రమా శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, గురువులు అభ్యసించే విద్యాబుద్ధులు అవలంభించుకుని మంచి నడవడికతో మెలగాలని దేశం గర్వపడేలా మీరు ఎదగాలని చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యతోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభావంతులుగా ఎదగాలని తల్లిదండ్రులు ఆశలు నిరాశ చేయకుండా మన దేశ ప్రథమ పౌరుడు 11వ రాష్ట్రపతి మిస్సైల్ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని దేశం గర్వించే విధంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ క్యాక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇమామ్‌లు గౌరవ వేతనంకై విడుదల

**అద్దంకి, నవంబర్ 14, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్‌లు, మోజన్‌ల గౌరవ వేతనాల బకాయిల చెల్లింపుల కోసం 90 కోట్లు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మణికేశ్వరం గ్రామంలో మసీదు వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇమామ్‌ల నెలవారీ గౌరవ వేతనం 10వేలు, మోజన్‌ల వేతనం 5వేలుగా ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్‌కి వీరు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి,అజ్మతుల్లా,ముస్తఫా, రహీం,బాజీ, మస్తాన్ వలి, జుట్టు, తదితరులు పాల్గొన్నారు.

# మండల తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**జె.పంగులూరు, నవంబర్ 14, ప్రభతవార్త**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్య ,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు,విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనలతో నూతనంగా ఎన్నుకోబడిన పంగులూరు మండల గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముప్పవరం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావు రమేష్‌బాబు ఆధ్వర్యంలో పరిశీలకుడు పఠాన్ ఖాన్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చవలసిన బాధ్యత నాయకులు, ఎన్నుకోబడిన వారిపై ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతల సహదేవుడు, బాలిన రామసుబ్బారావు, పలు గ్రామాల సొసైటీ అధ్యక్షులు, అల్లమనేని స్వామి, కె. ఆదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, పోతిన ప్రసాదు, పెంట్యాల వెంకటేశ్వర్లు, జగన్మోహన్, కాటా అంజయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అందిపల్లి యోహాను, కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేకర్, ఓబుల్ రెడ్డి, సింగర్ పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు

**అద్దంకి నవంబర్ 14, ప్రభతవార్త**



రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో మండల ఎంఆర్సిలో టీచర్ కోటేశ్వరరావు దంపతులకు సంతానం కలిగినందున వారి సౌజన్యంతో చిల్డ్రన్స్ డే మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆటలు పాటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు అతిథులకు విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ చాచా నెహ్రూకి పిల్లలంటే ఇష్టం, ఎక్కువసేపు పిల్లలుతో గడిపేవారు. మంచి దార్శనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన మండల విద్యాశాఖ అధికారి కాలిషావలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, మండల సిబ్బంది సిఆర్‌ఎంటిలు ,రోటరీ సభ్యులు,ఉపాధ్యాయులు ఉపాధ్యాయనిలు, విద్యార్థులు,రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు,సెక్రటరీ అళహరిహరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అద్దంకిలో ప్రారంభం

**అద్దంకి నవంబర్ 14, ప్రభతవార్త**



అద్దంకిలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అద్దంకి గ్రంథాలయంలో ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా బాలబాలికలచే జాతీయ జెండా ఆవిష్కరణ, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించినారు. గ్రంథాలయ శాఖ అధికారిని వసుంధర దేవి మాట్లాడుతూ పుస్తక పఠనం, మీ అభిరుచి అయితే మీ లక్ష్యం మీ చేతుల్లో ఉంటుందని అన్నారు. అద్దంకి ప్రకాశం జూనియర్ కాలేజీ తెలుగు లెక్చరర్ డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కత్తికంటే కలం గొప్పదని పుస్తక పఠన శక్తి ప్రపంచాన్ని జయిస్తుందని అన్నారు. అద్దంకి ప్రకాశం జూనియర్ కాలేజీ బాలబాలికలు, ఎంపీపీ స్కూల్ కాకాని పాలెం బాల బాలికలకు క్విజ్ పోటీ ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేసినారు. బెల్ అండ్ బెనెట్ స్కూల్ పిల్లల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమోళి, గాడేపల్లి దివాకర్ దత్తు,డాక్టర్ ఆనందు, కే బుజ్జి బాబు,సుగుణ రావు, బీడీసీఎల్ బి రమేష్ గాంధీ,వీఎస్ శశిధర్, టీచర్ శ్రీనివాసరావు,ఎం రాజు, మంద చిన సుబ్బారావు, బి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

# డయాబిటిస్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**జె.పంగులూరు, నవంబర్ 14, ప్రభతవార్త**



వరల్డ్ డయాబెటిస్ డే సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన డయాబెటిస్ అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ ఈ సందర్భంగా డాక్టర్ శివ చెన్నయ్య మాట్లాడుతూ వెల్‌నెస్ కార్యాక్రమాలు మరియు డయాబెటిస్‌పై వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. డయాబెటిస్ అంటే ఏమిటి, డయాబెటిస్ ఎందుకు వస్తుంది, డయాబెటిస్ వచ్చినప్పుడు ఏమవుతుంది, డయాబెటిస్‌ని ఎలా నివారించాలి ప్రతిరోజూ వ్యాయామం చేయాలి - కనీసం 30 నిమిషాలైనా ఆడాఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి - పండ్లు, కూరగాయలు, తక్కువ నూనె ఉన్న వంటలు. జంక్ ఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్ తగ్గించాలి. బాగా నిద్రపోవాలి. పరీక్షలు చేయించుకోవాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, హెల్త్ విశిష్ట భానుమతి,ఏఎన్ఎంఎస్,ఆశావర్కర్లు ఉపాధ్యాయినీఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చోడ పద్మ 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం

### - పంగులూరు మండల సంఘం అధ్యక్షుడు మచ్చ వెంకటేశ్వర్లు

**జె పంగులూరు, నవంబర్ 14, ప్రభతవార్త**



తల్లిదండ్రులను కోల్పోయిన చోడ పద్మ యోగ క్షేమాలు తెలుసుకొన్న పంగులూరు మండల సంఘం అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 5వేలు రూపాయలు ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. పంగులూరు మండలం రేణింగవరం గ్రామ వాస్తవ్యులు చోడ వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా భార్య గతంలోని మరణించారు. వీరికి ముగ్గురు కుమార్తెలు. చిన్న కుమార్తె చూడ పద్మ భర్తతో వివాదాల కారణంగా ఇక్కడే ఉంటూ వృద్ధాప్యంలో ఉన్నతండ్రి చూసుకుంటూ పొలం పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఈ మధ్యకాలంలో వెంకటేశ్వర్లు మరణించారు. తల్లిని, తండ్రిని కోల్పోయి ఒంటరిగా జీవనం కొనసాగిస్తున్న చోడ పద్మను యోగక్షేమాలు తెలుసుకొని మండల సంఘ కార్యవర్గం సంఘ అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈరోజు వారికి 5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళపాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి నాగేంద్రప్రసాద్, సంఘ సభ్యులు, మరియు స్థానిక విశ్వబ్రాహ్మణ పెద్దలు టి శ్రీనివాసరావు, బొగ్గవరపు శ్రీనివాసులు, నందిగామ వాసు బాబు పత కమూరి ప్రసన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

## బోమ్మనంపాడు పాఠశాలలో బాలల దినోత్సవం

**అద్దంకి నవంబర్ 14, ప్రభతవార్త**



మండలంలోని బోమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ పుట్టినరోజు బాలల దినోత్సవంగా పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస మూర్తి, పలువురు ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.

# విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు

**హనుమంతునిపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త**

హనుమంతునిపాడు మండలంలోని విద్యుత్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు విజిలెన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టి.హైమావతి, కనిగిరి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది 27 బృందాలుగా ఏర్పడి 1199 సర్వీసులను తనిఖీ చేశారు. 13 సర్వీసుల నుంచి రూ.1,54,500 అపరాద రుసుమ వసూళ్ళు చేసినట్లు కనిగిరి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్ తెలిపారు. వీటిలో అదనపు లోడు వాడుతున్న 8 మంది నుంచి రూ.1,50,000 అలాగే 5 సర్వీసులలో విద్యుత్ చౌర్యం గుర్తించి రూ.4500 జరిమాన విధించారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏడీ వైఈఈ పి.సునీల్ కుమార్, డీవీ కృష్ణ, హనుమంతునిపాడు ఏఈ వి.మణికంఠ, డివిజన్లో ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయస్వామి రాతి ముఖమండపానికి విరాళం

**అద్దంకి , నవంబరు 14,ప్రభాతవార్త**



అద్దంకి మండలం, సింగరకొండ క్షేత్రంలో కొలువై వున్న శ్రీ ప్రసన్నాంజనేయం స్వామి దేవస్థానం శుక్రవారం మానికొండ నాగరాజు శారద దంపతుల ఆధ్వర్యంలో రాతి ముఖ మండపానికి విరాళంగా 1,01 116/- రూపాయలు అందజేసినారు. సింగరకొండ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చుండూరిమురళి సుధాకర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మా నాయుడు, సభ్యులు పద్మజ, మానికొండ నాగేశ్వరరావు ,ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు, స్వామివారి ఫోటోఇచ్చి ఆశీర్వదించినారు.

# మండల పార్టీ అధ్యక్షుడు మనోజ్ కుమార్‌కు ఘనసన్మానం

**నాగులుప్పలపాడు,నవంబర్ 14 ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియామకమైన తేళ్ల మనోజ్ కుమార్‌కి శుక్రవారం ఉప్పుగుండూరులో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమంజరిగింది. మండలంలోటీడీపీపార్టీని ముందుకు తీసుకువెళ్లడంలో విజయం సాధించారు గత సార్వత్రిక ఎన్నికల్లో నాగులుప్పలపాడు మండలంలో మునుపెన్నడూ లేని విధంగా పదివేలకు పైగా తెలుగుదేశం పార్టీకి మెజార్టీ సాధించటం జరిగింది దీంతోపాటు గ్రామ గ్రామాన పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకు వెళుతున్న మనోజ్ కుమార్ సేవలను గుర్తించి శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ రెండవసారి మరలా మనోజ్ కుమార్‌కి మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు అప్పగించడం పట్ల మండలంలో నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్రసఫాయి మజ్దూర్ ట్రేడ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గద్దె.త్యాగరాజు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, టిడిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ మండల టి ఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ కోండ్రు ఆశీర్వాదం, కొండ్రుదాస్ ,బండారు.సురేష్, కత్తిపవన్ కుమార్, రాజేష్,గోగులమూడి. సింగరయ్య, మదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**కురిచేడు, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని పలు పాఠశాలలో శుక్రవారం నాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కురిచేడులో గల వయా జడ్పీ పాఠశాల, ఏపీఆర్ఎస్ పాఠశాల, కేజీబీవీ, బాలికోన్నత పాఠశాల తదితర పాఠశాలల్లో ఉత్సవాలు ఘనంగా జరిపారు. ప్రైవేటు పాఠశాలలు సైతం భారత ప్రథమ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు, బహుమతులు పంచిపెట్టారు.

# ఘనంగా దర్శిలో బాలల దినోత్సవ వేడుకలు

**దర్శి, నవంబర్ 14, ప్రభాతవార్త**



శాఖా గ్రంథాలయం దర్శి నందు శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయం నందు మొదటి రోజు బాలల దినోత్సవం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విద్యాశాఖ అధికారి అయినటువంటిబి.రమాదేవి చాచానెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురష్కరించుకుని నెహ్రూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం వి.విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, గౌతమి స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, బీడీసీఎల్‌వీ కోటయ్య, ఆర్.సుధాకర్, వై.పద్మావతి, భూష్‌రావు, చెంచు లింగం, డేవిడ్, సూఉజాత, మోషే, రామకోటిరెడిడ, శ్రీనివాసరావు, వెంకటరావు, కొండారెడ్డి, జీవీ రెడ్డి, పాఠకులు పాల్గొని సభను జయప్రదం చేయడం జరిగింది.

**లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో :**

బాలల దినోత్సవం పురష్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో దర్శి మున్సిపాలిటీ పరిధిలోని శివరాజ్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బాల బాలికలకు ఆడుకోవడానికి రూ7వేలు విలువ దల క్యారంబోర్డులు, 10 షటిల్ బ్యాట్లు, 2 స్కిప్పింగ్ తాళ్లూరు తదితర ఆట వస్తువులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ వస్తువులను అచ్చనాల వెంకట కోటేశ్వరావు, చెరెడ్డి ఇక్కరెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి కేదారి మాలకొండయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, లయన్స్ జిల్లా మార్కెటింగ్ చైర్‌పర్సన్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, సీనియర్ లయన్ బూదాటి ఆంజనేయులు, క్లబ్ సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా, క్లబ్ సభ్యులు యెనుముల నరసారెడ్డి, అంబటి గోవిందరెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డీబీఆర్సీ ఆధ్వర్యంలో :**

బాలల హక్కులే మానవ హక్కులు అని దర్శి మండల విద్యాశాఖ అధికారి-2 బి.రమాదేవి పిలుపునిచ్చారు. దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా దర్శి మండలం సాయి నగర్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు డీబీఆర్సీ దర్శి ఏరియా కోఆర్డినేటర్ సూరి నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పి.అంజలి పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణుల సంబరాలు

**దర్శి, నవంబర్ 14, ప్రభాతవార్త**



బీజేపీ పార్టీ బీహార్లో ఘన విజయం సాధించిన సందర్భంగా దర్శి పట్టణం స్థానిక బీజేపీ నాయకులు బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు ఏపీ రాష్ట్ర శాలి వాహన కార్పొరేషన్ డైరక్టర్ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు నరేంద్ర మోడీ నాయకత్వంలో బీహార్లో సునామి సృష్టించారని రాబోవు స్థానిక ఎలక్షన్లో గాని అసెంబ్లీ ఎన్నికల్లో గాని బీజేపీ హవా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుటు టి.నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు కాకర్ల నాగ సాయి, జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్యుత గురువర్ధన్‌రావు, పట్టణ అధ్యక్షులు వల్లభవరపు అమరేశ్వరరావు, అచ్యుత శరత్, బచ్చు అనిల్, యువ మోర్చా నాయకులు అనిల్, జనసేన నాయకులు పాపారావు, శివకోటాచారి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్‌లు, పెన్నులు, స్వీట్లు పంపిణీ

**దర్శి, నవంబర్ 14, ప్రభాతవార్త**



శుక్రవారం జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకల సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో దర్శి పోలీసులు దర్శి పట్టణంలోని బీసీవెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,రైటింగ్ ప్యాడ్‌లు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రామారావు, ఎస్సై ఎం.మురళి, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మసలుకుని వారి భవిష్యత్తు లక్ష్యాలపై మార్గదర్శకత్వం అందించారు. సుమారు 60 మంది విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు, నోట్ బుక్స్, స్వీట్లు పంచి వారికి ఆనందాన్ని పంచారు.

# రెడ్డి కార్తీక వనసమారాధన

**కురిచేడు, నవంబర్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కురిచేడులో గల శివాలయంలో శుక్రవారం నాడు రెడ్డి సామాజిక వర్గ కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. అయితే మండలంలో ఈ సామాజిక వర్గం వారు తొలి సారిగా పార్టీలకు అతీతంగా ఒకే చోటకి వచ్చి కలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రెడ్లంతా ఐక్యంగా ఉండి వ్యక్తిగతంగాను, సామాజికంగాను అభివృద్ధి సాధించాలని ఆ సంఘ నాయకులు ఆకాంక్షించారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి

**చీరాల, నవంబర్ 14, ప్రభాతవార్త**

శుక్రవారం చీరాల నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. చీరాల కోర్టు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్ హాల్ కౌన్సిల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, రామాపురం బీచ్‌లో పర్యాటకుల కొరకు కట్టిన పాలెం అండ్ షాపు నుబ్బుపాలెం నందు (డ్రెస్ చేంజింగ్ రూమ్స్), మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చీరాల మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. అదే విధంగా తోటవారిపాలెం పంచాయతీ పరిధిలోనిచంద్రమౌళి కాలనీలో తుఫాన్ బాధితులకు 10 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, ఒక లీటర్ ఆయిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, తోటవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు, బూదాటి నాగేశ్వరరావు, హరిబాబు, గూడూరు శివరాం ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



15-11Pg5 exHMNWJQEKTPR 9_15-11Pg5 exHMNWJQEKTPR.qxd 15/Nov/25 1:01 AM Page 1



# 'ఎస్కపేడ్' సక్సెస్

## అంగారకుడి దిశగా సాగుతున్న ప్రయాణం

## మార్స్‌పై వాతావరణాన్ని పరిశీలించేందుకు నాసా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మార్క్ మిషన్ 'ఎస్కపేడ్' ప్రయోగం విజయవంతమైంది. అపరకుబేరుడు, అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు చెందిన 'బ్లూ ఆర్జిన్'కు చెందిన జంబో రాకెట్ అంతరిక్ష నౌకను నింగిలో ప్రవేశపెట్టింది. తర్వాత సదరు రాకెట్ విజయవంతంగా భూమిని చేరింది. వాతావరణ సమస్యలు, సౌర తుపాను కారణాలతో కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న 'ఎస్కపేడ్' మిషన్ ఎట్టకేలకు గురువారం అంగారకుడి దిశగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఫ్లోరిడా తీరంలో కేప్ కెనవెరల్ స్పేస్ స్టేషన్ నుంచి అతిశక్తివంతమైన రాకెట్ అయిన 'న్యూ గ్లెన్'తో అంతరిక్ష నౌక ఆకాశంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగంతో 321 అడుగుల భారీ రాకెట్ అయిన 'న్యూ గ్లెన్'.. రోబోటిక్ మార్స్ సైన్స్, భారీ వాణిజ్య రాకెట్లకు సంబంధించి కొత్త శకానికి నాంది పలికింది. 'ఎస్కపేడ్'ను నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడానికి గల కారణం ఈ మిషన్‌లో రెండు ఉపగ్రహాలు ఉండడమే. బ్లూ, గోల్డ్ పేర్లు కలిగిన ఈ ఉపగ్రహాలు అంగారకుడి వాతావరణాన్ని పరిశీలించనున్నాయి. అంగారక గ్రహం ఎలా తన వాతావరణాన్ని కోల్పోయిందో ఇవి పరిశోధించనున్నాయి. మార్స్ పరిణామం, నివాసయోగ్యతకు సంబంధించి అర్థం చేసుకోవడానికిఈ ప్రయోగం ఉపయోగపడనుంది. అంతేకాకుండా ఈ ఉపగ్రహాలు మార్స్ అయస్కాంత క్షేత్రం, ప్లాస్మా వాతావరణాన్ని శోధించనున్నాయి. బిలియన్ల యేళ్ల కొద్ది నిగూఢంగా ఉన్న డేటాను ఇవి సేకరించనున్నాయి.

'ఎస్కసేడ్' అంతరిక్ష వాహక నౌక ఒక యేడాదిపాటు భూకక్ష్యలో తిరుగుతూ 2027 నాటికి అంగారకుడి కక్ష్యలోకి చేరనుంది. ఒకసారి మార్స్ కక్ష్యలోకి ప్రవేశించగానే బ్లూ, గోల్డ్ ఉపగ్రహాలు పనిచేయడం ప్రారంభిస్తాయి. ప్రయోగం తర్వాత జంబో రాకెట్ అయిన 'న్యూ గ్లెన్' తిరిగి భూమిని చేరింది. అట్లాంటిక్ సముద్రంలోని రికవరీ షిప్ జాక్లయిన్‌పై సురక్షితంగా దిగింది. దీంతో బ్లూ ఆర్జిన్ చరిత్రలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా మిగిలింది. ఇప్పటి వరకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్‌కు మాత్రమే రాకెట్ల రీయూజబుల్ టెక్నాలజీ ఉంది. తాజాగా 'బ్లూ ఆర్జిన్' ఆ మార్క్‌ను పొందింది. దీంతో స్పేస్ ఎక్స్‌కు బ్లూ ఆర్జిన్ పోటీదారుగా మారింది.

# పడిలేచిన కెరటం చిరాగ్‌పాశ్వాన్!

## ఒక్కసీటునుంచి 75% స్ట్రైక్‌రేట్ సాధించిన యువకెరటం



**పాట్నా, నవంబరు 14:** ప్రధానిమోడీకి హనుమంతుడి లాంటివాడినని ఆయనకు విధేయుడిగానే కొనసాగుతానని ముందునుంచి చెపుతూ వస్తున్న ఎల్జేపీ పాశ్వాన్ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్ ఒక్కసీటునుంచి పడిలేచి ఏకంగా 22 స్థానాలు సాధించిన అధినేతగా నిలిచారు. బీహార్‌ప్రభుత్వం ఏర్పాటులో ఇపుడు కీలకంగా కొనసాగుతున్నారు. ముందునుంచి కూడా పాశ్వాన్‌కుటుంబం మోడీకి అండగానే నిలిచింది. రాముడికి ఆంజనేయుడిగా ఆనాడు రామ్‌విలాస్‌పాశ్వాన్ నిలిస్తే ఇపుడు చిరాగ్‌పాశ్వాన్‌కూడా అదే విధంగా కొనసాగారు. ఒక్కసీటుకే పరిమితమై రాజకీయాల్లో వెనక్కి నెట్టేసారని భావించిన చిరాగ్‌పార్టీ ఇపుడు ఏకంగా 22 స్థానాలు నిలబెట్టుకుని తన సత్తాను చూపించింది. ఈ విజయంతో చిరాగ్‌పై ఉన్న "ఓట్ కట్టర్" అనే ముద్ర పూర్తిగా తుడిచిపెట్టుకునిపోయింది. ఎన్డీయే కూటమిలోని బిజెపి జెడియులతోకలిసి పోటీచేసిన ఎల్జేపీఆర్వీపీ పార్టీ మంచి పనితీరుచూపించింది. పాట్నాలోని రాజకీయ సమీకరణాలనుపూర్తిగా మార్చివేసింది. 2020 ఎన్నికలతోపోలిస్తే చిరాగ్‌కు అతిపెద్ద రాజకీయ మలుపుగా నిలిచింది. ఆనాటి ఎన్నికల్లో చిరాగ్ 137 స్థానాల్లో పోటీచేసినా ఒకే సీటు గెలిచారు. అప్పటి సీఎం నితీష్‌కుమార్‌ను టార్గెట్‌చేసుకుని చేసిన ప్రచారం జెడియు ఓట్లను సమూలంగా చీల్చివేసింది. దీనితో ఆపార్టీ బలం 71 నుంచి 43స్థానాలకు పడిపోవడంతో చిరాగ్ కీలకం అయ్యారు. అయితే ఈసారి ఎల్జేపీ కేటాయించిన 29 స్థానాల్లో 22 స్థానాల్లో గెలిచి తన టార్గెట్, సత్తాను నిరూపించింది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, బాబా పశుపతినాథ్ పరాస్‌తో చీలిక తర్వాత చిరాగ్ రాజకీయంగా తన బలం క్రమేపీ పునరుద్ధరించుకోగలిగారు.ఎన్నికల సంఘం పార్టీగుర్తును పేరును సైతం హోల్డ్‌లో ఉంచింది. ఆదశలోనే కొత్తపార్టీని స్థాపించి తన తండ్రి వైభవాన్ని కొనసాగించారు. 43 ఏళ్ల చిరాగ్ గతంలో నితీష్‌కుమార్‌పైనే తన అభ్యంతరాలని, ప్రధానిమోడీ లేదా బిజెపితో కానేకాదని స్పష్టంచేసారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన వైరాన్ని పక్కనపెట్టారు. పార్టీ ఉత్తర, మధ్య, దక్షిణ బీహార్‌లలోని బహదూర్‌గంజ్, గోవింద్ గంజ్, మహువా, భక్తియార్‌పూర్‌వంటి నియోజకవర్గాల్లో తన సత్తాను చూపించింది.

# 95సార్లు ఓడిపోయి రికార్డు సాధించిన రాహుల్

## బీహార్ ఎన్డీయే విజయంపై బిజెపి సెటైర్లు



**న్యూఢిల్లీ, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి చితికిలపడిపోయింది. 243 అసెంబ్లీ స్థానాలకు గానూ 30 స్థానాల్లో కూడా ప్రభావంచూపించలేదు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. మూడింట రెండు వంతుల మెజారిటీతో దూసుకుపోయింది. ఏకంగా 200కిపైగా స్థానాల్లో గెలిచింది. ఇక ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి ఘోర పరాభవం కావడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. రాహుల్ ఇప్పటి వరకూ 95 ఎన్నికల్లో ఓడిపోయారంటూ ఎద్దేవా చేస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. 2004 నుంచి 2025 వరకూ దేశంలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ దాదాపు 95 ఎన్నికల్లో ఓడిపోయిందని బీజేపీ నేత అమిత్ మాలవీయ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీకి మరో ఎన్నిక, మరో ఓటమి. ఈ ఓటమితో రాహుల్ 95 సార్లు ఓడిన రికార్డును కైవసం చేసుకున్నారు. ఎన్నికల ఓటముల్లో స్థిరత్వానికి అవార్డులు ఉంటే అవన్నీ రాహుల్‌కే దక్కుతాయంటూ మాలవీయ ఎక్స్ పోస్టులో ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది. కాగా, దేశంలో ఓట్ల చోరీ జరిగిరందంటే రాహుల్ గత కొంతకాలంగా తీవ్ర ఆరోపణలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీహార్ ఎన్నికల్లో 'ఓట్ చోరీ' అస్త్రంగా బరిలోకి దిగారు. ఎన్నికలకు ముందు దాదాపు 23 జిల్లాల పరిధిలో 16 రోజులపాటూ 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. తమను ఓడించేందుకు బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ 'ఓట్ చోరీ' ప్రభుత్వం అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో జానపద గాయని సంచలనం

## 25 ఏళ్లకే ఆలినగర్ ఎమ్మెల్యేగా మైథిలీ ఠాకూర్ విజయం



**ఆలినగర్,(బీహార్), నవంబరు 14:** ఆధ్యాత్మిక, జానపద గీతాలను ఆలపిస్తూ సోషల్‌మీడియాను కుదిపేసిన మైథిలీ ఠాకూర్ ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో సంచలన రికార్డు నెలకొల్పారు. బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన 25 ఏళ్ల అతిపిన్న వయస్కురాలిగా నిలిచారు. మైథిలీ ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆమె ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. దాంతో తొలిసారి బీహార్ అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. వాస్తవానికి 2008లో అలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత బీజేపీ ఇక్కడ తొలిసారి జయకేతనం ఎగురవేసింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక ఫేస్‌బుక్‌లో అయితే 1.4 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు. 2024లో శబరి మీద పాడిన ఆమె పాట ప్రధాని మోదీని ఆకర్షించింది. ఆమెపై ప్రశంసల జల్లు కురిపించారు. మైథిలీ ఠాకూర్ 2000 జూలై 25న మధుబని లోని బేనిపట్టిలో జన్మించారు. ఆమె తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు.



# ఉప ఎన్నికల్లో కొంత ఖేదం, కొంత మోదం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** జమ్మూకాశ్మీర్‌తోపాటు ఏడు రాష్ట్రాల్లో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపికి తీపి విజయాలు, చేదు ఓటములు లభించాయి. ఉప ఎన్నికలు జరిగిన 8 స్థానాల్లో బిజెపి రెండు స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ రెండు సీట్లు చేజిక్కించుకుంది. రాజస్థాన్‌లోని సిట్టింగ్ స్థానాన్ని బిజెపి చేజార్చుకోగా, కాంగ్రెస్ విజయం సాధించింది. అలాగే తెలంగాణలో బిఆర్ఎస్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పరిధిలోనిది. జమ్మూకాశ్మీర్‌లోని నగ్రోటాలో బిజెపి సిట్టింగ్ స్థానం తిరిగి కైవసం చేసుకుంది. దేవేందర్ సింగ్ రాణా మరణంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించగా, అతని కుమార్తె దేవ్‌యాని రాణా 24,647 ఓట్ల తేడాతో జమ్మూకాశ్మీర్ నేషనల్ పాంథర్స్ పార్టీ అభ్యర్థి

## బిజెపికి జమ్ముకశ్మీర్‌లో గెలుపు, రాజస్థాన్‌లో ఓటమి

## ఆయా రాష్ట్రాల్లో అధికార పార్టీలదే హవా

హర్ష్ దేవ్ సింఘ్‌పై విజయం సాధించారు. మరోవైపు అధికార నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సి) సిట్టింగ్ స్థానం 'బుద్గామ్'లో పరాజయం పాలైంది. ఇక్కడ పిడిపి అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజిర్ 4,478 ఓట్లతో గెలుపొందారు. ఒడిశాలో నువాడ స్థానాన్ని అధికార బిజెపి తిరిగి నెలబెట్టుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి ఘసి రామ్ మాజీపై 83,748 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి జయ్ ధోలకియా విజయం సాధించాడు. రాజస్థాన్‌లో అధికార బిజెపి సిట్టింగ్ స్థానం "అంటా"లో 15,612 ఓట్లతో ఓడిపోయింది. ఇక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి ప్రమోద్ జైన్ విజయం సాధించారు. పంజాబ్‌లో టర్న్‌టరన్ నియోజకవర్గంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మళ్లీ జెండా ఎగరేసింది. శిరోమణి అకాలీదల్ అభ్యర్థి సుఖ్వీందర్ కౌర్‌ను 12,091 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు ఓడించాడు. తెలంగాణలోని జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాడు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో నిర్వహించిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున దివంగత గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పోటీ చేయగా, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్లతో విజయం సాధించాడు. జార్ఖండ్‌లో అధికార జెఎంఎం తన సిట్టింగ్ స్థానం ఘట్‌శిలను తిరిగి నిలబెట్టుకుంది. ప్రతిపక్ష బిజెపి అభ్యర్థి బాబులాల్ సోరేన్‌పై 38,601 ఓట్ల తేడాతో జెఎంఎం అభ్యర్థి సోమేష్ చంద్ర సోరేన్ విజయం సాధించాడు. మిజోరంలో ఎంఎన్ఎఫ్ అభ్యర్థి డా. ఆర్.లలాథంగ్లియానా 562 ఓట్ల తేడాతో జొరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అభ్యర్థి వన్‌లాల్‌సైల్వోను ఓడించాడు. మొత్తంగా ఉప ఎన్నికల ఫలితాల తీరును పరిశీలిస్తే,

రాజస్థాన్, జమ్మూకాశ్మీర్ మినహా ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. రాజస్థాన్‌లో అధికార బిజెపి సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోగా, కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ తన స్థానాన్ని ప్రతిపక్ష పిడిపికి అప్పగించింది.



# బుద్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్..

## పిడిపి అభ్యర్థి విక్టరీ

**శ్రీనగర్, నవంబరు 14:** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకుషాక్ ఎదురైంది. గత ఏడాది ఆయన రాజీనామా చేసిన కంచుకోట బుద్గామ్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ ఓడిపోయింది. పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా సయ్యద్ ముంతాజీర్ ఈ స్థానాన్ని గెలుచు కున్నారు. గత ఏడాది జరిగిన జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కుటుంబానికి కంచుకోట అయిన గండేర్‌బాల్‌తో పాటు పార్టీ కంచుకోట బుద్గామ్‌లో ఒమర్ అబ్దుల్లా పోటీ చేశారు. రెండు స్థానాల్లో గెలుపొందడంతో బుద్గామ్ స్థానానికి రాజీనామా చేశారు. కాగా, నవంబర్ 11న బుద్గామ్‌తోపాటు నగ్రోటాకు ఉప ఎన్నికలు జరిగాయి. శుక్రవారం వెలువడిన ఫలితాలు సీఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్ ఇచ్చాయి. మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీడీపీ అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజీర్ బుద్గామ్‌లో విజయం సాధించారు.

# బీహార్‌లో కాంగ్రెస్ మరింత పతనం

- 2020కంటె తక్కువగా సీట్లు, ఓట్లు - పనిచేయని రాహుల్ ఓట్ చోరీల ప్రచారం
- తాజా ఫలితాల్లో 6 సీట్లు మాత్రమే - 8.75 శాతానికి పడిపోయిన ఓట్లు

**పాట్నా, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో అత్యంత ఘోరపరాభవం కాంగ్రెస్‌కు ఎదురైంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, ప్రత్యేకించి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి భారీ షాక్ ఇచ్చాయి. బీజేపీ ఓట్లను దొంగిలిస్తోందంటూ రాహుల్ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర పూర్తిగా విఫలమైంది. పోటీ చేసిన 61 స్థానాల్లో కాంగ్రెస్ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ ఏడాది ఆగస్టులో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రారంభించారు. సుమారు 1,300 కిలోమీటర్ల మేర 25 జిల్లాల్లోని 110 నియోజకవర్గాల గుండా ఈ యాత్ర సాగింది. అయితే, యాత్ర సాగిన ఒక్క నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీయకపోవడం గమనార్హం. గతంలో రాహుల్ చేపట్టిన 'భారత్ జోడో' యాత్ర 2023 తెలంగాణ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి మేలు చేశాయని భావించినప్పటికీ, బీహార్‌లో ఆ మ్యాజిక్ పనిచేయలేదు. ఎన్నికల జాబితా సవరణల పేరుతో బిజెపి ఓట్లను తొలగిస్తోందన్న రాహుల్ ఆరోపణలను బీహార్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడు, మహాఘట్‌బంధన్‌లో ఐక్యత లేకపోవడం, తేజస్వి యాదవ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించడంలో కాంగ్రెస్ సంశయించడం, ఉమ్మడి ప్రచార వ్యూహం కొరవడటం వంటి అంశాలు కూడా ఓటమికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. యాత్రతో కార్యకర్తల్లో వచ్చిన ఉత్సాహం ప్రచారం ముగిసేనాటికి నీరుగారిపోయింది. 2020 ఎన్నికలతో పోలిస్తే... ఓట్లు, సీట్ల పరంగా కాంగ్రెస్ పార్టీ చాలా దిగజారిపోయింది. 2020లో 27శాతం ఓట్లతో 21 స్థానాల్లో విజయం సాధించగా, ఈ సారి 8.75శాతం ఓట్లు రాగా 6 స్థానాల్లో గెలుపొందింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22.2 శాతం ఓట్లు పొంది 3 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బీహార్‌లో చతికిలపడిపోతోంది. ప్రతి ఎన్నికల్లోనూ ఓట్లు, సీట్ల పరంగా తగ్గుతూ వస్తోంది.

## తరన్‌తరన్ సెగ్మెంట్‌లో ఆప్ విజయం



**అమృత్‌సర్, నవంబరు 14:** ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ లో తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుంది. తారన్ తరన్ నియోజకవర్గం నుంచి పంజాబ్ అసెంబ్లీ కి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆప్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహల్ ఈ ఏడాది జూన్‌లో మరణించడంతో ఆ స్థానానికి ఈ నెల 11న ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధూ 12 వేలకు పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థికి మొత్తం 42,649 ఓట్లు రాగా శిరోమణి అకాలీదళ్ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి రంధావాకు 30,558 ఓట్లు పోలయ్యాయి. అంటే 12,091 ఓట్ల మెజారిటీతో ఆప్ తన సిట్టింగ్ స్థానంలో గెలిచింది. స్వతంత్ర్య అభ్యర్థి మన్‌దీప్ సింగ్ 19,620 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. కాంగ్రెస్‌కు నాలుగో స్థానం, బీజేపీకి ఐదో స్థానం దక్కింది. కాగా ఈ విజయం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు కలిసివచ్చే అవకాశం ఉంది. పంజాబ్‌లో ఆప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం ఏడు స్థానాలకు ఉప ఎన్నికలు జరుగగా ఆరు స్థానాల్లో ఆప్ గెలిచింది.

# పార్టీలను గెలిపించి సొంతింట్లో ఓటమి చవిచూసిన ప్రశాంత్‌కిశోర్



**పాట్నా,నవంబరు 14:** దేశంలో ప్రధాన రాష్ట్రాల ఎన్నికల్లో రాజకీయ పార్టీల విజయాల్లో కింగ్‌మేకర్‌గా నిలిచి ఆపార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు ఎంతో దోహదంచేసిన ఐపాక్ అధినేత, జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ సొంతరాష్ట్రంలో మాత్రం చతికిల పడ్డారు. పోటీచేసిన స్థానాల్లో ఏ ఒక్కస్థానాల్లోను విజయం సాధించలేకపోయారు. బీహార్‌లోని అన్ని 243 స్థానాల్లో తన అభ్యర్థులను పోటీకి దించారు. వస్తే 150 సీట్లు వస్తాయి లేదంటే పదిస్థానాలు వస్తాయి. రాజకీయ పార్టీల ఓట్లను ఖచ్చితంగా చీల్చగలమన్న ధీమాతో 2022నుంచే జన్‌సురాజ్‌పార్టీని స్థాపించి బీహార్ మొత్తం పాదయాత్రలుచేసారు. అన్నిస్థానాల్లో పోటీచేసినా కేవలం 3.5శాతం ఓట్లతోమాత్రమే సరిపెట్టుకుంది. బీహార్‌లో కొన్ని స్థానాల్లో మూడోస్థానానికే పరిమితం కావడం గమనార్హం. ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐపాక్)ను స్థాపించి బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్‌లోని జెడియు అధినేత నితీష్‌కుమార్, ఆప్ కేజ్రీవాల్‌కు సలహాలు వంటివి ఇచ్చి ఆ పార్టీలు విజయంలో కీలక భూమిక పోషించారు. అంతేకాకుండా ఆయన వ్యూహరచన చేసిన పార్టీలన్నీ కూడా భారీ మెజార్టీస్థాపించి ప్రభుత్వాలను ఏర్పాటుచేసాయి. పార్టీపరంగా కొత్తముఖాలు, నేరచరితలేని, రాజకీయ నేపథ్యంలేని వారిని పరిచయం చేయడం కూడా ఆయనకు మైనస్ అయింది. అంతేకాకుండా సామాజికవేత్తలు, ఆర్థికవేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకంచేసేందుకు ప్రయత్నాలుచేసినా అవేమీ ఫలించలేదు. విద్య ఆరోగ్యం, ఉద్యోగాలు, వలసలకట్టడిపై హామీలు ఇచ్చారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం ఎత్తివేసి వచ్చే ఆదాయం మొత్తం అభివృద్ధికోసమే ఖర్చుచేస్తామన్నారు. ఆయనసభలకు రోడ్‌షోలకు భారీసంఖ్యలో ప్రజలు హాజరయినప్పటికీ వాటిని ఓట్లుగా మార్చుకోలేకపోయారు. ఎన్నికలకు ముందు కొన్నిచోట్ల పార్టీకేడర్ తిరుగుబాట్లు, చివరిక్షణంలో పార్టీలు మారడం వంటివికూడా జన్‌సురాజ్‌ను దెబ్బతీసాయని చెప్పాలి. ప్రధాన పార్టీలన్నీ కూడా జన్‌సురాజ్‌ను ప్రధాన పార్టీల బి–టీమ్ అంటూ ప్రచారాలుచేసారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను క్షమాపణ కోరిన బిబిసి

## పరిహారం చెల్లించేందుకు మాత్రం తిరస్కరణ




**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు తెలిపింది. ఆయన డిమాండ్ చేసిన 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు మాత్రం నిరాకరించింది. 2021 జనవరి 6న ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి తమ డాక్యుమెంటరీలో చూపించామని అంగీకరిస్తూ, ఈ మేరకు శ్వేతసౌధానికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా స్వయంగా లేఖ రాశారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీబీసీ తన ఫ్లాగ్‌షిప్ సిరీస్ పనోరమాలో "ట్రంప్: ఎ సెకండ్ ఛాన్స్?" అనే పేరుతో ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. ఇందులో 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్ భవనంపై దాడికి ముందు ట్రంప్ చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను ఉపయోగించారు. అయితే, దాదాపు గంట వ్యవధిలో ట్రంప్ మాట్లాడిన వేర్వేరు భాగాలను కలిపి, ఒకేసారి మాట్లాడినట్లుగా చూపించారు. ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి "నాతో పాటు కవాతు చేయండి", "పిడికిలి బిగించి పోరాడండి" అన్న మాటలను ఒకే వాక్యంగా ఎడిట్ చేశారు. కానీ, తన మద్దతుదారులు శాంతియుతంగా నిరసన తెలియజేయాలని ఆయన కోరిన భాగాన్ని తొలగించారు. ఈ ఎడిటింగ్ వల్ల ట్రంప్ నేరుగా హింసకు పిలుపునిచ్చినట్లు పొరపాటున అర్థం వచ్చేలా ఉందని బీబీసీ తన ప్రకటనలో అంగీకరించింది. వేర్వేరు భాగాలను కలిపి చూపడం ద్వారా, అది ఒకే ప్రసంగం అనే తప్పుడు అభిప్రాయాన్ని మా ఎడిటింగ్ ఉద్దేశపూర్వకంగా కాకుండానే కలిగించిందని మేము అంగీకరిస్తున్నామని పేర్కొంది. ఈ వివాదం బీబీసీ ప్రతిష్టను దెబ్బతీస్తోందని, బాధ్యత తనదేనని పేర్కొంటూ డైరెక్టర్‌జనరల్ టిమ్ డేవి, న్యూస్ చీఫ్ డెబొరా టర్నెస్ తమ పదవులకు రాజీనామా చేశారు.

# సంక్షిప్తంగా..

## అల్‌ఫలా వర్సిటీలో ఉమర్ తాలిబన్ తరహా ఆంక్షలు




**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారు బాంబు పేల్చి ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహమ్మద్, గతంలో తాను పనిచేసిన యూనివర్సిటీలో తాలిబన్ తరహా కఠిన నిబంధనలు అమలు చేసేవాడని విద్యార్థులు వెల్లడించారు. ఈ ఉగ్రకుట్రతో సంబంధమున్న ఇద్దరు డాక్టర్లు పనిచేసిన ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్సిటీలో ఇండియా టుడే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) చేపట్టిన స్టింగ్ ఆపరేషన్‌లో ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నవంబర్ 10న జరిగిన ఐ20 కారు పేలుడులో ఆత్మాహుతి బాంబర్‌గా ఉన్న డాక్టర్ ఉమర్ మహమ్మద్, మరో నిందితుడు డాక్టర్ ముజమ్మిల్ సయీద్ గతంలో ఈ యూనివర్సిటీలోనే అధ్యాపకులుగా పనిచేశారు. వారి గురించి ఇండియా టుడే ప్రతినిధులు విద్యార్థులు, సిబ్బందిని

## ఆసుపత్రిలో కోలుకున్న బాలీవుడ్ నటుడు గోవిందా!



**ముంబయి, నవంబరు 14:** ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవిందా ముంబైలోని తన నివాసంలో స్పృహ తప్పి పడిపోవడంతో ఆయన్ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అర్ధాంగి సునీత అహుజా స్పష్టం చేశారు. సునీత తన యూట్యూబ్ వ్లాగ్‌లో గోవిందా ఆరోగ్యం గురించి మాట్లాడుతూ గోవిందా ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు. తన కొత్త సినిమా దునియాదారీ కోసం ఆయన చాలా కష్టపడి వర్కౌట్లు చేస్తున్నారు. ఆ క్రమంలోనే అలిసిపోయి స్పృహ తప్పి పడిపోయారు. కానీ ఇప్పుడు ఆయన బాగానే ఉన్నారు. ఎవరూ ఆందోళన పడొద్దని ఆమె తెలిపారు. గోవిందా ఆసుపత్రిలో చేరిన విషయం ఆయన మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ చూసి తనకు తెలిసిందని సునీత పేర్కొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో నాగ్రోటాలో బిజెపి అభ్యర్థి విజయం



శ్రీనగర్, నవంబరు 14: జమ్మూకశ్మీర్‌లోని నాగ్రోటా అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి దేవయాని రాణా ఘన విజయం సాధించారు. అత్యంత ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో అధికార పార్టీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశంలోని పలు నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న క్రమంలో నాగ్రోటా తీర్పు వెల్లడైంది. ఈ నియోజకవర్గంలో రాణా కుటుంబానికి ఉన్న పట్టు మరోసారి నిరూపితమైంది. ఈ విజయంపై దేవయాని రాణా స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నాగ్రోటా ప్రజలు నన్ను ఒక కుటుంబ సభ్యురాలిగా భావించి ఆశీర్వదించారు. మా తండ్రి రాణా సాహిబ్‌పై చూపిన ప్రేమాభిమానాలనే నాపై కూడా చూపించారని ఆమె అన్నారు. నాగ్రోటాలో వచ్చిన తీర్పే బీహార్‌లో కూడా కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.

## 'వృక్షమాత పద్మశ్రీ 'తిమ్మక్క' కన్నుమూత

**బెంగళూరు, నవంబరు 14:**ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత, 'వృక్షమాత'గా పేరు గాంచిన సాలుమరద తిమ్మక్క (114) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె, బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రకృతిని ప్రేమించి, వేలాది మొక్కలను నాటి వాటినే తన పిల్లలుగా భావించి పెంచిన ఆమె మరణంతో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు ఏర్పడింది. కర్ణాటకలోని తుమకూరు జిల్లా గుబ్బి తాలూకాలో 1911 జూన్ 30న తిమ్మక్క జన్మించారు. వివాహమైన తర్వాత 25 ఏళ్ల వరకు సంతానం కలగకపోవడంతో ఆమె తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే, ఆ బాధను అధిగమించి తన జీవితాన్ని పర్యావరణ సేవకు అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు. తన భర్తతో కలిసి మొక్కలు నాటడాన్ని ఒక ఉద్యమంగా చేపట్టారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.33/VMC/CDB/2025-26, Dt.14-11-2025
Roads, Drain, Culvert, Water supply, Motors, repairs, (Total 33 works)-Est. Amount Rs.426.74 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

15-11Pg6exHMNWJQE 10_15-11Pg6exHMNWJQE.qxd 14/Nov/25 11:53 PM Page 1



# సజ్జల శ్రీధర్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కరు స్కామ్ కేసులో డిఫాల్ట్ బెయిల్ కోసం దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపేలా విజయవాడ ఏసిబీ కోర్టును ఆదేశించాలంటూ నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దానిపై విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. ఆ రోజు తగిన నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. డిఫాల్ట్ బెయిలు మంజూరు చేయాలని వేసిన పిటీషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు రిటర్న్ చేయడాన్ని సవాలు చేస్తూ సజ్జల శ్రీధర్ రెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేసిన విషయం తెలిసిందే. న్యాయవాది అభయ్ సిదా ్ంత్ వాదనలు వినిపిస్తూ...రెగ్యులర్ బెయిలు పిటీషన్లను విచారించాలని, డిఫాల్ట్ బెయిలు పిటీషన్లపై కాదని సుప్రీం కోర్టు

ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో తన పిటీషన్‌పై విచారణ జరపలేదంటూ బెయిలు పిటీషన్‌ను రిటర్న్ చేస్తూ ఏసీడీ కోర్టు గత నెల 29న డాకెట్ ఉత్తర్వులిచ్చిందన్నారు. ఏసీబీ కోర్టు ఏదో ఒక నిర్ణయం ప్రకటించాలి తప్ప విచారణ జరపలేమని పిటీషన్‌ను రిటర్న్ చేయడం తగదన్నారు. పిటీషన్‌కు నంబరు కేటాయించి,విచారణ జరిపేలా ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరారు.

# ఎపిని నాలెడ్జి ఎకానమిగా తీర్చి దిద్దుతాం

## ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ కంపెనీలతో కలిసి పనిచేస్తాం

## సింగపూర్ బృందంతో ఎంఒయులో సిఎం చంద్రబాబు



**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** :సింగపూర్ ప్రభుత్వం, సింగపూర్ కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలు నడిపిస్తాయని...ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఏపీ ఉత్సాహంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్సు ట్రాన్స్‌ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రపంచానికి అభివృద్ధి మోడల్ గా మారిన సింగపూర్ అంటే నాకు అమితమైన అభిమానం. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అద్భుతమైన అభివృద్ధికి కారణం అయ్యాయి. లీక్వాన్యూ లాంటి నేతలు సింగపూర్‌ను అద్వితీయమైన దేశంగా మలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అయ్యాను. ఇప్పుడు మళ్లీ అమరావతిని నిర్మించే భాగ్యం నాకు కలిగింది. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్‌కు ధన్యవాదాలు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నాం. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దుతున్నాం. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. గత ఆరు దశాబ్దాలుగా సుస్థిరమైన ప్రభుత్వం సింగపూర్‌లో ఉంది. ఇప్పుడు భారతదేశం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ప్రధాని మోదీ, ఎన్డీఏపై ప్రజలకు విశ్వాసం ఉంది. బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధించింది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అద్భుతమైన ప్రయాణానికి నాంది: నారా లోకేష్**

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ సింగపూర్ మధ్య కుదిరిన ఎంఒయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది. రెండో ఛాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు. పాలనలో అపారమైన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోంది. సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఏపీ అందుకునేలా పని చేస్తాం' అని చెప్పారు. ఇక సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి గాన్ సో హాంగ్ మాట్లాడుతూ ఏపీ సింగపూర్ మధ్య బంధం మరింతగా బలపడాలని కోరుంటున్నామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలని ఆకాంక్షి ంచారు. సుస్థిరాభివృద్ధి, డిజిటల్, అర్బన్ గవర్నెన్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని గాన్ సో హాంగ్ వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విజయవాడ సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ మోడల్‌ను సీఎం చంద్రబాబు విశ్వసిస్తారని.. తాము ఆయన్ను విశ్వసిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. సింగపూర్ హోం మంత్రి షణ్ముగం మాట్లాడుతూ హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మార్చడానికి స్వర్ణాంధ్ర విజన్ చేపట్టడం సంతోషదాయకమన్నారు. సింగపూర్ ఏపీ మధ్య బలమైన బంధం ఉందని... ఏపీలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందని చెప్పారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని షణ్ముగం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకుంటున్న ఒప్పందాలతో ఏపీ

# ఎపిలో హైడ్రో టర్బైన్ తయారీ యూనిట్ నెలకొల్పండి

## కిర్లోస్కర్ ఎండి అలోక్ కిర్లోస్కర్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ (కెబిఎల్) ఎండి అలోక్ కిర్లోస్కర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా హైడ్రో టర్బైన్లు, సౌర పంపింగ్ వ్యవస్థల తయారీ యూనిట్ ను ఎపిలో ఏర్పాటు చేయండి. నీటిపారుదల, మునిసిపల్ నీటి సరఫరా, పారిశ్రామిక వినియోగానికి కీలకమైన వర్టికల్ టర్బైన్ పంపుల కోసం తిశిలో ఒక ప్రత్యేక ప్లాంట్‌ను స్థాపించండి. ఎపి పారిశ్రామిక కారిడార్లలో ముఖ్యంగా విశాఖపట్నం చెన్నయ్ కారిడార్ లో ఐఓటి ఆధారిత మురుగునీటి పంపింగ్ వ్యవస్థ, నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయండి. పారిశ్రామిక, పట్టణ మౌలిక సదుపాయాల కోసం గీలి/నీలీ సర్టిఫైడ్ ఫైర్ పంపులు, పెద్ద వాల్వ్‌లను ఉత్పత్తి చేసే శిశి పంపుల సౌకర్యాన్ని ఏర్పాటు చేయండి. ఎపిలో పారిశ్రామిక క్లస్టర్లు, స్మార్ట్ సిటీలలో భద్రతా వ్యవస్థలకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి లోకేష్ చెప్పారు. అలోక్ కిర్లోస్కర్ మాట్లాడుతూ... తమ సంస్థ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 80దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో తమ సంస్థ కార్యాలయాలు ఉన్నాయని, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.




# ఎపిలో మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పండి

## సాగర్ డిఫెన్స్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాత వార్త** మానవ రహిత సముద్ర వ్యవస్థలు, అటానమస్ వెసల్స్, డిఫెన్స్ సొల్యూషన్స్ లో పేరెన్నికగన్న సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో భేటీ అయ్యారు. 2015లో ఏర్పాటైన ఈ సంస్థ సముద్ర భద్రత, నిఘా, పర్యావరణ పరిరక్షణ కోసం అత్యాధునిక ప్లాట్ ఫాంలను డిజైనింగ్, తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ ను మెరైన్ రోబోటిక్స్, డిఫెన్స్ ఇన్నొవేషన్ లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని అన్నారు. దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు స్వదేశీ సాంకేతికతకు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మెరైన్ రోబోటిక్స్, నావిగేషన్ వ్యవస్థలలో తాము మల్టిపుల్ పేటెంట్లను కలిగి ఉన్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 1057 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో అత్యాధునిక మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పాల్సిందిగా కోరారు. ఎఐ, ఐఓటి, స్వయం ప్రతిపత్తి వ్యవస్థలపై దృష్టిసారించాల్సిందిగా సూచించారు.

# సిఐఐ సదస్సు వేదికగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శ్రీకారం

## వర్చువల్‌గా సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గోయల్ శంకుస్థాపన

## డ్రోన్, స్పేస్ సిటీల్లో పెట్టుబడులకు 6 సంస్థల ఎంఓయు

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో శుక్రవారం వర్చువల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ముఖ్యమంత్రి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీకి శంకుస్థాపన జరుపుకోవడం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్‌ని తామెప్పుడూ అందిపుచ్చుకుంటూనే ఉంటామని... డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం మరింత సాయం చేయాలని సీఎం కోరారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు తీసుకువచ్చేంతలా ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ఇందుకు అవసరమైన డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. క్వాంటం వ్యాలీని జనవరిలో ప్రారంభిస్తున్నామని, అలాగే గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మరోవైపు డ్రోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటికి డిమాండ్ విస్తృతంగా ఉందని, దీనిని ముందుగానే ఊహించి డ్రోన్ సిటీని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి ఆలోచనను కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కొనియాడారు. ఐటీకి గుర్తింపు లేని సమయంలోనే ఐటీ భవిష్యత్‌ను ఊహించి ఆరోజు అవకాశాలను సీఎం చంద్రబాబు అందిపుచ్చుకున్నారని ప్రశంసించారు. ఇప్పుడు డ్రోన్లు, స్పేస్, ఏఐ, క్వాంటం విషయంలోనూ చంద్రబాబు ముందంజలో ఉన్నారని అన్నారు. దేశంలోనే తొలిసారి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను నెలకొల్పిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. దేశం కోసం, రాష్ట్రం కోసం ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు కలిసి కట్టుగా పనిచేస్తున్నారని వెల్లడించారు.

# మహిళలు, బాలల రక్షణ కోసం సహాయ కేంద్రాలు

## 24గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం

- కట్నం కోసం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181కి కాల్ చేయాలి
- యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100కు ఫోన్ చేయాలి

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు,బాలల భద్రత, రక్షణ కోసం సహాయ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు రోజంతా అంటే 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.మహిళల భద్రత, రక్షణ కోసం రోజులో 24 గంటలూ ఆయా కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. గృహహింసకు గురైనా, దాడులు జరిగినా బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ బాధితులకు చేయూతనిస్తారు. మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకుని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు. కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుంటారు. ఈ క్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబర్‌ను ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే బ్యాంకుఖాతా నుంచి నగదు లావాదేవీలను నిలిపేస్తారు. న్యాయస్థానాల్లో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్‌చేసి న్యాయసేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూత నిస్తారు. బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పారిశ్రామిక, కర్మాగారాల్లో పనుల్లో పెడితే వారిని రక్షి ంచేందుకు హెల్ప్‌లైన్ నంబర్ 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. మహిళలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జెండర్ రిసోర్స్ కేంద్రాలు (జీఆర్‌సీ)ను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నం జిల్లాలో ఇప్పటికే రావికమతం, నక్కపల్లిలో సేవలు అందిస్తున్నాయి. నర్సీపట్నం, కె.కోటపాడుకు కొత్తగా మంజూరయ్యాయి. మరో మూడు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలున్నాయని అధికారులు తెలుపుతున్నారు. సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటుచేసుకుంటున్న పలు ఘటనలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలత చెందడం, ఎవరికీ చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోతే మానసికంగా కుంగిపోతున్నారు. పోలీసు స్టేషన్ వరకు వెళ్లలేక మిన్నకుండిపోతున్నారు. ఇలాంటి వారందరికీ జీఆర్‌సీతో ఎంతో ప్రయోజనం చేకూరనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా ప్రతినిధులే వీటిని నిర్వహిస్తున్నారు. ప్రత్యేక కమిటీలు బాధిత మహిళలకు దన్నుగా నిలిచి కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తోడ్పాటునందిస్తాయి. కేంద్రాల్లోనే ఒకటి రెండు రోజులు వసతి సదుపాయం కలిస్తారు. మహిళలు, యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

# ఎపిలో సెకండరీశాటిలైట్ ఎండిఎఫ్ యూనిట్ ఏర్పాటు చేయండి

## యాక్షన్ టెసా సిఇఓ వివేక్ జైన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** యాక్షన్ టెసా ఎండి, సిఇఓ వివేక్ జైన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో భేటీ అయ్యారు. యాక్షన్ టెసా భారతదేశంలోని ప్రముఖ ఇంజనీర్డ్ కలప ప్యానెల్ తయారీదారు. 1970లలో స్థాపితమైన ఈ సంస్థ పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్, రసాయనాలు, ఫ్లెక్స్ తయారీ, బొగ్గు మైనింగ్, ఇంజనీర్డ్ కలప ఉత్పత్తులలో విభిన్న కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2025లో రూ.4,865కోట్ల వార్షిక రెవిన్యూ సాధించిన యాక్షన్ టెసా దేశంలో ఎ క్లాస్ నగరాలు, 70శాతం బి క్లాస్ నగరాల్లో పాన్ ఇండియా ఉనికి కలిగి ఉంది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సెకండరీ/శాటిలైట్ ఎండిఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుచేయండి. ప్రస్తుతం సితార్ గంజ్ తయారీ కేంద్రం 7.5లక్షల సిబిఎం సామర్థ్యంతో పనిచేస్తున్నందున, ఎపిలో సెకండరీ యూనిట్ ఏర్పాటుచేస్తే అదనపు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు డిమాండ్ మద్దతునిస్తుందని చెప్పారు. సిఇఓ వివేక్ జైన్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థలో ప్రస్తుతం 2,846మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. 2018లో మేం ఏడోతరం కాంటిరోల్ టెక్నాలజీని విజయవంతంగా ప్రారంభించాం. ఉత్పత్తి వైవిధ్యం కోసం డోమ్ టెక్నాలజీని ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వివేక్ జైన్ తెలిపారు.

# సిఐఐ సదస్సు తొలిరోజు రికార్డ్ స్థాయిలో పెట్టుబడులు

- ఒక్కరోజులోనే అంచనాలను మించి ఎంఓయులు - 365 సంస్థలతో రూ.8,26,668 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు - ఈ ఒప్పందాలతో 13,32,445 మందికి ఉద్యోగావకాశాలు

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** విశాఖలో జరుగుతున్న 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సు తొలిరోజు పెట్టుబడులు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. శుక్రవారం ముఖ్యమంత్రి సమక్షంలో 41 ఒప్పందాలు, మంత్రుల సమక్షంలో మరో 324 ఒప్పందాలు జరిగాయి. మొత్తం 365 కంపెనీలు రూ.8,26,668 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. తద్వారా 12,05,174 ఉద్యోగాలు రానున్నాయి. ఈరోజు వచ్చిన పెట్టుబడుల్లో అత్యధికంగా 121 వాణిజ్య పరిశ్రమల శాఖకు చెందినవే ఉన్నాయి. తర్వాత స్థానంలో ఐటీఈ అండ్ సీ 95, విద్యుత్ రంగానికి చెందిన సంస్థలు 44 రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు చేసుకున్నాయి. సీఐఐ సమ్మిట్ రెండు రోజులు కలిపి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనావేయగా, అందరి అంచనాలను మించి ఒక్కరోజులోనే పెట్టుబడులు రావడం రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టుబడిదారులు పెట్టుకున్న విశ్వాసాన్ని మరోసారి రుజువుచేసింది.

**సిఎం సమక్షంలో 41 ఒప్పందాలు**

సిఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒకేసారి 41 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. ఈ 41 సంస్థలు మొత్తం రూ.3,50,186 కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టనున్నాయి. దీంతో 4,16,290 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. ఎంఓయూ చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జెఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

**సమ్మిట్‌కు ముందురోజు 35 ఎంఓయులు**

సమ్మిట్‌కు ముందు రోజు 35 సంస్థలు రూ.3,65,304 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాయి. 1,26,471 ఉద్యోగాలు రానున్నాయి.

మొత్తంగా గురు, శుక్రవారాలు రెండ్రోజుల్లో రాష్ట్రానికి రూ.11,91,972 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. 400 సంస్థలు పెడుతున్న ఈ పెట్టుబడులతో 13,32,445 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

# అభివృద్ధికి మార్గం పెట్టుబడులే : సిఎం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివృద్ధికి మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్‌వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే,

ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

# సత్యసాయి శతజయంతి వేడుకలకు పెరుగుతున్న భక్తుల రద్దీ

## సుందరంగా ముస్తాబైన పుట్టపర్తి పురవీధులు - ప్రత్యేక ఆకర్షణగా సత్యసాయి లేజర్ షో

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలకు దేశ విదేశాల నుండి భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుండడంతో పుట్టపర్తి పురవీధులు భక్తులతో కి కిటకిటలాడుతున్నాయి.పెరుగుతున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ప్రశాంతి మందిరం వెస్ట్ గెట్, విద్యుత్ సబ్స్టేషన్ పక్కన, చైతన్య జ్యోతి, భక్తులకు వసతి, మరుగుదొడ్లు,త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఉదయం అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు అన్న ప్రసాదాన్ని ఈనెల 13 నుండి 24 వరకు భక్తులకు అందిస్తున్నారు. పుట్టపర్తి పురవీధులు, సత్యసాయి



వాటర్ అండ్ లేజర్ షోలోని ఒక దృశ్యం

విద్యాసంస్థలు, పరిపాలనా భవనాలు, ప్రధాన రహదారులు రంగురంగుల విద్యుత్ దీప కాంతులతో ప్రకాశిస్తున్నాయి. వివిధ ఆకృతులతో ఏర్పాటుచేసిన స్వాగత తోరణాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. సత్యసాయి వైభవాన్ని తెలుపుతూ చిత్రావతి హారతి ఘాట్లో ప్రదర్శిస్తున్న వాటర్ అండ్ లేజర్ షో వేడుకల్లో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్లోని 10 జోన్ల నుండి వేలాది మంది విదేశీ భక్తులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. హిల్ వ్యూయు స్టేడియంలో 19న జరిగే మహిళ దినోత్సవ వేడుకల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతుండడంతో పటిష్ట బందోబస్తు చర్యలను ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు.రవాణా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల నుండి 300 బస్సులు పుట్టపర్తికి ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మరో 200 బస్సులను పెంచనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 12 ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలందించనున్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు, పార్కింగ్ ప్రదేశాలు, లైటింగ్, చిత్రావతి సుందరీకరణ, రహదారి మరమ్మత్తులను, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులను చేపట్టారు.


తిరుమల తరహాలో పుట్టపర్తి ప్రధాన రహదారుల గుండా సాయిశ్వరాయ విద్మహే అను నామస్మరణ భక్తులలో ఆధ్యాత్మికతను నింపుతోంది. భద్రతా చర్యల దృష్ట్యా 214 నిఘా కెమెరాలు,

డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రముఖ వీణ వాయిద్య కారిని రూపాపనకర్ బృందం అద్భుతమైన సంగీత ప్రదర్శనను నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## - 24729 ఓట్ల మెజార్టీతో గెలిచిన నవీన్‌యాదవ్

**జూబ్లీహిల్స్, నవంబరు 13, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించింది. ఆ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్ ఈ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో విజయాన్ని దక్కించుకున్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకోసం 42 టేబుళ్లను ఏర్పాటుచేశారు. మొత్తం నమోదైన 1,94,631 ఓట్లను 10 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించారు. బ్యాలెట్ ఓటింగ్‌లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు 43, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్‌కు 25 ఓట్లు, బీజేపీకి 20 ఓట్లు, నోటాకు 2ఓట్లు పోలయ్యాయి. ఇక షేక్‌పేట డివిజన్ నుంచి ఎన్నికల కౌంటింగ్‌ను ప్రారంభించగా మొదటి రౌండ్ నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కు అధిక్యత మరింత పెరుగుతూ వచ్చింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యాన్ని ప్రదర్శించ లేకపోయారు. నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, మాగంటి సునీతగోపీనాథ్‌కు 74,259 ఓట్లు, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి 17,061 ఓట్లు పోలయ్యాయి. బీజేపీకి ఇక్కడ డిపాజిట్ గల్లంత య్యింది.



దీంతో నవీన్‌యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఆయనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నవీన్‌యాదవ్ నియోజకవర్గ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజల విజయమని, అభివృద్ధికి, ప్రజాపాలన ప్రభుత్వానికి ఓట్లు వేశారన్నారు

15-11pg7exHMNWJQE 11_15-11pg7exHMNWJQE.qxd 15/Nov/25 12:32 AM Page 1



# ఎపి అభివృద్ధిలో భాగస్వాములవుతాం

**• యువతలో నైపుణ్యం పెంచి ఉద్యోగాలిస్తాం • సిఎం చంద్రబాబు విజన్ అద్భుతం...**

**ఎపి అభివృద్ధి కచ్చితం • 30వ భాగస్వామ్య సదస్సులో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు**



విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త: విశాఖలో ప్రారంభమైన రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న వివిధ ప్రముఖ సంస్థలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఎపిలో జరుగుతున్న అభివృద్ధి గురించి పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తెచ్చిన పాలసీల గురించి మాట్లాడారు. అదానీ పోర్ట్స్, సెజ్ ఎండి కరణ్ అదానీ మాట్లాడుతూ... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందన్నారు. భారత దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కరణ్ అదానీ అభిప్రాయపడ్డారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి



చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఎపిలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ సంస్థ పనిచేస్తోందని వివరించారు. ఎపి వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని స్పష్టం చేశారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఎపిని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ కితాబిచ్చారు.

జిఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఎపిలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయి నందుకు సంతోషంగా ఉందని జీఎమ్మార్ అధినేత చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకో సిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ సెంటర్ కూడా భోగాపురం ఎయిర్ పోర్టులో వస్తుందని జీఎమ్మార్ సంస్థ అధినేత ప్రకటించారు.

**సిబిఎన్ ఏర్పాటు చేసిన జినోమ్ వ్యాలీ నుంచే కోవిడ్ టీకాలు**

ఈ సదస్సులో పాల్గొన్న భారత్ బయోటెక్ ఎండి, సిఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకు వెళ్తోందని, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని చెప్పారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని... అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా ఎల్లా వివరించారు.

అలాగే బజాజ్ ఫిన్ సర్వ్ ఛైర్మన్, ఎండి సంజీవ్ బజాజ్ ప్రసంగిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి గ్రోత్ ఇంజిన్‌లా ముందుందని అన్నారు. వెయ్యి కిలోమీటర్ల తీరం కలిగిన ఎపి... ట్రేడ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు గేట్ వేగా ఉంటోందన్నారు. యువతకు అండగా ఉండేలా రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లు... విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో ఏర్పాటు చేస్తామని సంజీవ్ బజాజ్ ప్రకటించారు. భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండి అమిత్ కల్యాణి ప్రసంగిస్తూ... ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎపి కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని అన్నారు. ఎపి వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వెల్లడించారు. నౌకా నిర్మాణం, పర్యాటకం లాంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఎపిలో పనిచేస్తున్నామని... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి వివరించారు. లులూ గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడుతూ... ఎపి ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని... రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందని అలీ చెప్పారు.



# ఐదేళ్ల పాలనంతా అరాచకం

**• అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించారు**

**• పాలకొల్లులో సైకిల్ ర్యాలీలో మంత్రి రామానాయుడు మండిపాటు**

పాలకొల్లు, నవంబరు 14 ప్రభాతవార్త: వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి పట్టించుకోలేని వైసిపి నాయకులు ఏ మొఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తారని.... తిరిగే అర్హత గానీ మాట్లాడే హక్కు గానీ లేదని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ పాలకొల్లు మండల అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా పూలపల్లి సెంటర్లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వేలాదిమంది పార్టీ శ్రేణులతో కలిసి పూలపల్లి, బగేశ్వరం మీదుగా లంకలకోడేరు చేరుకున్నారు. అక్కడ జరిగిన సభలో ముందుగా పార్టీ అనుబంధ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకం, నిరంకుశత్వం, కక్షలు, వేధింపులు, కేసులతో ప్రజలను భయభ్రాంతులను చేశారని, నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పరిపాలన తో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని.... ఇది మంచి ప్రభుత్వంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసి విధ్వంసం చేశాడన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అనేక అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని అందుకు ప్రభుత్వం మారడమే కారణమన్నారు. ప్రజలంతా విజ్ఞతతో ఓటును అభివృద్ధి వైపు వెయ్యాలి గాని విధ్వంసం వైపు కాదన్నారు. రాష్ట్రంలో పరిపాలన దక్షత గల చంద్రబాబు, ఆయనకు తోడు పవన్ కళ్యాణ్, వీరిద్దరికీ అండగా మోడీ కలయికతో కూటమి ప్రభుత్వ 16 నెలల్లో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు వంటి అనేక పనులతో పాటు సూపర్ సిక్స్ నెరవేర్చారన్నారు. ప్రభుత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకులు అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నేడు అధికారం కోల్పోయాక అబద్ధాలు అసత్యాలతో కాలయాపన చేస్తున్నారని ఇటువంటి వారి మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వంలో



పెద్ద ఎత్తున అభివృద్ధి జరగడంతో పాటు పలు పనులు అసంపూర్తిగా ఉన్న దశలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో నాయకులు పట్టించుకోకపోగా విధ్వంసానికి గురిచేసారన్నారు. నేడు మళ్ళీ అధికారంలోకి కూటమి ప్రభుత్వ రావడంతో ఆయా పనులను పూర్తిచేసేలా పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ పెచ్చెట్టి చంద్రమోళి, సర్పంచ్ చొప్పల రజిని, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి ,, ఏం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, ఏంసివై చైర్మన్ దాసరి రత్నం రాజు, మాతా రత్నం రాజు, నియోజకవర్గ మండల ప్రెసిడెంట్లు, పాముల రజినికుమార్, గండేటి వెంకటేశ్వరరావు, మామిడశెట్టి పెద్దిరాజుగొట్టిముక్కల సూర్యనారాయణ రాజు, పెచ్చెట్టి బాబు, కర్నేను రోజా రమణి పెనుమత్స సత్యనారాయణ రాజు, కలిదిండి రామచంద్ర రాజు, కామి శెట్టి అయ్యప్పనాయుడు ఇంటి శ్రీరాముడు, అంగర వీరభద్ర కుమార్, పెనుమత్స సాయిరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, రాయి ప్రసాద్, అందుకోటి వీరభద్రం, కౌరు సందీప్ కుమార్, , ద్రాక్షారపు జ్యోతి సాగి వెంకటరామరాజు పాల శ్రీనివాసరావు కందుల వెంకటేశ్వరరావు, వీరమల్లు శ్రీనివాసరావు చెల్లబోయిన సహదేవుడు కౌరు మురళీకృష్ణ, ఉంగరాల సూర్యనారాయణ, నడపనా పురుషోత్తం, నెక్కంటి దుర్గారావు, కుడక కోటేశ్వరరావు, చొప్పల వెంకట్రావు, చాగంటి అన్నవరం, ఇబ్బ నాగార్జున, తలూరి విజయలక్ష్మి ,, ఎల్లపు లోకేష్ తులసి రావు, ఆర్మిల్లి చిన్ని, ముప్పిరి సత్యనారాయణ, కర్నేని గౌరి నాయుడు దేవరపు దొరబాబు, కడలి గోపాలరావు, మహమ్మద్ జానీ, మండల నాయకులు మరియు గ్రామ నాయకులు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# రైల్వేలో ఖాళీ ఉద్యోగాలు భర్తీచేయాలి

**- వేతన సంఘం నివేదిక సంబంధం లేకుండా అలవెన్స్‌లు అమలుచేయాలి**

**- ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ శివగోపాల్ మిశ్రా డిమాండ్**

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త: ఎనిమిదవ వేతన సంఘం నివేదిక జాప్యాన్ని నివారించే క్రమంలో 2026 జనవరి 1 నుండి వేతన సంఘం నివేదికతో సంబంధం లేకుండా రైల్వే ఉద్యోగులకు వేతనాలు, అలవెన్సు అమలు చేయాలని ఎన్‌సిజెసిఎం స్టాఫ్ సైడ్ సెక్రటరీ, ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివగోపాల్ మిశ్రా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ 55వ వార్షిక సాధారణ మండలి సమావేశం అనంతరం యూనియన్ జనరల్ సెక్రెటరీ శివ గోపాల్ మిశ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకరరావు మీడియాతో మాట్లాడారు. 55వ వార్షికోత్సవ సమావేశానికి తెలంగాణ, రాయలసీమ, కోస్తా ఆంధ్ర, నాంథేడ్ డివిజన్ల నుంచి రైల్వే ఉద్యోగులు హాజరుకోవటం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఒత్తిడి మేరకు జనవరి మూడో వారం 2025లో ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు చేసినప్పటికీ ఛైర్మన్ నియామకం నియమ నిబంధనల ఏర్పాటు వంటివి 14 నెలల తర్వాత ప్రకటించడంతో ఉద్యోగులకు ఆర్థికంగా తీవ్రమైన నష్టంతో పాటు అలవెన్స్ రూపంలో మరింత నష్టం జరుగుతుందని, వీటి నివారణకు వేతన సంఘ నివేదికతో సంబంధం లేకుండా ఉద్యోగుల




వేతనాలు, అలవెన్స్ లను ఉద్యోగులకు నూతన సంవత్సరం కానుకగా జనవరి ఒకటి నుండి అమలులోకి తేవాలన్నారు. ఇక్ నాన్ కంట్రిబ్యూటరీ ఫండ్ పెన్షన్ వంటి పదాలను ఉపయోగించటంతో పెన్షన్ ఉద్యోగుల హక్కుగా కాకుండా ప్రభుత్వం పై ఏర్పడే ఆర్థిక భారం దృష్టితో చూపడుతుందని ఇది ఉద్యోగం విరమణ చేసిన వారితో పాటు ఉద్యోగులను ఆందోళన కలిగిస్తుందన్నారు. రైల్వేలను ఆధునికరించడాన్ని స్వాగతిస్తున్నామని అదే సమయంలో ఉద్యోగులపై అధిక పని భారం తగ్గించి, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చూడాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైల్వేలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానం అనేది రైల్వేలకు భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. రైల్వే ఆస్తుల భద్రత, ప్రయాణికుల సురక్షి తం కొరకు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే మంత్రి ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకువచ్చి విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సేవలు ప్రారంభ దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో హిందూ మజ్దూర్ సభ ఏపీ జనరల్ సెక్రెటరీ జి ఎన్ శ్రీనివాసరావు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెజవాడ డివిజన్ అధ్యక్షులు ఎస్ రామగుప్త, సెక్రెటరీ ఎం లీల, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎస్సి, ఏజిఎస్ జి ఉదయ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## విస్ఫోట్ కవచ్-9లో ఎపి పోలీసు ప్రతిభ
## జాతీయ స్థాయిలో రెండవ స్థానం

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: విస్ఫోట్ కవచ్-9లో ఆంధ్రప్రదేశ్ అక్టోపస్ బృందం అత్యుత్తమ ప్రతిభ కనబరచి 2వ స్థానం సాధించింది. ఈ జాతీయ స్థాయి పోటీల్లో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ట్రైనింగ్ సెంటర్, మానేసర్, హర్యానాలో ఈ నెల 10 నుండి 14 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాల నుంచి మొత్తం 23 బృందాలు పాల్గొన్నాయి. భారీ పోటీ వాతావరణంలో అక్టోపస్-ఏపీ బృందం అత్యుత్తమ శిక్షణా నైపుణ్యాలు, ఆపరేషనల్ సామర్థ్యాలు, సమన్వయంతో ప్రత్యేక ప్రతిభను కనబరచింది. అక్టోఫస్ ఆంధ్రప్రదేశ్ బృందానికి ఇన్‌చార్జ్‌లుగా ఇన్స్పెక్టర్లు వి కుమార్, గోపిచంద్, సారథ్యం వహించారు. వారి నాయకత్వం, వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో బృందం అత్యుత్తమ ప్రదర్శన చేసి దేశవ్యాప్తంగా 2వ స్థానం సాధించింది. ఈ విజయంతో ఆక్టోపస్ దళం యొక్క సాంకేతిక నైపుణ్యం, ఆపరేషనల్ సంసిద్ధత, క్రమశిక్షణ, ప్రొఫెషనల్ ప్రమాణాలు మరొకసారి రుజువయ్యాయి. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ అధికారులు శ్రీకాంత్, సెంథిల్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు బృంద సభ్యులను అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయండి

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రి స్కూల్ పిల్లలతో బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోరింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వార్డు, గ్రామ సచివాలయాల్లో శుక్రవారం వినతిపత్రాలు అందించినట్లు యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బేబీరాణి, కె.సుబ్బరావమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రి స్కూల్ పిల్లలకు తల్లికి వందనంతో పాటు యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రిస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారనే కారణం చూపి కేంద్రాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. ఇవి బలోపేతం కావాలంటే 3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలను రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదయ్యే విధంగా చూడాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా జివో ఇవ్వాలని తెలిపారు. పిల్లలకు గుడ్లు, పాలు, భోజనం, ఉదయం 12.30గంటలకే పూర్తవుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాల్లో ఉంటున్న సందర్భంగా పిల్లలకు స్నాక్స్, బిస్కెట్స్ అందించాలని కోరారు.



శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న 'ప్రత్తిపాటి'

## ఎన్‌డిఏ విజయంలో లోకేష్ కీలక పాత్ర


చిలకలూరిపేట, నవంబరు 14 ప్రభాతవార్త: టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ విజయపరంపర కొనసాగుతుందని చెప్పడానికి బీహార్‌లో ఎన్డీయే కూటమి విజయమే నిదర్శనమని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎపిని పెట్టుబడులకు గేట్‌వేగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌లకే దక్కుతుందని ఆయన స్పష్టంచేశారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో భాగంగా ప్రజల నుంచి ప్రత్తిపాటి అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారంపై అధికార యంత్రాంగానికి సూచనలుచేసి, అర్జీదారులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే పారిశ్రామికవేత్తల చూపు ఎపివైపు మరలిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వర రావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్‌ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.రవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలకూ ఉచిత ఇసుక

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: వైసిపి హయాంలో తీసుకొచ్చిన ఇసుక విధానాన్ని రద్దు చేసి... టిడ్కో గృహాలు పూర్తి చేసేందుకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసేలా సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. నిర్ధేశించిన గడువు లోగా గృహాల్ని పూర్తి చేసే గుత్తేదారులకు సిమెంట్, ఇనుము, ఇతర సామాగ్రి ధరల్ని చెల్లించేందుకు అనుమతినిచ్చింది. కోవిడ్‌తో పనులు జరగని కారణంగా అప్పట్లో గుత్తేదారులు తీసుకున్న మొబిలైజేషన్ అడ్వాన్స్‌పై వడ్డీకి మినహాయింపునిచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 25 శాతం కంటే తక్కువ పనులు పూర్తైన 42 వేల టిడ్కో గృహాలను వైకాపా ప్రభుత్వం అధికారం లోకి రాగానే రద్దు చేసింది. మరో 62 వేల గృహాలకు రివర్స్ టెండర్ పేరుతో టిడిపి హయాంలో టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులను తొలగించి వేరే వారికి కట్టబెట్టింది. ఈ గుత్తేదారులు అప్పటి వరకు చేసిన పనులకు గాను బిల్లులు చెల్లించకుండా వేధించింది. వారు చేసిన పనులకు ఏ విధంగా బిల్లులు చెల్లించాలనే దానిపై కమిటీ ఇచ్చిన సూచనలకు ఆమోదం తెలిపింది.

## కృష్ణాడెల్టాలో ఆరుతడి పంటలే వేసుకోవాలి

విజయవాడ. నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణాడెల్టా పరిధిలో రైతులు రబీ పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని కృష్ణాడెల్టా సిస్టమ్ ఫ్రోలింగ్ చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈఏడాది రికార్డుస్థాయిలో కృష్ణానదికి వరద రావడంతో శ్రీశైలం, నాగార్జున సాగర్, పట్టిసీమ, ప్రకాశం బ్యారేజ్ కింద ఖరీఫ్ పంటకు 222 టిఎంసిల నీటిని సరఫరా చేశామన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ పరిధిలోని ఖరీఫ్ పంటలకు 208 టిఎంసిలు, 2026 మే వరకు తాగు నీటి అవసరాలకు మరో 20 టిఎంసిలతో, సాగు, తాగు నీటి అవసరాలకు మొత్తంగా 228 టిఎంసిలు కావలసి ఉందని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల నుండి ఆంధ్రప్రదేశ్ వాడుకోగా ప్రస్తుతం మిగిలిన వాటా 118 టిఎంసిలు మాత్రమే. రాబోవు జూన్‌లో సాగు, మంచి నీటి అవసరాల దృష్ట్యా పులిచింతల రిజర్వాయర్‌లో నిల్వ ఉంచిన 40 టిఎంసిలతో కలిపి, కృష్ణాడెల్టా పరిధిలో అందుబాటులో ఉన్న నీరు 158 టిఎంసిలు మాత్రమే. ఎగువ నుండి కృష్ణా నదికి వరద ప్రవాహం తగ్గడంతో అందుబాటులో ఉన్న 158 టిఎంసిలతోనే, ప్రస్తుత ఖరీఫ్, తాగు నీటి అవసరాలకు వాటర్ మేనేజ్మెంట్ చేయాల్సి ఉంది. పులిచింతల రిజర్వాయర్ నీటితో 2026 జూన్ మొదటి వారంలోనే తాగునీటి అవసరాలతో పాటు, ఖరీఫ్ పంటకు నీరు విడుదల చేసేలా తగుచర్యలు తీసుకుంటున్నామని చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు వివరించారు.



## దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 14, ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, ఛైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ ఛైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. దుర్గమ్మవారిని శుక్రవారం సినీ దర్శకుడు హరీష్ శంకర్ దర్శించుకున్నారు.

### ఇఓ ఆకస్మిక తనిఖీ

దుర్గమ్మవారిని కార్తీకమాసం శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఇఓ వికె శీనానాయక్ ఆలయ కౌంటర్లు, భోజన ప్రసాదం, ప్రసాదం కౌంటర్లు తదితరాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక దివ్యాంగుని గమనించి ఆయనకు వెంటనే దర్శనం, భోజన ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇఓ తీసుకున్న చర్యలతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



15-11pg10 12 ONG_15-11pg10.qxd 14/Nov/25 11:39 PM Page 1



# 'వై నాట్ 300' స్టార్స్‌కు గుడ్ బై



## సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రక్షాళన

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతో ఫ్యాన్స్ చాలా అప్‌సెట్ అయ్యారు. వైనాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. ఇక ప్రస్తుతం వచ్చే 2026 సీజన్ కోసం డిసెంబరులో వేలం జరగనున్న దృష్ట్యా హైదరాబాద్ ఫ్రాంచైజీ దృష్టి పెట్టింది. ఈ నెల 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంఛైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తమకు అవసరం లేని ప్లేయర్లను వదులుకునేందుకు వై నాట్ 300 సిద్ధమైంది. సన్‌రైజర్స్ తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు, హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా తదితరులను వదులుకోవాలని నిర్ణయించింది. షమీని రూ.10 కోట్లు పెట్టి కొన్నప్పటికీ, కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ.3.20 కోట్లుపెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్ కూడా అంతే. ఇక రూ.2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపా రెండు మ్యాచ్‌లు ఆడేసరికి గాయం బారిన పడి ఇంటికి వెళ్లపోయాడు. అలాగే రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైకరేట్‌తో 61 పరుగులు చేశాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్‌ను వదిలించుకోవాలనే దిశగా హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెన్రిచ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి కేవలం టి20 లీగ్స్ మాత్రమే ఆడుతున్నాడు. పెద్దగా ఫామ్‌లో కూడా లేదు. దీంతో క్లాసెన్‌ను వదిలేసి రూ.23 కోట్లను అకౌంట్‌లో వేసుకోవాలనే ఉద్దేశంలో సన్‌రైజర్స్ ఉంది. ఒక వేళ మళ్లీ వేలంలో క్లాసెన్‌ను రూ.15 కోట్లకు సొంతం చేసుకున్నా రూ.8 కోట్లు మిగులుతాయి. వీరితో పాటు, వేలంలోకి వదిలేసే జాబితాలో హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), జీషన్ అన్సారీ (రూ.40 లక్షలు), ప్యాట్ కమిన్స్ (రూ.18 కోట్లు), ట్రావిస్ హెడ్ (రూ.14 కోట్లు), అభిషేక్ శర్మ (రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ.11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ.1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కట్ (రూ.1 కోటి), కమిందు మెండిస్ (రూ.75 లక్షలు), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ.కోటి), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), ఇషాన్ మలింగా (రూ.1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ.30 లక్షలు) ఉన్నారు.



## అనుపమకు వరల్డ్ స్నూకర్ కిరీటం

**న్యూఢిల్లీ:** ఐబిఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ కిరీటాన్ని దక్కించుకున్న తొలి భారతీయ మహిళగా అనుపమ రామచంద్రన్ నిలిచింది. దోహాలో శుక్రవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో అనుపమ రామచంద్రన్ 3-2తో హాంకాంగ్‌కు చెందిన ఎన్‌జి ఆన్ యీని ఓడించి భారతదేశపు మొట్టమొదటి మహిళల ఐబిఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈమెతో జరిగిన పోటీలో 23 ఏళ్ల అనుపమ ఒత్తిడిలో కూడా ఖచ్చితత్వాన్ని ప్రదర్శించింది. నిర్ణయాత్మక ఫ్రేమ్ 60-61 వద్ద బ్యాలెన్స్ చేయబడినప్పుడు, ఆన్ యీ ఒక బ్లాక్‌ను మిస్ చేసింది. దీంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అనుపమ చివరి లైఫ్‌లైన్‌ను సాధించింది. ప్రారంభ ఫ్రేమ్‌లో ఓడిపోయిన తర్వాత, ఆమె మ్యాచ్‌ను 1-1తో సమం చేసింది, కానీ త్వరలోనే ఆమె మళ్లీ వెనుకబడి పోయింది. నాల్గవ ఫ్రేమ్‌లో ఆమె 29 బ్రేక్‌తో నిర్ణీత స్కోరు సాధించింది. అనుపమ మూడుసార్లు తనను తాను స్నూకర్ చేసింది. ప్రత్యర్థి అవకాశాలను తిరిగి నియంత్రణలోకి తెచ్చుకుంది. ఆన్ యీ పాట్‌లో ఆకుపచ్చ, గోధుమ, నీలం మరియు గులాబీ రంగులతో 25 పాయింట్లు మిగిలి ఉండగా 61-42తో ఆధిక్యంలో ఉంది. కానీ చివరి బ్లాక్‌లో ఊహించని మిస్ మ్యాచ్‌ను మలుపు తిప్పి అనుపమ చారిత్రాత్మక విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో అనుపమ 3-1తో స్వదేశీయురాలు కీర్తన పాండియన్‌ను ఓడించగా, ఆన్ యీ హాంకాంగ్‌కు చెందిన సో మాన్ యాన్‌ను 3-0తో ఓడించింది.

## ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా అంకిత

### ధీరజ్‌కు పురుషుల రికర్వ్ టైటిల్



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన అంకిత భకత్ ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల రికర్వ్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కోసం భారత పురుష ఆర్చర్లు 18 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికారు. బంగ్లాదేశ్‌లో శుక్రవారం జరిగిన ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో రికర్వ్ ఆర్చరీలో భారతదేశపు తొలి వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా అంకితా భకత్ ఢాకాలో చరిత్ర సృష్టించింది. ఆమె ఫైనల్లో పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత దక్షిణ కొరియాకు చెందిన నామ్ సుహ్యోన్‌ను 7-3 తేడాతో ఓడించి, మహిళల రికర్వ్ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించింది. ఇక కాంస్య పతక పోరులో దీపికా కుమారికి ఇది మరో ఎదురుదెబ్బ, తోటి దేశస్థురాలు సంగీత చేతిలో షూట్‌ఆఫ్‌లో మరో మ్యాచ్ ఓడిపోయింది, దీంతో సంగీత కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు, పురుషుల రికర్వ్ ఫైనల్‌లో రాహుల్‌ను ఓడించి, ధీరజ్ బొమ్మదేవేరా మొట్టమొదటి పురుష రికర్వ్ వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక పురుషుల రికర్వ్ జట్టు దక్షిణ కొరియాపై చారిత్రాత్మక విజయం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. యశ్‌దీప్ భోగే, అతాను దాస్‌చ రాహుల్ త్రయం షూటాఫ్‌లో టాప్ సీడ్ దక్షిణ కొరియాను 54 తేడాతో ఓడించి, భారత్‌కు 18 ఏళ్ల పురుషుల రికర్వ్ టీమ్ స్వర్ణ పతక కరువును అధిగమించింది..

## 159కే కుప్పకూలిన సౌతాఫ్రికా

### తొలి రోజు 37 రన్స్‌తో టీమిండియా



**న్యూఢిల్లీ:** రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా తొలి రోజు సౌతాఫ్రికా స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. భారత బౌలర్ల దెబ్బకు 159 పరుగులకు సౌతాఫ్రికా కుప్పకూలింది. ఇక తొలి రోజు ముగిసే సమయానికి టీమిండియా ఒక వికెట్ నష్టపోయి 37 పరుగులు చేసింది. కోల్‌కతా వేదికగా తొలి టెస్ట్ మొదటి రోజు శుక్రవారం భారత్ బౌలర్లు చెలరేగడంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైంది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, ర్యాన్ రికెల్టర్ వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడటంతో తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించింది. క్రీజులో సెట్ అయిన ఈజోడీని జస్‌ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేయగా, మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా, టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించడంతో 4 వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ తొలుతే 3 బంతుల వ్యవధిలో సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దీంతో మార్క్‌రమ్ (31), వియాన్ మల్డర్ (24), ర్యాన్ రికెల్టన్ 23), టోనీ డీ జోర్జి (24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. తదుపరి టీమిండియా బ్యాటింగ్‌లో ఎడమచేతివాటం పేసర్ మార్కో జాన్సెన్‌పై ఓపెనర్ చెలరేగడంతో, ప్రారంభంలోనే భారత్ యశస్వి జైస్వాల్‌ను కోల్పోయింది. యశస్వి(12) విఫలమైనా, రాహుల్ 59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులోఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు.

## మాస్టర్స్ జపాన్‌లో.. సెమీఫైనల్స్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** భారత్ షట్లర్ లక్ష్య సేన్ కుమామోటో మాస్టర్స్ జపాన్‌లో సత్తా చాటుతున్నాడు. అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను వరుస గేమ్‌లలో ఓడించాడు. జపాన్‌లోని కుమా మోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్య సేన్ శుక్రవారం సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను కేవలం 40 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-17 తేడాతో ఓడించాడు. రెండు నెలల తర్వాత అతడు టూర్‌లో తన తొలి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. లక్ష్య ఈ మ్యాచ్ ప్రారంభంలో ఆధిపత్యం చెలాయించాడు. తన దూకుడు ఆటతో ర్యాలీలను శాసిస్తూ ప్రారంభ ఆటను 21-13తో సునాయాసంగా ముగించాడు. కానీ రెండవ గేమ్ ఆట మధ్యలో విరామం కావడానికి ముందు స్కోర్లు 9-9తో సమమయ్యాయి. ఆ తర్వాత అతడు వరుసగా 6 పాయింట్లు గెలుచుకుని భారీ ఆధిక్యాన్ని సంపాదించాడు. అయితే, లోహ్ తన ఆశలను కోల్పోకుండా, కొన్ని కఠినమైన పాయింట్లను సాధించి 17-18 వద్ద లోటును ఒకే పాయింట్‌కు తగ్గించాడు. కానీ ఆ తర్వాత లక్ష్య మళ్లీ ఊపును మార్చుకుని చివరి మూడు పాయింట్లను లాక్కొని మ్యాచ్‌ను గెలిచాడు. ప్రస్తుతం వరల్డ్ టూర్ ర్యాంకింగ్స్‌లో 13వస్థానంలో ఉన్న లక్ష్య ఈ ఫలితంద్వారా కొన్ని స్థానాలు ఎదగడానికి సహాయ పడుతుంది. లక్ష్య 3-2 తేడాతో హెడ్ టు హెడ్ ఆధిక్యంలో ఉన్నాడు. కాగా తదుపరి ఈ నెల 15న జరిగే సెమీఫైనల్‌లో హోమ్ ఫేవరెట్ కెంటా నిషిమోటోతో తలపడతాడు, ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఆరవ సమావేశం అవుతుంది.

# ఈక్విటీ సూచీలకు బీహార్ ఎన్నికల జోష్

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో ఈక్విటీ సూచీలు లాభాలతో ముగిశాయి. ఓట్ల లెక్కింపు రోజంతా కొనసాగడంతో, సూచీలు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 84.11 పాయింట్లు లాభపడి 84,562.78 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 30.90 పాయింట్లు పెరిగి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పుడు, బీహార్ ఎన్నికల ఫలితాలపై నెలకొన్న అనిశ్చితితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముందురోజు ముగింపు 84,478.67తో పోలిస్తే, సెన్సెక్స్ 84,060.14 వద్ద నష్టాలతో మొదలై, ఒక దశలో 400 పాయింట్లకు పైగా పడిపోయింది. ఎన్డీఏ భారీ మెజారిటీ సాధిస్తుందన్న అంచనాలు బలపడటంతో మార్కెట్లలో సానుకూల వాతావరణం ఏర్పడింది. రోజు కనిష్ఠ స్థాయి నుంచి సూచీ ఏకంగా 550 పాయింట్లకు పైగా పుంజుకుని లాభాల్లోకి మళ్లింది. భారత మార్కెట్లు ఈరోజు రోలర్‌కోస్టర్ సెషన్‌ను చవిచూశాయి. బెంచ్‌మార్క్ సూచీ నిఫ్టీ పదునైన కదలికలను ప్రదర్శించింది. మొదటి అర్ధభాగంలో కీలకమైన 26,000 స్థాయిని పరీక్షించినప్పటికీ, ఆ తర్వాత ఒత్తిడికి గురైందని మార్కెట్ నిపుణులు అంచనాలు వేసారు. రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన బీహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రోజంతా మార్కెట్లలో అస్థిరత కొనసాగింది. రంగాలవారీగా చూస్తే మిశ్రమ స్పందన కనిపించింది. ఐటీ, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి నెలకొనగా, ఎఫ్‌ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 135 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 95 పాయింట్లు, నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 317 పాయింట్లు లాభపడ్డాయి. మరోవైపు, నిఫ్టీ ఐటీ 378 పాయింట్లు, నిఫ్టీ ఆటో 143 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ షేర్లలో టాటా మోటార్స్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఎస్‌బీఐ, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎయిర్‌పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, ఎన్టీపీసీ ప్రధాన లాభాల్లో నిలిచాయి. కాగా, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టాటా మోటార్స్ పీవీ, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా నష్టాలను చవిచూశాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీ 68 పాయింట్లు లాభపడింది. కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడింది. డాలర్ ఇండెక్స్ 99.20 వద్ద స్థిరంగా ఉండటంతో రూపాయికి స్పష్టమైన దిశానిర్దేశం లభించలేదు. అమెరికాలో షట్‌డౌన్ కారణంగా కీలక డేటా విడుదల కాకపోవడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల మిశ్రమ కార్యకలాపాలు, దేశీయ సంస్థల నిరంతర కొనుగోళ్ల కారణంగా రూపాయి ఒకశ్రేణిలో కదలాడింది. ముడిచమురు ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. డబ్ల్యూటీఐ ధర 60 డాలర్లపైన నిలదొక్కుకుంటే, రానున్న రోజుల్లో రూపాయిపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం రూపాయి 88.45-88.95 శ్రేణిలో కదలాడొచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది విశ్లేషించారు.



## టోల్‌ప్లాజా రోడ్డు కేసులో అనిల్ అంబానికి మరోసారి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ,నవంబరు 14:**ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానికి మరోసారి సమన్లు జారీచేసారు. ఈనెల 17వ తేదీ ఫెమా కేసుకు సంబంధించి మళ్లీ ఈడీ అధికారులముందు హాజరుకావాలని ఆదేశించారు. వాస్తవానికి శుక్రవారం ఆయన హాజరుకావాల్సి ఉండగా ఈడీ కార్యాలయానికి వెళ్లలేకపోయారు. అయితే వర్చువల్‌గా వాంగ్మూలం ఇస్తామన్న అనిల్ అభ్యర్థనను ఈడీ తిరస్కరించింది. 66 ఏళ్ల అనిల్ అంబాని ఈడీ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెపుతున్నారు. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం పరిధిలో ఆయన నిధులు దుర్వినియోగం చేసారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. జైపూర్ రీన్‌గస్ హైవేప్రాజెక్టుకు సంబంధించి ఈ దర్యాప్తు సాగుతోంది. అంతకుముందు ఈడి ఈకేసులో 7500 కోట్ల విలువైన అనిల్ అంబాని ఆస్తులును జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలోజప్తుచేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా ఈ ప్రాజెక్టులో 40 కోట్లు నిధులు బదలాయించిందన్న ఆరోపణలతో ఉంది. నిధులు సూరత్ కేంద్రంగా ఉన్న డొల్లకంపెనీలకు బదలాయించి ఆపై దుబాయికి వెళ్లాయి. ఈ దర్యాప్తులోనే అంతర్జాతీయంగా హవాలా నెట్‌వర్క్ 600 కోట్లకుపైగా మళ్లింపు జరిగిందని ఆరోపణలునానయి. వివిధ వ్యక్తులను అరెస్టు చేసిన ఈడీ వారినుంచి సాక్ష్యాలు సేకరించింది. ఈ ఫెమాకేసు 15 ఏళ్లనాటిది. ఈ అంశం ఒక రోడునడ కాంట్రాక్టరుకు చెందినదిగా తెలుస్తోంది. 2010లో రిలయన్స్ ఇన్‌ఫ్రా ఇపిసి కింద జెఆర్‌టోల్‌రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టుపొందింది. దేశీయ కాంట్రాక్టు, ఎలాంటి విదేశీ కరెన్సీ నిధులు ఇందులోలేవు. జెఆర్‌టోల్‌రోడ్డు 2021కే పూర్తి అయింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాతోనే ఉంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాలో అంబాని బోర్డుసభ్యుడు కూడా కాదు. 15 ఏళ్లపాటు కంపెనీలో ఉన్నా ఆయన నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గామాత్రమే ఉన్నారు. 17వేల కోట్ల బ్యాంకు మోసాలకు సంబంధించి ముందు ఒకసారి ఈడీ ముందుకు హాజరయిన సంగతి తెలిసిందే.

## వెయ్యిలోపు ఉత్పత్తులపై ఫ్లిప్‌కార్ట్‌కు జీరో కమిషన్




**ముంబయి, నవంబరు 14:** ఈకామర్స్ రెండో అతిపెద్దసంస్థ ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ రేట్‌కార్డ్‌ను సవ రించింది. మరిన్ని ఉత్పత్తులను తమ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చేందుకుగాను వెయ్యి రూపాయల విలువలోపు ఉన్న ఉత్పత్తులకు ఎలాంటి కమిషన్ తీసుకోవడంలేదని ప్రకటించింది. 1000 లోపు ఉత్పత్తులపై జీరోకమిషన్ విధానం అమలుచేస్తామని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. అంతేకాకుండా వ్యయ నిర్మాణక్రమాన్ని కూడా మరింత సరళీకృతం చేస్తామని, చిన్న మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను మరిన్ని ఈ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చుకునేదిశగా ఈ ఏర్పాట్లు చేసినట్లు సంస్థ ప్రక టించింది. తన పరిధిలోని షాప్సీ విభాగానికి కూడా ఈ సడలింపులు వర్తిస్తాయని వెల్ల డించింది. అన్ని శ్రేణుల్లోని ధరల ఉత్పత్తులకు వెయ్యిలోపు వాటికి హైపర్ వాల్యూ సెగ్మెంట్‌లో కూడా వీటిని పరిగణన లోనికి తీసుకుని విక్రేతలకు సడలింపులు ఇచ్చినట్లుతేలింది. ఈ విధానం వల్ల ఇటు బయ్య ర్లు, ఇటుఉత్పత్తిదారులకు కూడా ఎంతోమేలు జరుగుతుందని, 30శాతం వరకూ ఆదా అవు తుందని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ ఉపాధ్యక్షుడు సాకైత్ చౌదరి తెలిపారు.

## దిగివచ్చిన టోకు ధరల సూచీ, ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ, నవంబరు 14:** టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో మైనస్ 1.21శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులు, పప్పుదినుసులు, కూరగాయల ధరలు దిగిరావడంతో ద్రవ్యోల్బణం మొత్తం దిగివచ్చింది. వీటికితోడు తక్కువ ఇంధన ధరలు,తయారీ రంగ ఉత్పత్తులధరలు తగ్గడం కూడా ఇందుకు తోడయింది. టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 0.13శాతంగా ఉంది. గత ఏడాది అక్టోబరులో 2.75శాతంగా నమోదయింది. ముడి చమురు, సహజవాయువు, విద్యుత్, ఖనిజ వనరులు నూనెలు, తయారీరంగ బేసిక్ మెటల్స్ వంటి వాటిధరలు భారీగా దిగివచ్చాయి. టోకుధరల సూచీ ప్రకారం ఆహార ఉత్పత్తుల ధరలు అక్టోబరులో 8.31 శాతానికి చేరాయి. సెప్టెం బరులో 5.22శాతం ఉన్నవి అక్టోబరులో పెరిగాయి. ఉల్లిపాయలు, ఆలు గడ్డలు, కూరగాయలు, పప్పుదినుసులు వంటివి కొంత ధరలు తగ్గాయి. కూరగాయలు ధరలు అక్టో బరులో 34.97శాతంగా ఉన్నాయి.

సెప్టెంబరులో 24.41శాతం ఉంటే అక్టోబరులో 34.97శాతం గా ఉన్నాయి. పప్పుదినుసుల పరంగా 16.50 శాతం, ఆలుగడ్డలు, ఉల్లిపాయలపరంగా 39.88శాతం, 65.43శాతంగా ఉన్నాయి. ఇక తయారీ రంగ ఉత్పత్తులపరంగా 1.54శాతానికి దిగివచ్చింది. ఇంధనం విద్యుత్‌ల పరంగాచూస్తే ప్రతికూల ద్రవ్యోల్బణం ఉంది. 2.55 శాతంగా ఉంది. అంతకుముందునెలలో 2.58శాతం ఉంది. జిఎస్టీరేట్ల హేతుబద్ధీకరణ తర్వాతనే ద్రవ్యోల్బణం దిగివస్తోందని చెపుతున్నారు. రిటైల్, టోకు ధరల ద్రవ్యో ల్బణాలు తగ్గడంతో ఇపుడు ఆర్బీఐ వడ్డీరేట్లు తగ్గించాల్సిన తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి.

## క్షీణించిన విదేశీ కరెన్సీ ఖజానా

**ముంబయి, నవంబరు 14:** భారత విదేశీకరెన్సీ నిల్వల ఖజానా వరుసగా మూడో వారంలో కూడా స్వల్పంగా క్షీణించింది. 2.699 బిలియన్ డాలర్లు తగ్గి 687.034 బిలియన్ డాలర్లకు చేరింది. ఈనెల ఏడో తేదీతో ముగిసిన వారానికి సంబంధించి ఆర్బీఐ ఫోరెక్స్ నివేదిక విడుదల చేసింది. అంతకుముందు వారంలోనే 5.623 బిలియన్ డాలర్లుక్షీణించి 689.733 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రస్తుత వారంలోకూడా అదే



తీరు కనిపించింది. విదేశీ కరెన్సీ ఆస్తుల పరంగా 2.454 బిలియన్ డాలర్లు క్షీణించా 562.137 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువలంటే విదేశీ కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటివి అమెరికా డాలర్లతో మారకం విలువలను గమనిస్తారు. ఇక బంగారం నిల్వలు కూడా 195 మిలియన్ డాలర్లు క్షీణించి 101.531 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్‌రైట్స్(ఎస్‌డిఆర్)కూడా 51 మిలియన్ డాలర్లు క్షీణించి 18.594 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్‌వద్ద భారత్ రిజర్వు స్థాయి స్థిరంగా 4.772 బిలియన్ డాలర్లవద్దనే కొనసాగిందని ఆర్బీఐ వెల్లడించింది.

## ఇన్ఫీ బైబాక్ రిటైల్ ఇన్వెస్టర్లకు పండగే..




**బెంగళూరు, నవంబరు 14:** దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ ప్రకటించిన రూ. 18,000 కోట్ల షేర్ బైబ్యాక్ రికార్డుతేదీ తేదీ క్రమంలో ఇన్ఫోసిస్ షేరు నష్టాల్లోకి వెళ్లింది. ఇన్ఫీఒక్కో షేరుకు 18 శాతం మేర అధికంగా చెల్లించి రూ.1800చొప్పున కొనుగోలు చేస్తోంది. ఇన్ఫోసిస్ చరిత్రలోనే అతిపెద్ద షేర్ బైబ్యాక్ కావడంతో ఇన్వెస్టర్లు ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలనే దానిపై నిపుణులు కీలక సూచనలు చేశారు. ఇన్ఫోసిస్ బైబ్యాక్ కోసం నవంబర్ 14ను రికార్డ్ తేదీగా నిర్ణయించారు. అంటే టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ నిబంధన ప్రకారం నవంబర్ 13 లోపు కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ బైబ్యాక్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హత ఉంటుంది. నవంబర్ 14 లేదా ఆ తర్వాత కొనుగోలు చేసిన షేర్లు బైబ్యాక్‌కు అర్హత ఉండదు. మొత్తం రూ.18,000 కోట్లు విలువైన 10 కోట్ల షేర్లను ఒక్కో షేరుకు రూ. 1,800 చొప్పున వెచ్చించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరపై సుమారు 18 శాతం అధికంగా చెల్లిస్తోంది. ఈ బైబ్యాక్ అనేది టెండర్ ఆఫర్ పద్ధతిలో జరుగుతుంది. అర్హులైన వాటాదారులు తమ షేర్లను కంపెనీకి విక్రయించడానికి అవకాశం ఉంటుంది. బైబ్యాక్ షేర్లలో 15 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు అంటే రూ.2 లక్షల కంటే తక్కువ విలువైన షేర్లు ఉన్నవారి కోసం రిజర్వ్ చేశారు. రిటైల్ ఇన్వెస్టర్లలకు యాక్సెప్టెన్సీ నిష్పత్తి, ఇతర కేటగిరీల కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రమోటర్ల నాన్‌పార్టిసిపేషన్. నందన్ నీలేకని, నారాయణ మూర్తి, సుధామూర్తి వంటి ప్రమోటర్లు ఈ బైబ్యాక్‌లో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నారు. దీని వల్ల కూడా రిటైల్ ఇన్వెస్టర్ల యాక్సెప్టెన్సీ నిష్పత్తి మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే 18 శాతం అధికంగా ఉండటం వలన బైబ్యాక్‌లో అంగీకరించిన షేర్ల వరకు రిటైల్ ఇన్వెస్టర్లకు తక్షణ ప్రీమియం లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps